ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 7 జనవరి 2018
16 పేజీలు



కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ తదితరులు

ముఖ్యమంత్రి ప్రజలకిచ్చిన
మాటను నెరవేర్చాలి

- మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి
- రథంగుట్ట వద్ద అధికారులతో సమీక్షా సమావేశం

అశ్వాపురం, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చాలని మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రథంగుట్ట వద్ద మిషన్ భగీరథ పనులపై శనివారం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని పాలేరు, వైరా, గోదావరి, పూసుగూడెం మిషన్ భగీరథ పనుల పురోగతికి సంబంధించి అధికారులను అడిగితెలుసుకున్నారు. పలు సందర్భాల్లో ఆయన అధికారులను నిలదీశారు. వారిపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి నెలాఖరుకి అన్ని పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో తాను పలుసార్లు వీటిని సందర్శించానన్నారు. రాష్ట్ర రాజధానిలో అనేకసార్లు దీనిపై సమీక్షా సమావేశం పెట్టానన్నారు. సమస్యలు ఉంటాయని, వాటిని పరిష్కరించుకోవాలని అధికారులకు సూచించారు. ఇదే పునరావృతం అయితే కష్టమన్నారు. అనంతరం రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఓ బృహత్తర సంకల్పానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయనకు చిత్తశుద్ధి ఉందని, దీనిపై భీషణమైన ప్రతిన కూడా చేశారని పేర్కొన్నారు. ప్రజలను ఓట్లు అడగబోమని చెప్పారన్నారు. అడ్డంకులన్నీ తొలగించేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఈ దశలో అధికారులు ఎంతో బాధ్యతగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఆ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకోవాలనుకోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ మర్యాదను కాపాడడం ప్రతి ఒక్కరి విధిగా పేర్కొన్నారు. ఒక పెద్దమనిషిగా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టగలిగితే అందరికీ మర్యాదగా,

మిగతా 2వ పేజీలో

ముమ్మరంగా మట్టి పనులు



కొనసాగుతున్న సీతారామ కాల్వల నిర్మాణం

అశ్వాపురం మండలం అమీర్దా వద్ద ప్రధాన కాలువ లైనింగ్ పనులు

ఈనాడు, ఖమ్మం

గోదావరి జలాలను ఒడిసి పట్టి మూడు జిల్లాలకు సాగునీటిని అందించాలనే మహోన్నత లక్ష్యంతో.. సీతారామ ప్రాజెక్టు రూపుదిద్దుకొంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పూర్తిగా, మహబూబాబాద్ జిల్లాలో పాక్షికంగా సాగునీరు అందించే బృహత్తర పథకానికి సంబంధించిన మట్టి పనులు కొనసాగుతున్నాయి. భద్రాచలం మీదుగా ఏటా గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయి. భద్రాచలం ఎగువ దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఏడాది పొడవునా గోదావరి జలాలు నిల్వ ఉంటాయి. ఈ నీటి వనరు ఆసరాగా సీతారామ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. 70.40 టీఎంసీల సామర్థ్యం, 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం.

ఆయకట్టు ఇలా..

ప్రాజెక్టు పనులు పూర్తయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 2,00,509, ఖమ్మం జిల్లాలోని 4,59,008, మహబూబాబాద్ జిల్లాలోని 14,870 ఎకరాలు మొత్తం 6,74,387 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీనిలో 3,28,853 ఎకరాలు కొత్తగా స్థిరీకరించనున్నారు. ఈ క్రమంలో పథకం అంచనా వ్యయం రూ. 6,232.61 కోట్లు కాగా రూ. 4,816.28 కోట్లకు ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో 6,70,29,560 క్యూబిక్ మీటర్ల మట్టి తీయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67,38,940 క్యూబిక్ మీటర్ల మట్టిని ప్రధాన కాలువ, పంపుహౌజు నిర్మిత ప్రదేశంలో తీశారు. ఒకటో ప్యాకేజీలో 6,960 మీటర్లు, మూడో ప్యాకేజీలో 1,825 మీటర్ల మేర సిమెంటు పని పూర్తి చేశారు. దుమ్ముగూడెం ఆనకట్టకు దిగువన ఉన్న అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి, అమీర్దా, చింతిర్యాల, సీతారామపురం మీదుగా భీమునిగూడెం(కొత్తూరు) వరకు ప్రధాన కాలువ మట్టి పనులు సాగుతున్నాయి. భీమునిగూడెం వద్ద ప్రధాన పంపుహౌజు నిర్మాణానికి అనువుగా

మిగతా 2వ పేజీలో

కాంగ్రెస్ గూటికి
పోట్ల

దిల్లీలో రాహుల్‌గాంధీ సమక్షంలో చేరిక



పోట్ల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాహుల్‌గాంధీ

ఈనాడు, ఖమ్మం: సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొన్నారు. దిల్లీలో శనివారం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

మిగతా 2లో



ఆకట్టుకున్న కచేరి

దసరా మండపంలో రాపత్తు సేవ

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రుడికి దసరా మండపం వద్ద శనివారం రాత్రి జరిగిన రాపత్తు పూజలు వైభవంగా నిలిచాయి. విశేష సంఖ్యలో భక్తులు వచ్చి దర్శనాలు చేసుకున్నారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు రామయ్య సేవలో తరలించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. గాత్ర కచేరీ అలరించింది. కళాకారులు గానామృతం పంచారు. చిన్నారులు నృత్యాభిషేకం చేశారు. వేద ఘోషతో ఈ పరిసరాలు మార్మోగాయి. ఈ ఉత్సవ నిర్వాహకులు డా.ఎస్‌ఎల్ కాంతారావు వైదిక పెద్దలను ఘనంగా సత్కరించారు. వ్యాఖ్యాతగా ఆర్టీసీ నరసింహారావు మెప్పించారు. వైదిక పెద్దలు రాపత్తు ఉత్సవంపై చేసిన ప్రవచనం ఆధ్యాత్మిక సంద్రంలో ముంచెత్తింది. ఎటు చూసినా శ్రీరామ నామాలతో దసరా మండపం సందడిగా మారింది.



దసరా మండపం వద్ద సాంస్కృతిక సంబరాలు

తెరపై ఈనాడు

మహేశ్వరీ: హలో దుర్గా: ఎంసీఏ
పూర్ణ: అడ్వెంచర్
విశ్వరూప: 2 కంట్రీస్
పరమేశ్వరీ: ఒక్క క్షణం
పాల్వంచలో వెంకటేశ్వర: ఎంసీఏ,
వేణుగోపాల్: ప్రాజెక్ట్ జెడ్,
శాంతి: 2 అడ్వెంచర్

చికెన్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

ముఖ్యమంత్రి ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చాలి

(మొదటిపేజీ తరువాయి) ఘనతగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్నామని, అధికారులు ఎంతో కష్టపడ్డారని, అందుకే చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా వెనుకాడుతున్నామని చెప్పారు. అధికారులు అర్థం చేసుకొని వ్యవహరించాలన్నారు. గుత్తేదారులు వారి ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలన్నారు. అధికారులు మరింత సమర్థంగా చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి స్మితా సబర్వాల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ, సంయుక్త కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, భద్రాచలం ఉప కలెక్టర్ పమేలా సత్పథి, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు వాసుదేవరావు, అశ్వాపురం జడ్పీటీసీ సభ్యురాలు తోకల లత, బూర్గంపాడు ఏఎంసీ ఛైర్మన్ విజయనిర్మల, ఎస్ఈ కె.శ్రీనివాస్, ఈఈలు రవీందర్, శ్యామలరావు, సురేశ్‌కుమార్, సత్యపాల్, డీఈ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

ముమ్మరంగా మట్టి పనులు

(మొదటిపేజీ తరువాయి) మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి ఈ పంపుహౌజ్ దూరం 16 మీటర్ల డయాతో 10.50 కి.మీటర్ల దూరం ఉంటుంది. అక్కడ నుంచి 300 మీటర్ల దూరంలో డెలివరీ సిస్టం(డి.సి.) పనులు చేస్తున్నారు. పంపుహౌజులోని నీటిని ఒక్కోటి 25 మెగావాట్లతో 06 పంపులు డెలివరీ సిస్టం అవతలివైపు ఎత్తిపోసేందుకు వీలుగా నిర్మాణం చేస్తున్నారు. ములకలపల్లి మండలం కమలాపురంలో పంపుహౌజు నిర్మాణానికి అనువుగా పట్టితీత పనులు సాగుతున్నాయి. ఇదే మండలంలోని ఒడ్డురామవరంలో మరో పంపుహౌజును నిర్మిస్తున్నారు. బూర్గంపాడు మండలం మొరంపురంబంజర తదితర చోట్ల కూడా పనులు కొనసాగుతున్నాయి.

ఎంజాయ్‌మెంటు సర్వే: పథకం ఎనిమిది ప్యాకేజీల్లోని పనులకు 4,540.26 ఎకరాల భూమి కావాలని నిర్ణయించారు. 3,952.66 ఎకరాల్లో ఎంజాయ్‌మెంటు సర్వే నిర్వహించారు. ఇప్పటి వరకు 990.05 ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు మంజూరు చేసిన నిధులు రూ.981 కోట్ల నుంచి రూ.138.00 కోట్లు వెచ్చించారు. దీనిలో పనులకు రూ.63 కోట్లు, భూసేకరణకు రూ.75.93 కోట్లు రైతులకు చెల్లించారు. ఇంకో రూ.50 కోట్లు కేటాయిస్తే మరో 600 ఎకరాలు భూసేకరణకు మార్గం సుగమనం కానుంది.

ఇప్పటి వరకు చేసిన పనులు

ప్యాకేజీ సంఖ్య	అగ్రిమెంటు (రూ.కోట్లలో)	మట్టి పని (క్యూబిక్ మీటర్లు)	ఇప్పటి వరకు తీసిన మట్టి
01	1,446.298	1,56,24,813	55,37,240
02	314.180	82,73,551	2,70,400
03	253.040	35,06,997	1,22,000
04	290.060	1,28,44,530	00
05	813.610	14,23,522	3,85,000
06	1,063.590	26,61,818	4,24,300
07	258.340	97,24,105	00
08	377.032	1,29,70,224	00
మొత్తం	4,816.150	6,70,29,560	67,38,940



ములకలపల్లి మండలం కమలాపురం వద్ద పంపుహౌజ్ నిర్మాణ ప్రదేశం



భీమునిగూడెం పంపుహౌజుకు 300 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న డెలివరీ సిస్టం

రైతుకు సాగునీరు ఉంటేనే ఆనందం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పంపుహౌజు, ప్రధాన కాలువ పనులు కొనసాగుతున్నాయి. వైల్డ్‌లైఫ్‌లో ఉన్న భూమి కొంత కావాలని కోరాం. సర్వే బృందం పరిశీలన చేస్తోంది. అటవీ భూములకు అనుమతులు వస్తే మరింత వేగంగా పనులు సాగుతాయి. రైతులకు పరిహారం చెల్లింపులో వెనకడుగు లేదు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగునీరు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సీతారామ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టాం. పథకం పూర్తి చేయించాలన్నదే తపన.

కాంగ్రెస్ గూటికి పోట్ల

(మొదటిపేజీ తరువాయి) సమక్షంలో పార్టీలో చేరారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పోట్ల ముక్కుసూటిగా వ్యవహరించే తత్వం. రాజకీయ పరిణామాల్లో పోట్ల రాజకీయ ప్రస్థానం అనేక మలుపులు తిరిగింది. తెదేపాలో వివిధ పదవులు ఆయన పని చేశారు. తెదేపా ఆవిర్భావ సమయం 1983లో ఏర్పడిన కమిటీలో ఖమ్మం జిల్లా సభ్యులుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 1999లో సుజాతనగర్ నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. 1987 నుంచి 1989 వరకు రాష్ట్ర యువశక్తి కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన సేవలు గుర్తించిన పార్టీ 2010లో శాసన మండలి(ఎమ్మెల్సీ)కి ఎంపిక చేసింది. 2016 వరకు తెదేపాలోనే ఎమ్మెల్సీగా కొనసాగారు. అనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పాలేరు నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికకు ముందు తెరాసలో చేరారు. నాటి నుంచి గత ఏడాది నవంబరు 2 వరకు తెరాసలో కొనసాగారు. అదే నెల 3న నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెరాస సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పార్టీ కండువా కప్పిన రాహుల్

పోట్ల నాగేశ్వరరావుకు రాహుల్‌గాంధీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత పార్టీలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 5న పార్టీ రాష్ట్ర శాఖ ఇన్‌ఛార్జి ఆర్‌సీ కుంతియాతోపాటు పలువురు నేతలను పోట్ల ఆధ్వర్యంలో చేరిక బృందం కలిసింది. శనివారం ఉదయం పార్టీ సీనియర్ నేత అహ్మద్‌పటేల్ తదితరులను కలిశారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసి పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పతంగి వెంకటేశ్వర్లు, టి.పి.రవిచంద్, మాజీ ఎంపీపీ దేవ్లా నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఐలయ్య, వైరా నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి రాందాస్‌నాయక్, ఏల్లంకి వెంకటేశ్వరరావు పలువురు నేతలున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాయల నాగేశ్వరరావు, విజయ, మంజుల, లెనిన్, రవి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. పోట్ల కాంగ్రెస్‌లో చేరిక ఏర్పాట్లు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వంలో కొనసాగింది. ఖమ్మం నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు పోట్ల రాకను స్వాగతిస్తున్నారు. రఘునాథపాలెం మండలానికి చెందిన పలువురు నేతలు కూడా పోట్ల సమక్షంలో త్వరలో కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు.

ప్రజాస్వామిక పార్టీ కాంగ్రెస్: పోట్ల

తెరాసకు పార్టీ స్వరూపం లేదు. కుటుంబ పాలనకు కేంద్ర బిందువు కేసీఆర్ ప్రభుత్వం. ఆ నలుగురే అన్నీ చూసుకుంటున్నారు. తెరాస ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. ఫలితంగానే ఆ పార్టీలో ఎక్కువకాలం ఉండలేకపోయాను. కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలు కలిగిన పార్టీ. అందుకే చేరాను.

ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలి: డీఈవో

ఖమ్మంవిద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి కోరారు. జిల్లాలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమ తీరు తెన్నులపై రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందాలు రెండు రోజుల పర్యవేక్షణ జరిపిన అనంతరం శనివారం ఖమ్మం నగరంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల్లో తెలుగు, ఆంగ్లం, గణితం(3ఆర్స్) సబ్జక్టుల్లో కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఆగస్టు నుంచి డిసెంబరు నెలాఖరు వరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా విద్యార్థుల్లో ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేందుకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. దీని ఫలితంగా ఆశించిన రీతిలో అభ్యసన సామర్థ్యాలు సాధించటం జరిగిందని, ఎక్కడైనా అవరోధాలు, ఆటంకాలు ఉంటే వాటిని అధిగమించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలపై నిరంతరం పర్యవేక్షణ జరిగేలా చూడాలన్నారు. మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు కూడా తప్పని సరిగా పర్యవేక్షణ జరపాలని వాసంతి అన్నారు. విద్యాశాఖ మార్గదర్శకాలను అనుసరించి స్కూల్ బ్యాగ్స్ బరువు విద్యార్థులు చదివే తరగతి, వారి వయస్సుకు తగినట్లుగా ఉండాలన్నారు. అదనపు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ లేకుండా శ్రద్ధ వహించాలని, లేకుంటే అది వారి శారీరక ఎదుగుదలకు అవరోధంగా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు నోడల్ అధికారి మల్లిఖార్జునశర్మ, సీనియర్ రాష్ట్ర పరిశీలకులు వై.వెంకటరెడ్డి, నారాయణ, వెంకటప్పయ్య, శ్రీనివాస్, శేషు, రాంబాబు జిల్లాలో తాము పర్యటించిన పాఠశాలల్లో అమలు జరుగుతున్న అభ్యసన అభివృద్ధి కార్యక్రమం, సీసీఈ విధానం, స్కూల్ బ్యాగ్స్ బరువు, తదితర విషయాలను విశ్లేషిస్తూ నివేదికను అందజేశారు. జిల్లా మానిటరింగ్ బృందంతో పర్యటించిన ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఆర్.వీరాస్వామి, వెంకట్రామిరెడ్డి, రాజేశ్వరరావు, అప్పారావు, పుల్లయ్య, రవీందర్, వారు గమనించిన విషయాలను వివరించారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.డి.సర్దార్‌పాషా, జిల్లాలోని మండల విద్యాధికారులు, అన్ని స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

2.20 లక్షల టన్నుల ఆయిల్‌పాం గెలల సేకరణ లక్ష్యం

ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఈ ఏడాది తెలంగాణలో 2.20 లక్షల టన్నుల ఆయిల్‌పాం గెలలను పరిశ్రమల్లో గానుగ ఆడనున్నట్లు తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య తెలిపారు. అశ్వారావుపేటలోని పామాయిల్ పరిశ్రమ, ఆయిల్‌పాం నర్సరీని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో రైతులకు అవగాహన కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన దృశ్య, శ్రవణ విధానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది 1.35 లక్షల టన్నులు గానుగ ఆడినట్లు చెప్పారు. ఈ ఏడాది అశ్వారావుపేట పరిశ్రమలో 80వేలు, అప్పారావుపేట పరిశ్రమలో 1.40 లక్షల టన్నుల ఆయిల్‌పాం గెలలు గానుగ ఆడనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది 4వేల హెక్టార్ల విస్తీర్ణంలో తోటల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇప్పటివరకూ 1050 హెక్టార్లలో తోటలు వేశారని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా 183 మండలాల్లో ఆయిల్‌పాం తోటల పెంపకానికి అనువైన పరిస్థితి ఉందని జాతీయ ఆయిల్‌పాం పరిశోధనా కేంద్రం గుర్తించిందన్నారు. రైతులకు రూ. 10వేలు గిట్టుబాటు ధర దక్కేలా చూసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతుల అభీష్టం మేరకు 18.43 పార్ములా ద్వారా ధర చెల్లిస్తున్నట్లు చెప్పారు. అప్పారావుపేటలో రిఫైన్డ్ ఆయిల్ పరిశ్రమ ఏర్పాటు, అశ్వారావుపేటలో కెర్నల్ ఆయిల్ పరిశ్రమ ఏర్పాటు అంశంపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నారంవారిగూడెం ఆయిల్‌పాం నర్సరీలో 1.5లక్షల మొక్కలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వచ్చే ఏడాది 4 లక్షల మొక్కలు పెంచేందుకు నిర్ణయించామని అందుకు అనుమతులు తెచ్చుకోనున్నట్లు చెప్పారు. ఆయిల్‌పాం రైతును బలోపేతం చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఆయన వెంట తెలంగాణ ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకరరెడ్డి, ప్రాంతీయ మేనేజరు బి.రాజశేఖరరెడ్డి, రెండు పరిశ్రమల మేనేజర్లు బాలకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆయిల్‌పాం నర్సరీలో దృశ్య శ్రవణ విధానాన్ని పరిశీలిస్తున్న ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య, పక్కన అధికారులు



బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీలో పీహెచ్‌సీ లేకపోవడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలపై ఆధారపడి ప్రాథమిక వైద్య సేవలు పొందుతున్నారు. వ్యాధుల తీవ్రత ఉంటే వేరే చోటకు వెళ్లాల్సి వస్తోంది. ఈఎస్‌ఐ లబ్ధిదారులకు మాత్రం ఇక్కడి డిస్పెన్సరీ అపర సంజీవనిగా మారింది. ఈఎస్‌ఐలో నమోదైన కార్మికులకు మాత్రమే వైద్యం అందుతోందని, డిస్పెన్సరీని ఆసుపత్రిగా మార్చి మరింత అభివృద్ధి చేయాలన్నది స్థానికుల నివేదనగా మారింది.



వైద్య భరోసాకు ఉందో అవకాశం

సారపాక (భద్రాచలం), న్యూస్‌టుడే

సారపాకలో కార్మికేతరులకు తప్పని అవస్థలు

ఈఎస్‌ఐ డిస్పెన్సరీని ప్రభుత్వ పరిధిలోకి తెస్తే మేలు

ప్రతిపాదనను అమలులోకి తేవాలని డిమాండ్

15 వేల మందికి మందికి పైగా జనాభా ఉండి పట్టణ వాతావరణం గల గ్రామ పంచాయతీలు మన రాష్ట్రంలో 300 వరకు ఉండగా.. వీటిలో 40 నుంచి 50 పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో సారపాక తప్పక ఉంటుందన్నది అధికారుల అభిప్రాయం. అన్ని రకాల వనరులు ఇక్కడ ఉన్నాయి. అధికారిక లెక్కల్లో 6033 నివాసాలున్నాయి. 22 వేల మందికి పైగా జనాభా ఉంది. వాస్తవానికి మన్యంలో 20 వేల మందికి ఒక పీహెచ్‌సీ ఉండాలి. ప్రభుత్వం తరపున ఇక్కడ పీహెచ్‌సీ లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు మనోవేదన చెందుతున్నారు. ఐటీసీ సంస్థ నుంచి సుమారు 5 వేల మంది కార్మికులు మాత్రం.. ఇక్కడున్న ఈఎస్‌ఐ డిస్పెన్సరీ సేవలపై ఆధారపడుతున్నారు. భద్రాద్రి రామాలయ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 100 మంది ఇక్కడి సేవలు పొందుతున్నారు. మొత్తంగా 8 వేల మంది కార్మికులు ఈ డిస్పెన్సరీ పరిధిలో నమోదయ్యారు. వీరి కుటుంబ సభ్యులతో కలిపి సుమారు 20 వేల మంది ప్రయోజనం పొందుతున్నారు. ప్రతీ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఓపీ సేవలు అందుబాటులో ఉంటున్నాయి. ఇదంతా నమోదైన కార్మికుల కుటుంబాలకే పరిమితం కాగా, మిగిలిన వారు ప్రైవేటు దవాఖానాలను, లేదంటే భద్రాచలంలోని ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తోంది.

ప్రతిపాదన పట్టాలెక్కితే మేలు

సారపాకలోని డిస్పెన్సరీలో ప్రతీ రోజు 250 నుంచి 300 మందికి ఓపీ రాస్తున్నారు. వాస్తవానికి దీన్ని ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి నిరంతరం వైద్యం అందేలా ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కార్మిక శాఖ సహాయ మంత్రిగా బండారు దత్తాత్రేయ పనిచేసిన కాలంలో 6 మంచాల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. ప్రజాప్రతినిధులు అధికారులు గట్టిగా ప్రయత్నిస్తే ఈ ప్రతిపాదనకు మోక్షం కలగడంతో పాటు వేలాది మంది పేదలకు సకాలంలో మెరుగైన వైద్యం అందే వీలుంది.



కార్మికుణ్ని పరీక్షిస్తున్న డా.చందు

ముందుంది.. మంచి అవకాశం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొంతకాలంగా జరుగుతున్న చర్చల ఫలితంగా ఈఎస్‌ఐ వ్యవస్థలో అనూహ్య మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో 4 ఆసుపత్రులు, 70 డిస్పెన్సరీల ద్వారా 84 లక్షల మందికి ఈ వ్యవస్థ ద్వారా వైద్య సేవలందుతున్నాయి. 5 వేల మంది వైద్య సిబ్బంది ప్రతీ రోజు 3 లక్షల మందికి సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు అమలులో ఉన్నది 'కార్మిక రాజ్య బీమా సంస్థ'. ఇది త్వరలో సహకార సంఘంగా మారుతుందనే ప్రచారం ఉంది. కేంద్రం మొత్తం 8 వంతుల్లో 7వ వంతును, రాష్ట్ర ప్రభుత్వం ఒకటో వంతును ఖర్చును భరిస్తోంది. వాస్తవానికి ఈఎస్‌ఐ అంటేనే మెరుగన వైద్యానికి పేరని ఆదరణ ఉండడంతో కేంద్రం ఆ ఒక్క శాతం నిధులనూ తానే భరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే మరింత పకడ్బందీగా ఈఎస్‌ఐ నిబంధనలను అమలు చేసి సేవల్లో, వ్యవస్థలో భారీ మార్పులనే తెచ్చే వీలుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో సారపాక డిస్పెన్సరీ మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు.

ఇదీ.. తక్షణ కర్తవ్యం

- పూర్వ ప్రతిపాదనకు వెంటనే మోక్షం కలగాలంటే.. ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి.
- ప్రస్తుతం అద్దె గదుల్లో నడుస్తున్న డిస్పెన్సరీకి శాశ్వత భవనాలను ఆధునాతన సౌకర్యాలతో నిర్మించాలి.
- ప్రతీ నెలా మందులకు రూ.3 లక్షల వరకు వెచ్చిస్తుండగా జీతాలు, ఇతర ఖర్చులు కలిపి ఇది రూ.7 లక్షలకు చేరుతోంది. ఏడాదికి ఎంత లేదన్నా రూ.80 లక్షలకు పైగా నిర్వహణ వ్యయం అవుతోంది. అదే స్థాయిలో ఈ డిస్పెన్సరీపై ఎంతో మంది కార్మికులు ఆధారపడ్డారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులందరికీ ఆయా సంస్థలు, లేదా బాధ్యులైన గుత్తేదారులు ఈఎస్‌ఐ నగదును జమ చేసేలా ప్రోత్సహిస్తే వారందరికీ మెరుగైన వైద్యం అందిచినట్లవుతుంది.
- డిస్పెన్సరీకి వచ్చే రోగుల్లో ఎక్కువ మందికి బీపీ, సుగర్, శ్వాసకోస సమస్యలు ఉంటున్నాయి. ఎలర్జీ సమస్య తీవ్రంగానే ఉంది. వాస్తవంగా సారపాక డిస్పెన్సరీ కొత్తగూడెం సమీపంలోని రామవరానికి మంజూరైందట. కొన్ని కారణాలతో 2010 నుంచి ఇక్కడ నిర్వహిస్తున్నారు. మందులు ఇవ్వడంతో పాటు అవసరమైన పరీక్షలను నిర్వహించేందుకు నిపుణులు ఉన్నారిక్కడ. వచ్చే రోగులకు సరిపడా సిబ్బంది, వైద్యులను భర్తీ చేయాల్సి ఉంది.
- నిత్యం కిటకిటలాడే ఇక్కడి సిబ్బంది సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇదొక్కటే డిస్పెన్సరీ ఉంది. ఇప్పుడు కొత్తగూడెం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో ఈ కేంద్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేస్తే పక్కనున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రితో సమానంగా వైద్య సేవలందించిన వారవుతారు.

ప్రస్తుతానికి.. వీరికి సౌలభ్యం

- గుర్తింపు పొందిన ఏ సంస్థలోనైనా 10 మందికి మించి పనిచేసే వారున్నప్పుడు.. వారి వేతనం రూ.21 వేల కన్నా తక్కువ ఉంటే ఆ కార్మికులు ఈఎస్‌ఐలో నమోదయ్యేందుకు అర్హులు.
- కార్మికుల వేతనాల్లోంచి నుంచి ప్రతీ నెలా 4.75 శాతం, గుత్తేదారు నుంచి 1.75 శాతం ఈ వైద్యం నిమిత్తం కోత పడుతుంది.
- ఈఎస్‌ఐ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే లాడ్జీలు, హోటళ్లు, చిన్న తరహా పరిశ్రమల్లో పనిచేసే వేలాది మందికి వైద్య భరోసా కల్పించిన వారవుతారు.

హెచ్-64 నుంచి దుర్గాఅశోక్ బహిష్కరణ

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: అధికార పార్టీతో లాలూచిపడి, అక్రమాలకు పాల్పడుతున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(హెచ్-64) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాఅశోక్‌ను ఆ యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు హెచ్-64 సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రకటించారు. శనివారం ఆ సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దుర్గాఅశోక్ అధికార పార్టీతో కుమ్మక్కై మా సంఘం నుంచి వైదొలిగారన్నారు. జేపీఏలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ హెచ్-64 సంఘాన్ని జూరాల, రామగుండం, భూపాలపల్లి, శ్రీశైలం తదితర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పామని, కేటీపీఎస్‌లో అనేక కార్మికుల సమస్యలపై పోరాడినా ఘనత హెచ్-64కు దక్కిందన్నారు. యూనియన్, ఏఐటీయూసీ వ్యతిరేక కార్యక్రమాలను దుర్గాఅశోక్ చేపడుతుండటంతో తొలగించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏఐటీయూసీ ప్రధానంగా ఉందని కార్మికులను మోసగించే నాయకులు ఉన్నా లేనట్లేనన్నారు. తెరాస ప్రభుత్వం కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి పావులు కదుపుతూ, వారి హక్కులు కాలరాస్తుందని దీనికి వ్యతిరేకంగా కలిసికట్టుగా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్లను చీల్చి ఆ నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ సంఘాల్లో కలుపుకోవడం నీచమైన చర్యగా అభివర్ణించారు. కార్మిక సంఘాలను రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష నాయకులు బలంగా ఉన్న సంఘాలపై దృష్టిసారించి తీవ్రంగా అణిచివేస్తున్నారని దుయ్యపట్టారు. ఎన్నికల్లో డబ్బులు విరజిమ్మి అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికల్లో అధికార పార్టీ రూ.కోట్లు ఖర్చుపెట్టిన నామినల్ ఓట్లతోనే గెలిచిందని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ.. కేటీపీఎస్‌లో అనేక ఆందోళనలో ఏఐటీయూసీ ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. ఇటీవల ఆర్టిషన్స్‌గా గుర్తించడంలో ఏఐటీయూసీ శ్రమించిందన్నారు. విలీనంలో పేరు రాలేదని నాగేశ్వరరావు మృతి చెందితే మాజీ ఎమ్మెల్యే కూనంనేని ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి విలీనం కాని కార్మికులను ఆర్టిషన్స్‌గా గుర్తించేందుకు కృషి చేశామన్నారు. అధికార పార్టీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వల్లే ఏఐటీయూసీ నాయకుడు దుర్గాఅశోక్ ప్రలోభాలకు గురయ్యారని ఆరోపించారు. 98 ఏళ్ల ఏఐటీయూసీ చరిత్రలో దుర్గాఅశోక్ లాంటి ఒకళ్లిద్దరు వెళ్తే ఏం ఒరగదన్నారు. త్వరలోనే నూతన కమిటీని నిర్మించి కార్మికుల సమస్యలపై పోరాడతామన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, అధ్యక్షుడు నరాటి ప్రసాద్, సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, ఆదాం, పూర్ణ, రాహుల్, శ్రీరాములు, హెచ్-64 నాయకుడు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న హెచ్-64 రాష్ట్ర అధ్యక్షుడు పోటు ప్రసాద్

నేడు పాల్వంచకు మెకాన్ బృందం రాక

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: రూ.30 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంటు ఏర్పాటుకు చంద్రాలగూడెం, ఉల్వనూరు పరిసర ప్రాంతాలు అనువైనవిగా ఉన్నాయో లేదో పరిశీలన చేసేందుకు నేడు సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ నుంచి మెటలార్జీ అండ్ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ(మెకాన్) బృందం పాల్వంచకు రానుంది. గతంలో సెయిల్ కమిటీ పర్యటించి 2 వేల ఎకరాల ప్రభుత్వ భూములు, నీటి సౌకర్యం, విద్యుత్తు సౌకర్యం అందుబాటులో ఉందని ప్లాంటు ఏర్పాటుకు ఇదే అనువైన ప్రాంతమని కేంద్రానికి నివేదిక పంపింది. ఈ నేపథ్యంలో నేడు నలుగురు సభ్యులతో కూడిన మెకాన్ బృందం మళ్లీ ఆ భూములను పరిశీలించి స్టీల్ ప్లాంటు ఏర్పాటుకు ఆటుపోట్లు గుర్తించి నివేదికలు తయారు చేయనుంది. ఇందులో భాగంగా ముందస్తుగా ఆ భూములు ఎక్కడున్నాయో తెలుసుకునేందుకు శనివారం మైనింగ్ జాయింట్ డైరెక్టర్(హైదరాబాద్) ఎం.ఎ.రఫీక్ అహ్మద్, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్(వరంగల్) కె.యాదగిరి, భద్రాద్రి కొత్తగూడెం ఇండస్ట్రీస్ జీఎం అజయ్‌కుమార్, ఏడీ అప్పారావు, ఖమ్మం మైనింగ్ ఏడీ నర్సింహారెడ్డి, యానంబైలు రేంజర్ శ్రీనివాస్ తదితరులు ఆ భూములను పరిశీలించారు. తహసీల్దార్ గనియా, సర్వేయర్ నాగరాజు అధికారుల బృందాన్ని చంద్రాలగూడెం, ఉల్వనూరు ప్రాంతాల్లోకి తీసుకెళ్లి భూములను చూపించారు. ఇక్కడ మ్యాపులను పరిశీలించి తగు సూచనలు చేశారు.



మ్యాపు ద్వారా భూములను పరిశీలిస్తున్న అధికారులు

సౌత్‌ఇండియా వైజ్ఞానిక సదస్సుకు జిల్లా విద్యార్థులు

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఈ నెల 8 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక సదస్సుకు జిల్లా నుంచి మూడు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంపికయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి శనివారం తెలిపారు. వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుల్లో జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతిని అందుకున్న కొత్తగూడెం త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి రుషిత పాటిల్ రూపొందించిన 'భూకంపాలు-సమాచారం-రక్షణ జాగ్రత్తలు' ప్రదర్శన, సీనియర్ విభాగంలో భద్రాచలం సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థిని కె.రమశ్రీ చేసిన 'బయోనిక్ ఐ, అంధులకు సాంకేతిక చూపు, మర చెయ్యి' అనే ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. కొత్తగూడెం కూలీలైన్ పాఠశాల ప్రభుత్వ ఉన్నత ఉపాధ్యాయురాలు జి.అనురాధ ప్రదర్శించిన 'నో కాస్ట్-లో కాస్ట్' అనే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌కు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని అందుకుంది. ఈ మూడు అంశాలు దక్షిణ భారతదేశ స్థాయిలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనల్లో చోటు దక్కించుకున్నట్లు ఆమె వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలు పాల్గొనే ప్రదర్శనల్లో జిల్లా నుంచి తొలిసారి ప్రదర్శనలు ఎంపికవడం పట్ల సైన్స్ అధికారి చలపతిరాజు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సీతారాములకు బంగారు తులసి పూజలు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రుడికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం ఆలయం తలుపులు తెరిచాక సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. బంగారు తులసి పూజలు కనులకు పండుగ చేశాయి. తులసీ దళాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచి అర్చనలు చేయడంతో ఈ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వైభవం మరింత పెరిగింది. బేడా మండపం వద్ద సాగిన క్షేత్ర విశిష్టత భక్తులకు పరమానందం కలిగించింది. ఈ ప్రాంతంలో త్రేతాయుగం కాలంలో తిరుగాడిన స్వామి ఇదే క్షేత్రంలో కొలువు కావడం మన అదృష్టమని సుభాషించారు. ఇక్కడి దేవదేవుణ్ని దర్శించుకుంటే సర్వ శుభాలు సిద్ధిస్తాయన్నారు. విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం జరిపి కంకణ ధారణ నిర్వహించారు. వధూవరుల గోత్రనామాలను పఠించి ప్రవర జరిపారు. కన్యాదానం కమనీయంగా నిర్వహించి నిత్య కల్యాణ క్రతువులో అతి ముఖ్యమైన యోక్త్రధారణ ఘట్టాన్ని నయనానందంగా జరిపారు. సమస్త మంగళ వాయిద్యాలు మార్మోగుతుండగా మాంగళ్య ధారణ జరిగింది. వేద మంత్రోచ్ఛారణలకు అనుగుణంగా ఉప ప్రధానార్చకులు రామస్వరూప్ తలంబ్రాల వేడుకను భక్తిశ్రద్ధలతో జరిపించారు. దర్బారు సేవలో కీర్తనలు మంత్రముగ్ధులను చేశాయి.



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న రామస్వరూప్

కూరగాయల ధరలు (కిలో రూ.ల్లో)

భద్రాచలం: ఉల్లిపాయలు 50, టమాట 10, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 40, బంగాళదుంపలు 20, వంకాయలు 30, క్యారెట్ 60, క్యాబేజీ 40, మునగకాయ మూడు 20, చింతపండు 200, చేమదుంపలు 40, ఆనప 10.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఏజెన్సీ అభివృద్ధికి కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ విశేషంగా కృషి చేసి రూ.కోట్లు మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను తాము చేసినట్లు తెరాస నాయకులు, ఎమ్మెల్సీ ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, సంగీతరావు, వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వరరావు సర్పంచులు వెంకటేష్, జయ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుర్గాప్రసాద్

మెనూ సక్రమంగా అమలు చేయాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, వసతి గృహ సంక్షేమ అధికారుల సమావేశం జరిగింది. డీటీడీవో సీహెచ్.రామ్మూర్తి మాట్లాడుతూ... విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్ణయించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని, 10 తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు చదువు గంటను పర్యవేక్షించాలని, విధిగా స్లిప్ టెస్టులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏటీడీవో జహీరుద్దీన్, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, విఘ్నేశ్వరరావు, సామ్రాజ్యం, వీరాకుమారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీటీడీవో సీహెచ్.రామ్మూర్తి

లయన్స్ క్లబ్ ఆట వస్తువుల వితరణ

జగదీష్‌కాలనీ(అంబేడ్కర్ సెంటర్), న్యూస్‌టుడే: భద్రాచలం పట్టణం జగదీష్‌కాలనీలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు శనివారం ఆట వస్తువుల వితరణగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కె.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలకు అవసరమైన ఆట వస్తువులు అందించడం సంతోషమన్నారు. సేవాభావం ప్రతి మనిషికి ఉండాల్సిన ముఖ్య లక్షణమని అన్నారు. లయన్స్ కార్యదర్శి గాదె మాధవరెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, సభ్యులు శంకర్, ప్రసాద్, నాగేశ్వరరావు, ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆట వస్తువులు పంపిణీ చేసిన లయన్స్ సభ్యులు

పౌష్టిక ఆహారం

- బాల్యవివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత
- మాతా, శిశువులకు ఆరోగ్యలక్ష్మీ పథకం అభయం



పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మాతా, శిశు సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. బక్కచిక్కిన బాల్యానికి భరోసా ఇవ్వడంతో పాటు గర్భిణులు, బాలింతల్లో రక్త హీనతను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఎన్ఎన్ఎం లక్ష్యాలకు అనుగుణంగా దిశానిర్దేశం చేస్తూ మన్యంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలందించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు వెంకటాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో మంగతార స్పష్టం చేశారు. పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు బాల్య వివాహాల నియంత్రణను ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. క్షేత్రంలో లోపాలకు తావిస్తే ఉద్యోగులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో ఆధునికత, పథకాల అమలు తీరుపై 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో వెల్లడించారు. – వెంకటాపురం, న్యూస్‌టుడే

'న్యూస్‌టుడే'తో ముఖాముఖి


సీడీపీవో మంగతార

న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠ్య ప్రణాళిక అమలవుతుందా?

సీడీపీవో: చిన్నారులను పాఠశాల వైపు ఆకర్షితులను చేసేందుకు పాఠ్య ప్రణాళికను నిర్వహిస్తున్నాం. విద్యతో పాటు ప్రతీనెల నాలుగో శనివారం విధిగా ఈసీసీఈ రోజును అమలు చేయాలి. పిల్లల్లో శారీరక, మానసిక భావోద్వేగ, ఆటల ద్వారా పురోగతిని గుర్తించేందుకు గాను ఏడాదిలో మూడు దఫాల పిల్లల అభివృద్ధి పుస్తకంలో నమోదు చేయాలి. ఇందుకు గాను కార్డులు ఇచ్చాం. తల్లిదండ్రుల సమక్షంలోనే నిర్వహణ చేసి ప్రావీణ్యానికి అనుగుణంగా స్టార్ గుర్తులు కేటాయించాలి.

న్యూస్‌టుడే: ఆరోగ్యలక్ష్మీ మెనూ అమలు కావడం లేదు? సరకుల సరఫరాలో లోపాల సంగతేమిటి?

సీడీపీవో: ఆరోగ్యలక్ష్మీ పథకం కింద సంపూర్ణ భోజనం అందించేందుకు రోజూవారీ మెనూను ప్రభుత్వం అందజేసింది. ఇందుకు గాను కూరగాయలు, ఆకు కూరలతో భోజనం లబ్ధిదారులకు భోజనం పెట్టేందుకు ప్రతీ నెల రూ.లక్షలు వ్యయం చేస్తున్నాం. ఎక్కడైనా అమలు కాకపోతే చర్యలు తీసుకుంటాం. కేంద్రాలకు సరకుల సరఫరా అంతా ఆన్‌లైన్ ద్వారానే జరుగుతోంది. గుడ్లు, పాలు, ఇతర సరకులు కేంద్రాల్లోనే దించాలి. ఎక్కడైనా ఏర్పాటు చేసి తీసుకెళ్లమంటే కార్యకర్తలు తిరస్కరించాలి. సరకుల్లో లోపాలుంటే తీసుకోవద్దు. కేంద్రాల ఆధునికీకరణకు గాను ప్రస్తుతం జియో ట్యాగింగ్ కొనసాగుతోంది.

న్యూస్‌టుడే: ఉద్యోగుల ఖాళీలు, మౌలిక వసతుల లేమి ఇబ్బందులు ఉన్నాయా?

సీడీపీవో: ఉద్యోగుల ఖాళీలతో అదనపు పనిభారం పడుతోంది. ఏడు క్లస్టర్లకుగాను నలుగురే పర్యవేక్షకులు ఉన్నారు. ప్రాజెక్టు కార్యాలయంలో సహాయ సీడీపీవో, మరో రెండు పోస్టులు భర్తీ కాలేదు. అంగన్‌వాడీ కార్యకర్తలు నాలుగు, ఆయాలు పది పోస్టులు భర్తీ కావాలి. 101 కేంద్రాలకే భవనాలు ఉండగా అందులో 33 శిథిలావస్థకు చేరాయి. తాగునీరు, మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రాజెక్టు కార్యాలయానికి భవన సమస్య ప్రధానం.

న్యూస్‌టుడే: ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య, లబ్ధిదారులు ఎంతమంది?

సీడీపీవో: గ్రామీణ ప్రాంతమైన వెంకటాపురం ప్రాజెక్టు విస్తీర్ణంలో పెద్దది. వాజేడు, వెంకటాపురం మండలాల పరిధిలో 118 ప్రధాన, 50 చిన్న అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో మూడేళ్ల లోపు చిన్నారులు 3037 మంది, 3-6 సంవత్సరాల లోపు పిల్లలు 2685 మంది, గర్భిణులు 416, బాలింతలు 822 మంది ప్రతీనెల లబ్ధి పొందుతున్నారు.

న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి?

సీడీపీవో: అంగన్‌వాడీ కేంద్రాలు విధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని చేయాల్సిందే. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. మెరుగైన సేవలందించేందుకే కదా వేతనాలను భారీగా పెంచింది. ఎవరైనా విధుల్లో అలక్ష్యం చేస్తే తొలుత హెచ్చరించడం అనంతరం శాఖాపరమైన చర్యలు తప్పవు.

న్యూస్‌టుడే: చిన్నారుల బరువులు తీస్తున్నారా? కొలమానాలు ఎలా ఉన్నాయి?

సీడీపీవో: కేంద్రాల్లో ఇప్పటి వరకు యంత్రాల ద్వారా, ఎత్తు ఆధారంగా బరువులను గుర్తించేవాళ్లం. ప్రస్తుతం నూతనంగా జబ్బ కొలత ఆధారంగా బరువులను తీసేందుకు పరికరాలు ఇచ్చారు. అమలవుతోంది. మన్యంలో 50 శాతం పోషకాహార లోపంతో మహిళలు ఉన్నట్లు ఎన్‌హెచ్‌వో హెచ్చరించింది. ప్రాజెక్టు పరిధిలో చిన్నారులు తక్కువ బరువు కలిగిన వారు 47 మంది, ఆ తరువాతి స్థానంలో 1021 మంది, బాగున్న వారు 3238 మంది ఉన్నారు.

న్యూస్‌టుడే: బాల్యవివాహాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీడీపీవో: భవిష్యత్తు అనర్థాలపై అవగాహన లేమితో బాల్యవివాహాలకు ఇక్కడ ఎక్కువగా చేస్తున్నారు. గత ఏడాది సుమారు 10 వివాహాలకు అడ్డుకట్ట వేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. కేంద్రాల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలచే చైతన్యం తీసుకొస్తున్నాం. ప్రతీనెల మూడో శనివారం స్వరక్షా డేను వసతి గృహాలు, పాఠశాలల్లో నిర్వహిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులను భాగస్వామ్యం చేస్తున్నాం. బాలికల విద్య, హక్కులపై అవగాహన పెంపొందిస్తున్నాం. బాల్యవివాహాల నియంత్రణను ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలి.

న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు బకాయి బిల్లులు, స్టేషనరీ అందజేత ఎప్పుడు?

సీడీపీవో: అంగన్‌వాడీ కేంద్రాలకు స్టేషనరీ అందజేత నిలిచిన మాట వాస్తవమే. ఇటీవలనే నిధులు వచ్చినట్లు తెలిసింది. జిల్లా కేంద్రాల్లో కమిటీ అనుమతి ఇచ్చిన వెంటనే అందజేస్తాం. 2016 జులై నుంచి టీఏ, డీఏలు బడ్జెట్ కొరత కారణంగా అందలేదు. వాటిని పరిష్కరిస్తాం. మెడికల్ కిట్లు సైతం త్వరలోనే సరఫరా జరగనుంది.

కుల ధ్రువపత్రాల జారీని అడ్డుకోవడం ఉల్లంఘనే..

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ములకపాడు జీటీఎస్ఎస్ఎస్ చర్చి ఆవరణలో శనివారం మండల ఫాస్టర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కమ్యూనిటీ ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను నిర్భయంగా అనుభవించవచ్చని అన్నారు. చర్చిలకు వెళ్తున్న విశ్వాసులపై కొంతమంది వ్యక్తులు స్వార్థపూరితంతో రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని, రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ప్రకారం ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు స్వీకరించవచ్చని మతం మారినా కులం మారదని సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. అడ్డుకున్నా, దాడులు చేసినా చట్టపరంగా కేసులు నమోదు చేయవచ్చని అన్నారు. చర్చిలకు వెళ్తున్న దళితులకు, గిరిజనులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు జారీ చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సునీత ఎలిజబెత్‌కు పాస్టర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సీతయ్య, యోహాన్, వసంతరావు, జోసఫ్, ఇస్సాక్, దానియేలు, జాన్ పాల్గొన్నారు.


తహసీల్దార్ సునీత ఎలిజబెత్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాస్టర్లు

లంబాడీలను తొలగించే వరకు ఉద్యమం ఆగదు

వెంకటాపురం, న్యూస్‌టుడే: చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు నిరంతరంగా ఉద్యమం కొనసాగిస్తామని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసె బాలకృష్ణ పేర్కొన్నారు. మండల తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం నూతన కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడి రభ శాఖ అతిథి గృహం వద్ద జరిగిన సమావేంలో కమిటీలను నియమించారు. తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా సొర్ల కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా పాయం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా పర్శిక సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా పుల్లయ్యలను నియమించారు. ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా గట్టుపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శిగా కుర్సం రాంబాబు, ఉపాధ్యక్షుడిగా బరిశెట్టి శరత్, సంయుక్త కార్యదర్శిగా సంజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో బుర్కా శ్రీనివాస్, కారం మురళి, సూర్యం, సమ్మయ్య, శంకర్, సంతోశ్, ఏటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలం

ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

వెంకటాపురం, న్యూస్‌టుడే: లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి దిలీప్ ప్రమాదానికి కారణమైన ఉపాధ్యాయుడు, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల సమన్వయ సమితి నాయకులు గొంది హన్మతు, పర్శిక సతీశ్, తాటి నాగరాజులు ప్రశ్నించారు. ఇక్కడి రభ శాఖ అతిథి గృహం వద్ద శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆశ్రమ పాఠశాల నిర్వహణ పక్కదారి పట్టినా, విద్యార్థులతో ఉపాధ్యాయులు వ్యక్తిగత పనులు చేయిస్తున్నా ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. గిరిజన విద్యార్థుల బాగోగులు చూడాల్సిన సంక్షేమశాఖ అధికారులు ఆశ్రమాలపై అజమాయిషీ లోపించడంతోనే ఈ దుస్థితి పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు, వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకుని మెరుగైన సేవలు అందించాలని డిమాండు చేశారు. కుచ్చింటి చిరంజీవి, నర్సింహారావు, లక్ష్మన్, నాగరాజు, సాయి పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ములకపాడులో శనివారం డీవైఎఫ్ఐ సమావేశం జరిగింది. సంఘం మండల అధ్యక్షుడు సాయిరెడ్డి మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇల్లెందు ప్రధాన రహదారిపై ఉన్న భగత్‌సింగ్ విగ్రహాన్ని తొలగించడం అమానుషమని దీన్ని ప్రతీ ఒక్కరు ఖండించాలని అన్నారు. తక్షణమే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. నాయకులు ఉపేందర్, అభినయసాయి, జానకిరామ్, పృథ్వీరాజ్, సోమిరెడ్డి, కల్యాణ్ పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక పనులకు యువత దూరంగా ఉండాలి



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై బాలకృష్ణ

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఎర్రబోరు గిరిజన గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్సై బి.బాలకృష్ణ గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి అక్కడ స్థానిక గిరిజనులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువకులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు దురాలోచనలకు ఆకర్షితులు కాకుండా విద్య, క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. గిరిజన యువకులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం గిరిజన యువతకు కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొంతమంది సంఘ విద్రోహులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్నప్పుడు ప్రజలు బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గౌరమ్మ, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆదివాసీ ఐకాస పోరాటం ఆగదు'

వేపలగడ్డ(బూర్గంపాడు), న్యూస్‌టుడే: ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయం అరికట్టేందుకుగాను లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేదాకా పోరాటం ఆపే ప్రసక్తే లేదని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక(ఐకాస) స్పష్టం చేసింది. బూర్గంపాడు మండలం వేపలగడ్డలో శనివారం వర్సా సత్యం అధ్యక్షతన జరిగిన ఐకాస సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐకాస మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా వర్సా సత్యం, ఉపాధ్యక్షులుగా తాటి సత్యనారాయణ, కుంజా కృష్ణ, కార్యవర్గసభ్యులుగా కణితి సత్తిబాబు, బొల్లి కృష్ణమూర్తి, మిడియం శ్రీను, కాకా శ్రీను, వర్సా రాంబాబు, గుండి వీరాస్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐకాస జిల్లా కమిటీ సభ్యుడు కన్నెబోయిన వెంకటనర్సయ్య, నాయకులు సత్యనారాయణ, రజనిబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



దైనందిని, కాలమానినిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో వీరభద్రరావు, పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయులు

జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

వాజేడు, న్యూస్‌టుడే: తెలంగాణ మాస్టర్స్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ మీట్‌లో వాజేడు మండలానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు(వ్యాయామ ఉపాధ్యాయులు) ఐదు పతకాలతో సత్తా చాటారు. మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో రెండు రోజులపాటు (4, 5 తేదీలలో) జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్ క్రీడా పోటీలలో సాధించిన పతకాలతో మండలానికి చెందిన ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయ క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా నుంచి పాల్గొన్న 18 మంది క్రీడాకారుల్లో ఏడుగురు 11 పతకాలను సాధించారు. వీటిలో ఐదు వాజేడు మండలానికే దక్కాయి. వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి ట్రిపుల్ జంప్, డిస్కస్‌త్రోలో బంగారు పతకాలను, 100 మీటర్ల పరుగు పందెంలో మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించారు. వాజేడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మ 400 మీటర్ల పరుగు పందెం, జావెలిన్‌త్రోలో రెండో స్థానాన్ని సాధించి రజత పతకాలను కైవసం చేసుకున్నారు.



బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న క్రీడాకారులు నాగలక్ష్మి, పద్మ

అప్రకటిత పొత్తులకు విలువ ఇవ్వకండి

అశోక్‌నగర్, కొత్తకాలనీ(అంబేడ్కర్ సెంటర్), న్యూస్‌టుడే: అప్రకటిత పొత్తులకు విలువ ఇవ్వాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ సీపీఎం మాత్రమేనని రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేశ్ శనివారం అన్నారు. భద్రాచలం 7వ సెగ్మెంట్‌లో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి కుంజా విజయను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. కేవలం ఎన్నికల కోసమే పెట్టుకున్న పొత్తులని అన్నారు. అనంతరం అశోక్‌నగర్ కొత్తకాలనీలో ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేశారు. వై.రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబీ నర్సారెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

తెదేపా మిత్రపక్షాలు...

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలో ఈనెల 11న జరుగనున్న ఏడోస్థానం ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో భాగంగా తెదేపా ప్రచారం జోరుగా కొనసాగుతోంది. తెదేపా, కాంగ్రెస్, సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల మద్దతుతో తెదేపా అభ్యర్థిగా తాటి సావిత్రిని నిలబెట్టినట్లు ఆ పార్టీల నాయకులు తెలిపారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు శనివారం అశోక్‌నగర్‌కాలనీ, కొత్తకాలనీ, భూపతిరావుకాలనీ, అయ్యప్పకాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న తెదేపా అనుబంధ పార్టీల నాయకులు

తెరాస నాయకుల ప్రచారం: పట్టణంలో తెరాస నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీల్లోని ఇంటింటికి తిరిగి తమ అభ్యర్థిని స్వరూపను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు.

భాజపా ప్రచారం: భాజపా అభ్యర్థిని సున్నం భూలక్ష్మిని గెలిపించాలని భాజపా నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. భాజపాకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి

చర్ల, న్యూస్‌టుడే: అయప్ప ఆలయంలో శనివారం ఘనంగా ఇరుముడి కార్యక్రమం జరిగింది. గురుస్వాములు అయప్ప స్వాములకు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిష్ఠగా 41 రోజులపాటు దీక్షలు చేసిన భక్తులు ఇరుముడి అనంతరం అయప్ప కొండకు బయలుదేరి వెళ్లారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచి విశేష పూజలు జరిగాయి. అయప్ప నామస్మరణతో ఆలయ ప్రాంతం మారుమోగింది. తహసీల్దార్ సురేశ్‌కుమార్ దంపతులు ఆలయంలో జరిగిన ఇరుముడికి హాజరై పూజలు నిర్వహించారు. ఆలయంలో భారీ అన్న సంతర్పణ జరిగింది. అనంతరం అయప్ప స్వాముల ఊరేగింపు ఘనంగా సాగింది. మేళతాళాలతో అయప్ప స్వాముల ఊరేగింపు సాగింది.

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

వెంకటాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలతో పాటు గుణాత్మకమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని ఎంఈవో ఎం.వీరభద్రరావు అన్నారు. పీఆర్టీయూ 2018 సంవత్సరానికి సంబంధించిన దైనందిని, కాలమానినిని ఇక్కడ ఎమ్మార్సీ భవనం వద్ద శనివారం ఆవిష్కరించారు. సంఘ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు బి.శ్రీనివాస్ మాట్లాడారు. ఉద్యోగులకు సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వంపై పీఆర్టీయూ ఒత్తిడి తెస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి.వీరభద్రరావు, కేవీఎల్ఎన్‌చార్యులు, టి.నాగేశ్వరరావు, జి.శ్యామల పాల్గొన్నారు.

లంక భూముల్లో తహసీల్దార్ పర్యటన

చర్ల, న్యూస్‌టుడే: మొగళ్లపల్లి భూముల వ్యవహారంలో పూర్తి నివేదిక తయారు చేశామని తహసీల్దార్ సురేశ్‌కుమార్ వెల్లడించారు. త్వరలోనే ఈ నివేదికను జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు నివేదిస్తామని ఆయన తెలిపారు. శనివారం మొగళ్లపల్లి పంచాయతీ పరిధిలోని వీరాపురం, జీపీపల్లి, చింతకుంట గ్రామాల్లోని లంక భూములను ఆయన పరిశీలించారు. సందుపాయల్లో ఆక్రమణలపై తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు. సరిహద్దు రాళ్లు తొలగించిన వారికి నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు. పూర్తిస్థాయి సర్వే అనంతరం దాదాపు 60 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు తెలిపారు. భూదస్త్రాల శుద్ధీకరణ నేపథ్యంలోనే ఆక్రమిత భూముల సర్వేలో జాప్యం జరిగిందని తెలిపారు. హక్కులున్న వారికి తప్పక భూములు పంపిణీ చేస్తామని అన్నారు. మొగళ్లపల్లిలో భూమిలేని నిరుపేద గిరిజనులను గుర్తించి అసైన్‌మెంట్ కమిటీకు నివేదిస్తామని ఆయన తెలిపారు. వీరాపురంలో కొన్ని చోట్ల భూములకు సంబంధించి తమకు అందిన ఫిర్యాదులతో సాగుదారుల పూర్తి దస్త్రాలను తీసుకురావాల్సిందిగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సందుపాయ భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. వీరాపురం ఏరియాలో ఆక్రమణలో ఉన్న వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆర్‌ఐ చైతన్యను తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సోయం కృష్ణవేణి, సర్వేయర్ రాజబాబులు పాల్గొన్నారు.



లంక భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేశ్‌కుమార్

ప్రజా క్షేత్రంలో సత్తా చాటండి

వెంకటాపురం, న్యూస్‌టుడే: వ్యక్తిగత విమర్శలు మానుకొని రానున్న ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలో సత్తా చాటాలని కాంగ్రెసు శ్రేణులకు తెరాస మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేల్పూరి లక్ష్మీనారాయణ, గంపా రాంబాబు, ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మీబాయి హితవు చెప్పారు. ఇక్కడి రోడ్డు భవనాలశాఖ అతిథి గృహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కుటుంబాన్ని టార్గెట్‌గా చేసుకుని విమర్శలకు దిగడం కాంగ్రెసు శ్రేణులకు తగదన్నారు. చౌకబారు ఆరోపణలకు స్వస్తి చెప్పాలని సూచించారు. తెరాస పాలనలోనే పల్లెల్లో అంతర్గత దారులను సిమెంటు రహదారులుగా మార్చామని ఈ ఏడాది సైతం ఎమ్మెల్సీ తన వాటాదనంతో రూ.2 కోట్లతో రహదారులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన బాలసాని మచ్చలేని నాయకుడిగా ప్రజలకు సేవలందిస్తున్నారని ఆ ప్రజా నాయకుడిని విమర్శించే స్థాయి కాంగ్రెసు నాయకులకు లేదని సూచించారు. సర్పంచి జజ్జరి నారాయణమ్మ, తెరాస నాయకులు జాగర శివాజీ యాదవ్, మన్నెం నెహ్రూ, జజ్జరి పాపారావు, మహిళా నాయకురాలు జానకమ్మ, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నూతన కార్యవర్గం

EENADU THE WAY CLASSIFIEDS

AUTOMOTIVE

Sai Kakatiya Auto Services Hyundai Authorised Service Center, GopalaPuram, Wyra Road, Khammam. Since 1991. Phone: 08742-227536, Call: 9848440844

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్రః 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabir-banik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

మారుతి ZEN, 2006 మోడల్, కలర్ వైట్, సింగిల్ హ్యాండ్, గ్యాస్ మరియు పెట్రోల్. మంచి రన్నింగ్ కండీషన్‌లో గలది అమ్మకానికి కలదు. సంప్రః 9908563333

DRIVING SCHOOLS

కీర్తన కార్ డ్రైవింగ్ స్కూల్ కొత్త స్విఫ్ట్ డిజైర్, ఇండికా, శాంత్రో కార్స్‌తో డ్రైవింగ్ నేర్పించి లైసెన్స్ ఇప్పించబడును. లేడీస్‌కు స్కూటీ డ్రైవింగ్ నేర్పించబడును. సంప్రః 9246901488, 9550430098

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
Re-defining Technology...
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కేవలం ఇంటి వద్దనే చేకోడి, పచ్చళ్ళు, కారంపొడి ప్యాకింగ్ చేస్తూ నెలలో 15 రోజులు మాత్రమే వర్క్ చేస్తూ నెలకు 3500/- నుండి 7000/- వరకు సంపాదించుకునే అవకాశం (షరతులు వర్తిస్తాయి). 9603967415, 7989065880

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్రః 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

ఆయుర్వేద ఉత్పత్తులు ద్వారా చక్కని ఆదాయం పొందే అవకాశం. సెల్: 7396892252

READYMADE & TEXTILES

సూరత్ టెక్స్‌టైల్ హోల్‌సేల్. మావద్ద అన్నిరకముల సూరత్ సిల్క్స్, ఫ్యాన్సీ, వర్క్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీస్, పెట్టీకోట్స్, బ్లౌజ్‌లు, లైనింగ్, పాల్స్, టాప్స్, లెగ్గిన్స్, ESSA బనియన్స్, డ్రాయర్స్, లుంగీలు, టవల్స్, దుప్పట్లు లభించును. సెల్ 9542737379, ఖమ్మం.

365 Days Available
All SCHOOLS, COLLEGES, CORPORATE UNIFORMS
CLOTH & READYMADE
SG యూనిఫామ్స్
ఖమ్మం. ✆ :9247341036
Stitching Available
మమత నరేష్
SRIKANTH MEDIA

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారుతున్నారా! గాయత్రి ప్యాకర్స్ & మూవర్స్, ఖమ్మం, సెల్: 9247881187, 9000304938 (All over India) హౌస్ కీపింగ్ సర్వీస్ కూడా కలదు.

CCTV

★ *CC TV Camera Offer 4-Cameras + DVR + 1 TB HDD + BNC/DC Jacks + Power + 1 Bundle Wire + 1 Yrs. Wrty. Rs. 15,999/- Brand CP Plus, HIKVISION కంపెనీలలో లభించును. Cell: 9666285554, ఖమ్మం.*

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు ఉపాధి DCA, MS Office, DTP, Logistics, Tally కోర్సుల నందు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cell: 9032250504, 7842950503

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

COACHING CENTRES

ఇంటర్ (మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్) IPE & EAMCET లకు ట్యూషన్ & హోం ట్యూషన్స్ చెప్పబడును. Cont: 9491408331, 9912347513

HOME TUTIONS

Venu Home Tutions. I to Inter All Subjects. EMCET, IIT, JEE, Spoken English Welcome to Tutors. Cell: 9581090860, 9059397379

A-Z Home Tution: I - Xth, Inter, (IIT) Degree, Diploma, Engineering (All Subj.) Welcome to Tutors. Cell: 9493036780, 9848909676, B.Upendar Rao.

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

A N U C D E, B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MCA, MBA, J.M.C, IT, BLISC, MLISC, MSW & All Competitive Coaching Center, MEE Acadamy, N.T.R Circle, Khammam. 9490519191, 9848460142

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లోమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com

INDUSTRY

కోల్డ్ స్టోరేజ్ అమ్మకం. ఖమ్మంలోని ప్రకాష్‌నగర్ నందు గల మంచి రన్నింగ్ కండిషన్ కలిగిన విశాలమైన షెడ్, స్థలములో లక్ష బస్తాల సామర్థ్యం గల గాయత్రి గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రైII లి॥ అమ్మకంనకు కలదు. సం॥ *9440160090, 7675073009*

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

ఇళ్లు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, విల్లా, కమర్షియల్ షాపులు / కమర్షియల్ స్థలం, పొలాలు అమ్మి పెట్టబడును / కొని పెట్టబడును. కాట్రపల్లి నాగరాజ్, గాంధీచౌక్, ఖమ్మం, *9399342239*

ఖమ్మం పట్టణం నందు ఇండ్ల స్థలాలు, ఇండ్లు కొనబడును, అమ్మబడును మరియు డెవలప్‌మెంట్‌కు కూడా తీసుకొనబడును. సంప్ర॥ B.శ్రీనివాస్, సెల్: 9441163323, 9666650449

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
చందన ఎస్టేట్స్ వారి
"గోల్డెన్ హిల్స్"
గోల్డెన్ ఆఫర్



★ Prop. న్యూ కలెక్టరేట్‌కి 3.5 కి.మీ.
★ Prop. ఔటర్ రింగ్ రోడ్‌కి 500 మీ.
★ ఈనాడు ఆఫీసు 3 ని॥ మాత్రమే.
★ ఖమ్మం బస్టాండ్ నుండి 8 కి.మీ.
★ మొదటి 20 బుక్కింగ్స్‌కి మాత్రమే పై ఆఫర్ కలదు.
పాపురాల రామకృష్ణ
9666770246, 8978777246

FLAT FOR SALE

2 Bed Room flat for sale. 2 Bed Room, Flat No: 501, Aditya Enclave, Jayanagar Khammam. Contact: M.A.Khan. Cell: 73821 18999.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

1,000 Sft గల 2 BHK Flat, బల్లేపల్లి SFS School ప్రక్కన KVR అపార్ట్‌మెంట్‌లో Flat అతితక్కువ రేటులో అర్జెంటుగా అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 9849663060, 7013242759

ఖమ్మం, రోటరినగర్, విష్ణులక్ష్మీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 1st ఫ్లోర్, G3, 2 BHK, అన్ని సౌకర్యములు కలిగిన ఫ్లాటు అమ్మకమునకు కలదు. 7036499789, 9441289388

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్‌లో వెంచర్ ప్లాట్స్ ల్యాండ్ కన్వర్షన్ గలవి గజం 2700/- మాత్రమే. ఈ అవకాశం కొద్దిరోజుల వరకు, బ్యాంక్ లోన్‌కు అనుకూలమైనవి. సెల్: 8328395577

HOUSE FOR SALE

కొత్తగూడెం DTCP Layout నందు Reg మరియు Loan సౌకర్యంతో ఇల్లులు అమ్మకానికి కలవు. సంప్రః 9866266111, 9866200200

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

ఖమ్మం-వరంగల్ 'x' రోడ్ మారుతి కార్ షోరూం ఎదురుగా రోడ్డుకు అతిసమీపంలో 133 గజాలు గల ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్ 9492440300

ఖమ్మం, వరంగల్ X రోడ్, మారుతీ కార్ షోరూం ఎదురుగా, రోడ్డుకు అతి సమీపంలో 166 గ॥ల పడమర మరియు 150 గ॥ల తూర్పు కట్టబడుచున్న ఇండ్లు అమ్మకానికి కలవు. సెల్: 9492440300

ఖమ్మం (నాయుడు పేట సర్కిల్) Opp. PVR ఫంక్షన్ హాల్, కరుణగిరి, బైపాస్ రోడ్ గ్రేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు 200 గజాలు గల తూర్పు ఫేసింగ్ గల Deluxe Indipendent Houses 37 లక్షలు, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. నో బ్రోకర్స్. Cont: 9490408333

సారథినగర్ రామాలయం వద్ద 175.00 చ॥గ॥లలో వాస్తు ప్రకారం ఉన్న నాలుగు పోర్షన్‌లు గలది. ఇ.నెం.1-5-20/2/A గల ఇల్లు అమ్మకమునకు కలదు. నెలకు 15,000/- అద్దె వచ్చును. FCI బైపాస్‌రోడ్‌కు అతిదగ్గరలో కలదు. సెల్: 8008687052, 9849177062.

ఖమ్మం, సూర్యానగర్, సాయినగర్‌లో మాచే నూతనంగా నిర్మించబడిన ఇల్లులు 183 గజాలు మరియు 230 గజాలలో గలవి అమ్మకానికి కలవు. సంప్రః 8185821113, 8185821116

ఖమ్మం, కోదాడ క్రాస్ రోడ్డు దగ్గర 126, 106 మరియు శ్రీ సాయి ఆదిత్య టౌన్‌షిప్‌లో మారెమ్మ గుడివైపు 155, 200 గజాలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లు 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. 7075802900, 7287926920

ఖమ్మం టౌన్‌లోని TNGO కాలనీ మరియు సాయిగణేష్ నగర్ మధ్యలో కట్టడం పూర్తి కావచ్చిన ఇల్లులు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. D.S. Construtions. సంప్ర॥ 9866287453.

సువర్ణావకాశం మాజ్ కన్‌స్ట్రక్షన్స్ వారి అతితక్కువ ధరలో 27X48, 144 చ॥గ॥లలో 2 BHK ఇండిపెండెంట్ హౌజెస్ (900 చ॥అ॥ 13 లక్షల 99 వేలు మాత్రమే). BVNR కాలనీ, ఖమ్మం నుండి కామంచికల్ రోడ్డు, మహ్మద్ ఆజారుద్దీన్, సెల్: 9440160486

ఖమ్మం శ్రీ సిటీ DTCP లే అవుట్ నందు ఇండిపెండెంట్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్, ఓపెన్ ప్లాట్స్ అతితక్కువ ధరలలో లభించును. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 8096915568

ఖమ్మం, వైరారోడ్ నుండి, 2వ బిట్టు, UTF ప్రక్కన, నిజాంపేట, 34 x 34 బిల్డింగ్ అమ్మకానికి కలదు. (బిల్డింగ్ రెండు నెలలకు 17000/- వస్తుంది) Cell: 9849301010

MAAZ CONSTRUCTIONS
వారి గోల్డెన్ ఆఫర్
30 X 50 కొలతలతో 166.66 చ॥గలలో
ఇండిపెండెట్ 2BHK ఇల్లు
1180 చ॥అ॥లలో నిర్మించినది. కేవలం 20 లక్షల 99 వేలు మాత్రమే
త్వరపడండి ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే



★ సులభ వాయిదా పద్ధతి & లోన్ సౌకర్యం కలదు.
★ ప్రతి ఇంటికి వాల్‌కేర్, సీలింగ్, బోరు సదుపాయం కలదు
మాజ్ హౌసింగ్ కాలనీ
వరంగల్ Main Road కి అతిదగ్గరలో, ముత్తగూడెం రోడ్, ఖమ్మం రూరల్ - ఖమ్మం
సెల్: 9440160486, 9963271471

LAND FOR SALE

ఖమ్మంజిల్లా తల్లాడ దగ్గరలో హైవే ప్రక్కన 4 1/2 ఎకరాలు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98851 25422, 79892 22208.

వైరా నుండి మధిర వెళ్ళు మెయిన్ రోడ్డులో 1 ఎకరం 26 1/2 కుంటలు గల భూమి అమ్మకమునకు కలదు. సెల్: 9849115853, 8309891592

కేవలము గజము రూ. 3,000/– లకు మాత్రమే! సూర్యాపేట నేషనల్ హైవే రోడ్ ఆనుకొని జీళ్ళచెర్వు అందు అతి తక్కువ ధరలో ప్లాటు సొంతం చేసుకోండి. సెల్: 9618176189

మధిర దర్గా కోళ్ళఫారం రోడ్డులో గల 3 ఎ॥ 8 కుంటలు & మధిర నగర పంచాయతీ మడుపల్లిలో రోడ్డుకు 1/2 KM, 2 ఎ॥ వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 95502 60607, 97051 10861.

షాద్‌నగర్ దగ్గర శ్రీగంధం మరియు మలబార్ చెట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలిగిన Farm Land అమ్మకానికి కలదు. ★ పార్ట్‌నర్స్‌కి వెల్‌కమ్ ✆ 9666618193.

చంద్రుగొండ మం॥, అబ్బుగూడెంలోని చెరువు క్రింద పట్టా కలిగిన 4 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. సెల్: 8309618481

ఖమ్మంకు 21 కి.మీ దూరంలో 4ఎ॥, 7ఎ॥, 40 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్). 7997977521

WGLలోని తొర్రూరు-ఖమ్మం హైవేకి దగ్గర నర్సింహులపేటలోని పేపరు చెట్లు కలిగిన 12-ఎకరాల తోట, 2-బావులు & తొర్రూరు బస్టాండ్ దగ్గరలో 350-గజాల ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 8328092831.

PLOT FOR SALE

యాదాద్రిలో ప్రప్రథమముగా YTDA లేఅవుట్ L.P.No. 01/2016. 90 ఎక॥ HMDA నామ్స్‌ప్రకారం డెవలప్ చేయబడి 2వ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతున్నది. ✆ 7095434655.

హైదరాబాద్ హయత్‌నగర్ (మండలం) పెద్దఅంబర్‌పేట, కోహెడ, పసుమాముల జనచైతన్య, తొర్రూర్, మునగనూరులలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9848775981, 9391775981.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీమిత్ర గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. ✆ 7999080956/ 9666912111

రాపర్తినగర్ IIలో 40x80 LRS Full కట్టిన ప్లాటు తూర్పు ఫేసింగ్ మరియు గణేష్‌నగర్‌లో డీలక్స్ హౌస్‌లు అమ్మకానికి ఉన్నవి. Cont: 9440988031

రాపర్తినగర్ లోపల, MRO రోడ్, St. మైఖెల్ స్కూల్ లైన్, తూర్పు ఫేస్ 42 వెడల్పు, 61 పొడవు గల స్థలం అమ్మబడును. Cont: 9701559351, 9866957103

బల్లేపల్లి, జయనగర్‌కాలనీలో ప్లాట్ (స్థలం) అమ్మదలచిన వారు సంప్రదించండి. ఏజెంట్స్‌కి 1% కమీషన్ ఇవ్వబడును. 7675029059

G.S.R డెవలపర్స్‌వారి DTCP అప్రూవ్డ్ లే అవుట్ పూర్తి డెవలప్‌మెంట్‌తో చిల్లకల్లు టోల్‌గేట్‌కు అతి దగ్గర్లో, NH- 9 HYD హైవేకు ఆనుకుని క్యాపిటల్‌కు అతి దగ్గర్లో ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆ 98666 62791, 85559 26465.

అమరావతికి 4 KM దూరంలో మరియు నేషనల్ హైవేని ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. చ.అ. 500/- మాత్రమే. ORRకి దగ్గర్లో స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 76809 35678.

హయత్‌నగర్ రామోజీఫిల్మ్‌సిటి ORR కి దగ్గర కేవలం రూ: 4,500/- లకే చ॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp తో ఇండ్ల మధ్య ప్లాట్లు సంప్రః 8897836666, 9849364477

ఖమ్మంకు అతిదగ్గరలో రూ. 1,75,000/– లకే ప్లాట్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్ వెంటనే కావలెను. జీతం 15 – 20 వేలు. సంప్ర॥ మనోజ Cell: 7032044898.

జనచైతన్య హైదరాబాద్ వెంచర్స్ మరియు శ్రీమిత్ర, కోహెడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేటలో ఓపెన్ ప్లాట్స్ కొనబడును. Contact: 98491-23347

నూతన రాజధాని అమరావతిలో అతి తక్కువ ధరలలో CRDA అప్రూవ్డ్ మరియు ఇతర ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 91606 04648.

పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, సాగర్‌పంప్, బాటసింగారం, తూప్రాన్‌పేట్, దండుమల్కాపూర్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మదలచినవారు ✆ 9290702120/ 9391051682

ఖమ్మం, రాపర్తినగర్, బీసీ కాలనీ రెండో రోడ్డులో (20X50) 110 చ॥గ॥ల ఉత్తరం ఫేస్ స్థలం అమ్మబడును. సెల్: 7386346246

Hyd లో హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల, తారామతిపేట్, కోహెడ, తొర్రూర్, మునగనూర్, ఆదిభట్ల, తుర్కయంజాల్, ఉప్పల్, ఘట్‌కేసర్‌లో ప్లాట్లు కొన॥ ✆ 9346655211.

ఖమ్మం నగరంలో P.S.R రోడ్ 370 గజముల తూర్పు ఫేసింగ్ గల ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్రః 9399908235, 8897048741

ఖమ్మం, PSR రోడ్, రజక వీధి నందు 90 గజాలు తూర్పు ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మబడును. సంప్రదించండి. 9440120594

ఖమ్మం, చెరువు బజార్, మమతారోడ్ లైను, 60 x 41, 273 చ॥గ॥ గల ఖాళీ స్థలం అమ్మబడును. (No బ్రోకర్స్) సెల్: 9154325961, 9492102021

ఖమ్మం, మమతారోడ్, శ్రీచైతన్య స్కూల్ దగ్గర తూర్పు, పడమర రోడ్ గల 186 చ॥గజముల స్థలం అమ్మబడును. Cont: 9908399451, 9949270684

YTDA Layout @ Raigiri
Yadhadri on Warangal Highway 4 Line Road facing venture
With full Developments
BANK LOAN / EASY EMI Facility available
8897731126

LEASE/RENT

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో 2 షట్టర్స్ అద్దెకు ఇవ్వబడును. యువైలబుల్ పాన్‌షాపు, హోటల్, ఐస్‌క్రీం పార్లర్‌కు అనుకూలం. Cell: 9014155282, 9059965282

TOLET

2BHK Indp. Portion 1st Floor Carpark, Nr. Montford School Srinivasa Nagar Khammam for Rent 9441455758/ 9441574700

ఖమ్మం వైరారోడ్ బాబూరావు పెట్రోల్ బంక్ వెనుక మసీదు లైన్‌లో సెకండ్ ఫ్లోర్ 550 sft, ఫర్నీచర్‌తో సహా హాస్పిటల్స్‌కు కాని, ఏదైనా ఆఫీసులకు కాని అద్దెకు ఇవ్వబడును. సెల్: 9912517447

ఖమ్మం, శ్రీనగర్ కాలనీలో మెయిన్‌రోడ్‌కు దగ్గరలో 7000 SFTలో గల 20 గదులతో ప్రతి గది 12/19 సైజు + వరండా, పుష్కలమైన నీటి వసతి మరియు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. Cont: 9866334456, 9441500500

ఖమ్మం, వైరారోడ్‌లో డా॥ నాగభూషణం గారి హాస్పిటల్ ఎదురుగా ఆపిల్ డెంటల్ క్లినిక్‌పైన 1st Floor ఆఫీసులకు లేదా కమర్షియల్ వాటికి అద్దెకు ఇవ్వబడును. Cell: 9701572625, 9440034391

3 Rooms (First Floor) Seperate Bedroom (with Attached Bathroom) Big Corridor Near Saritha Clinic Center, Khammam. Cont: 9848460117

ఖమ్మం, నెహ్రూనగర్‌లో గల శ్రీరామా టవర్స్ నందు Flat No: 202, H.No.11-4-74, డబుల్ బెడ్ రూమ్ ప్లాటు అన్ని సౌకర్యములు గలది అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9652548196, 8074578311

COMMERCIAL

ఖమ్మం, వైరారోడ్ ICICI బ్యాంక్ & హీరో షోరూం మధ్యగల రెండు అంతస్తులు ఒక్కొక్కటి సుమారు 2600 Sft గల భవనము ఏదైనా వ్యాపారం నిర్వహించుటకు / గోడౌన్స్‌కి విడివిడిగాగాని, మొత్తంగాగాని అద్దెకు ఇవ్వబడును. సెల్: 9347529377, 8886345544

ఖమ్మం రోటరీనగర్ వైరారోడ్ మెయిన్ రోడ్డుకు ప్రక్కన 2000 Sft కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ 600 Sft బ్యాంకులకు, షోరూమ్‌లకు చిట్‌ఫండ్స్‌కు అద్దెకు కలదు. సంప్రః 9160428300

ఖమ్మం బస్‌డిపోరోడ్ నందు కళాంజలి ఫ్యాన్సీ స్టోర్స్ పైన 1st Floor (వినాస్ స్పా నందు) 13 x 60 కొలతలతో షాపులకు లేదా ఆఫీస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 9985287178

ఖమ్మం ZPసెంటర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ + ఫస్ట్‌ఫ్లోర్ 1800 sft గల షట్టర్స్ షాపులకు / షోరూమ్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్ 7382664450

ఖమ్మం, బోసుబొమ్మ సెంటర్, D.C.C బ్యాంక్ ప్రక్కన 12x25, 13x25, 14x25 మూడు కలిపి గాని, విడివిడిగా గాని, ఆఫీస్‌లకు గాని, షాపులకు అద్దెకు కలవు. సం॥ 9440160249

చరవాణి పేలి వ్యక్తికి గాయాలు

ములకలపల్లి, న్యూస్‌టుడే: తన చరవాణి పేలి ఓ వ్యక్తికి గాయపడిన దుర్ఘటన ములకలపల్లి మండలం సంజీవపల్లిలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన సమాచారం ప్రకారం.. సంజీవపల్లికి చెందిన ఊకే రవి పాల్వంచలోని ఓ దుకాణం వద్ద ఈ నెల 4న రూ.3,500తో సెల్‌ఫోను కొనుగోలు చేశాడు. రెండు రోజుల పాటు బాగానే పనిచేసింది. రవి శనివారం మధ్యాహ్నం సెల్‌ఫోన్లో పాటలు వింటూ పడుకున్నాడు. ఆ సమయంలో హఠాత్తుగా అది పేలిపోయింది. అతని మెడ భాగంలో కొంతమేర కాలింది. దీంతో పాల్వంచలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు.

రేషన్ బియ్యం పట్టివేత

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. పౌర సరఫరాలశాఖ డీటీ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం రోడ్డులో ఉంటున్న చిరువ్యాపారి కె. వెంకటేశ్వర్లు నివాసంలో నిల్వ ఉంచిన మూడు క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేసినట్లు డీటీ వివరించారు.

ఎన్డీ దళకమాండర్ రాంబాబు అరెస్టు

విప్లవ సాహిత్యం, 5 బుల్లెట్లు స్వాధీనం



దళకమాండర్ రాంబాబు అరెస్ట్ వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

బయ్యారం, న్యూస్‌టుడే: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్నవర్గం దళకమాండర్ సూర్నపాక భద్రయ్య అలియాస్ రాంబాబును అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరుస్తున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఎస్పీ ఎన్డీదళకమాండర్ రాంబాబు అరెస్ట్ వివరాలను వెల్లడించారు. బయ్యారం మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన సూర్నపాక భద్రయ్య ఆలియాస్ రాంబాబు, అతని భార్య రాధ అలియాస్ రాధక్కతో కలిసి పదేళ్ల కిందట ఆనాటి బయ్యారం ఏరియా దళకమాండర్ జగ్గన్న దళంలో చేరారు. ఈక్రమంలో రాంబాబు భార్య రాధక్క రెండేళ్ల తర్వాత దళం నుంచి బయటకు వచ్చి జీవనం సాగిస్తుంది. ఈక్రమంలో రాంబాబు ఎన్డీదళంలో క్రమక్రమంగా ఎదుగుతూ బయ్యారం ఏరియాదళకమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఏడాది కాలంగా రాంబాబు ఎన్డీ పార్టీపేరుతో గుత్తేదారులు, వ్యాపారుల నుంచి అనేక బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ వస్తున్నాడు. కోయగూడెంలోని రాంబాబు ఇంట్లో శుక్రవారం ఎన్డీదళ కమాండర్‌లు అశోక్, రామన్నతో సమావేశం అవుతున్నారనే సమాచారంతో పోలీసులు రాంబాబు ఇంటిపై దాడులు చేశారని ఎస్పీ తెలిపారు. దళకమాండర్ అశోక్, రామన్న ఆయుధాలతో తప్పించుకొని పారిపోయారని ఈసమయంలో రాంబాబు పోలీసులకు దొరికాడని పేర్కొన్నారు. రాంబాబుకు చెందిన 8ఎంఎం తుపాకిని అశోక్ తీసుకొని పరారుకాగా రాంబాబు నుంచి 5తుపాకి గుండ్లు, విప్లవసాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎప్పీ తెలిపారు. రాంబాబుపై 2015లో చుంచుబంధంతండాలో ఆయుధాలతో బెదిరింపు కేసు, 2017లో కిష్టాపురంలో సోమ్లా అనే సాధు పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని గుండు కొట్టించడంతోపాటు తుపాకీతో బెదిరించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనలో కేసులు ఉన్నాయన్నారు. రాంబాబుపై ఆమ్స్ యాక్ట్ కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపర్చినట్లు ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.

అజ్ఞాత దళాలు లొంగిపోవాలి

ఎన్డీపార్టీ ఇరువర్గాలకు చెందిన అజ్ఞాతదళాలు పోలీసులకు లొంగిపోవాలని ఎస్పీ కోరారు. తుపాకులతో సంచరించి అక్రమ వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్డీపార్టీకి చెందిన అజ్ఞాత దళకమాండర్‌లు అశోక్, బండారు ఐలయ్య, పుల్లన్నలు ఈప్రాంతంలో సంచరిస్తున్నారని వారు వెంటనే పోలీసులకు లొంగిపోవాలని సూచించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం ద్వార పునరావాసం కల్పిస్తామన్నారు. లీగర్‌నాయకులు కొందరిని దళకమాండర్లుగా, దళసభ్యులుగా మార్చి అక్రమ వసూళ్లతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయేరోజుల్లో లీగల్ నాయకులు, కార్యకర్తలపై అక్రమవసూళ్ల విషయంలో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఎస్పీ రాజేశ్ నాయక్ సీఐ వై.రమేష్, ఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

CLASSIFIEDS

ఖమ్మం బస్టాండ్‌కి సమీపంలోని 3000 చ॥అడుగుల (1st Floor) గల భవనము అద్దెకు కలదు. ఆఫీస్‌లకు, కోచింగ్ సెంటర్‌లకు, బ్యాంకులకు అనువుగా ఉండును. 9849743286, 9849114369



Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/-PM. ✆ 8919641609

Volvo Bus Attenders/ TV Operators Urg. Wanted Age Upto 50 Yrs Salary Accommodation PF+ESI Cont: 8886914482, 8919192974

Wanted Senior Marketing Persons Part Time/ Full time for a Reputed 20 Yrs Old Real Estate Company for Venture @ Raigiri, Yadhadri & 4 Line Road Facing YTDA Layout High Commissions Paid for More Details Ph: 8897731126.

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

పూర్ణబాలాజీ ఫిల్లింగ్ స్టేషన్‌లో (IOC) ముస్తఫానగర్ బంక్ నందు పనిచేయుటకు ఆపరేటర్స్ కావలెను. వేతనంతో పాటు నైట్ డ్యూటీలో భోజన సదుపాయం కలదు. ఆసక్తి గలవారు ముస్తఫానగర్ బంక్ నందు సంప్రదించగలరు.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

A reputed E/M School in Khammam requires Teachers to teach Telugu, Maths, Physics, English, Hindhi for Primary and High School and also Lady PET. Contact immediately Cell: 9492410140

జాబ్ for Male in MNC (No Fees) Direct Job. సంపాదన 10000/- with ఫ్రీ హాస్టల్. సంప్ర॥ 9581962020, 8309868522

★ **ఖమ్మంలో గల ప్రముఖ ఆఫీస్‌లో** పనిచేయుటకు Tally, Excel వచ్చిన లేడి అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 9963920098

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

కరీంనగర్ జిల్లా వేములవాడలోని కాలేజీకి అటెండర్‌గా పని చేయుటకు యువకుడు కావలెను. భార్యకు ఉద్యోగం, ఉచిత వసతి, పిల్లలకు ఉచిత విద్య. ఇరువురికి కలిపి రూ. 10 వేల నుండి 12 వేల వరకు వేతనం. సెల్: 92469 32088.

తెలంగాణ రాష్ట్రం నుంచి త్వరలో వెలువడుతున్న తెలుగు దినపత్రికకు 31 జిల్లాల నుండి బ్యూరోచీఫ్‌లు, స్టాఫ్ రిపోర్టర్స్, విలేకర్లు, మార్కెటింగ్ మేనేజర్స్, డీటీపీ ఆపరేటర్లు కావలెను. సెల్: 9701824376

Required Franchise / NGO's / Staff For National Level Hotel Management Course (Paid Course) Available Good Remuneration / Commision. Contact IL & FS Skills, Khammam. Cont: 9912465999

ఖమ్మం, వైరా రోడ్ నందు గల ప్రముఖ బేబి స్టోర్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 8978273336

Wanted Pre-Primary, Primary Teachers. English Fluency is Must, Kothagudem. 9391099987, 9063158461. Salary: 7,000/- to 12,000/-

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

అనుభవం గల ANM, GNM కావలెను. మరియు హెల్పర్స్ M/F 10th పాస్. భోజనం+ హాస్టల్స్. జీతం: 8-10. Ph: 8374526544.

న్యూహెల్త్‌కేర్ సంస్థలో పనిచేయుటకు హెల్త్‌కేర్ అసిస్టెంట్స్, నర్సింగ్ పేషంట్‌కేర్ కొరకు (M/F) కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీ వసతి+ భో+ జీ॥ 8000-16000. 9966310143/ 7799087387

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంచార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

ఖమ్మంకు 15 కి.మి దూరంలో గల తోటలో నివాసము ఉండి పనిచేయుటకు 40 సం॥లోపు భార్య, భర్తలు కావలెను. జీతం నెలకు రూ.10,000/-, వసతి, కరెంటు ఉచితం. Cell: 9440243653

ఖమ్మం ధంసలాపురం నందు 4th క్లాసు చదువుకున్న పాపకు లేడి ట్యూషన్ టీచర్ కావలెను. శ్రీరామ్‌హిల్స్, ధంసలాపురం, ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 9399991973, H.No: 177.

ఖమ్మం వద్ద ఇండస్ ఇండ్ బ్యాంక్‌లో పనిచేయుటకు కలెక్షన్ టీమ్ లీడర్లు కావలెను. జీతం అభ్యర్థుల అనుభవం ఆధారంగా ఉంటుంది. ✆ 9959345784

ప్రముఖ యూనివర్సిటీ వారి ఖమ్మం అడ్మిన్ ఆఫీస్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్రదించుటకు సెల్: 8328446044

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

కల్లూరులోని ప్రముఖ గ్యాస్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆటో డ్రైవర్ (కల్లూరు లోకల్ వ్యక్తి అయి ఉండవలెను) కావలెను. సెల్: 9866225675

వైరాలోని N.V.S గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పనిచేయుటకు స్వీపర్ మరియు సూపర్‌వైజర్ కావలెను. సెల్: 9848517946, 9985497496

కొత్తగూడెంలోని FMCG కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (అర్హత: డిగ్రీ + 2 years అనుభవం) డెలివరీ బాయ్స్ (అర్హత: 10th ఆపైన) కావలెను. సెల్: 9581234530, 9246933825

కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ నందు పార్ట్ టైం, ఫుల్‌టైం పనిచేయుటకు Spoken English ఫ్యాకల్టీ కావలెను. గాంధీచౌక్, ఖమ్మం. సెల్: 8555972449, 7993420512

కటకమ్ Honda టూవీలర్ షోరూమ్, పాల్వంచ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్, కంప్యూటర్ ఆపరేటర్ వెంటనే కావలెను. సంప్ర: 9885496363

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted: Maths, Computer Teacher 6-10th (EM) & Accountant with Computer knowledge. Cont: Global School (EM), Mucharla (V), Kamepalli (M), Khammam. Cell: 9849040306

Wanted Primary Teachers for English Medium School. Cell: 9848067202

Experienced Teachers to Teach Maths, Social for Class 1 to 5 and Physics for High School in a Reputed School in Khammam City. Salary Negotiable. Spoken English Must. Walk in with Certificates on 08-01-2018. Contact: 9397399888, 9666499216

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350



గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ధ్యా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్యనాథ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారామములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధ్యయన కేంద్రాల కేటాయింపు

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఎన్ఐఓఎస్ ద్వారా శిక్షణకు దరఖాస్తు చేసుకున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు శిక్షణ నిమిత్తం అధ్యయన కేంద్రాలను కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను కొత్తగూడెం డీఈవో కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఉంచామని, ప్రైవేటు ఉపాధ్యాయులు వారికి కేటాయించిన అధ్యయన కేంద్రాల్లో విద్యార్హత పత్రాలు, సర్వీసు సర్టిఫికేట్‌లతో పాటు ఇతర ధ్రువపత్రాలతో సంప్రదించాలని సూచించారు.

జవహర్ నవోదయ పరీక్షకు ఉచిత శిక్షణ

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ పరీక్షకు సన్నద్ధమవుతున్న బాలబాలికలకు ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు రేస్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి బాలబాలికలకు ఫిబ్రవరి 10వ తేదీ వరకు అందించే శిక్షణలో ప్రతిరోజూ నమూనా పరీక్ష నిర్వహించి, పేపర్ విశ్లేషణ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కొత్తగూడెం గణేశ్‌బస్తీలోని కోచింగ్ సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఉప్పుసాకకు చెందిన గుగులోత్ రామారావు తన ద్విచక్ర వాహనంపై శనివారం స్వగామం వెళుతున్నాడు. జగన్నాథపురం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో అతని వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అతని కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు రామారావును పాల్వంచ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై ఎవ్వరూ ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మారాయిగూడెం పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మారాయిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో అసిస్టెంట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్(35) కుటుంబ కలహాల కారణంగా శుక్రవారం రాత్రి తన ఇంటి సమీపంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరో ఘటనలో మారాయిగూడెం గ్రామానికి చెందిన రాంబాబు(40) శుక్రవారం రాత్రి సైకిల్‌పై రోడ్డు మీదగా వెళ్తుండగా అదే సమయంలో ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్న ఓ యువకుడు రాంబాబును బలంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్రగాయాలపాలైన రాంబాబును వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రోడ్లపై భిక్షాటన చేస్తే పునరావాస కేంద్రానికి తరలింపు: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తూ భిక్షాటన చేసే వారిని పునరావాస కేంద్రానికి తరలిస్తామని ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కొందరు చంటి పిల్లలతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్, ప్రధాన రహదారులపై భిక్షాటన చేస్తూ ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు. సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దులతో ఆటలు ఆడిస్తూ సంప్రదాయబద్ధంగా భిక్షాటన చేయడానికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని ప్రకటించారు. సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని అలాంటి వారికి ఎలాంటి ఆటంకం లేకుండా సహాయాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. కానీ కొందరు ఒక ముఠాగా ఏర్పడి చంటి పిల్లలను ఆసరాగా చేసుకొని రహదారులపై విచ్చలవిడిగా భిక్షాటనకు ఎగబడటమే కాకుండా ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తున్న విషయాన్ని స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. అలాంటి వారిని నిరభ్యంతరంగా పునరావాస కేంద్రాలకు తరలించడం తప్పదన్నారు.



ఈ పుస్తకాల నిండా ముగ్గులే

కళల కాజా.. ఈ ముగ్గుల రాజా

- సింగరేణి విశ్రాంత ఉద్యోగి కళాతృష్ణ
- వేలాది ముగ్గులు, స్టాంపులు సేకరణ



ఇల్లెందు సాంస్కృతికం, న్యూస్‌టుడే

ఆయన పలు కళల పిపాసి.. ఒక్కటేమిటి ఎన్నో కళాత్మకత అభిరుచుల ఖజానా ఆయన.. నోరూరించే దేశీయ, విదేశీ వంటకాలు చేయడం.. సృజనాత్మకంగా కుట్లు, అల్లికలు.. ముచ్చట గొలిపే ముగ్గులు అందంగా తీర్చిదిద్దడం.. వేల సంఖ్యలో ఉండడం ఓ విశేషం. కాగా.. ఎలక్ట్రిక్ వర్క్‌లో నైపుణ్యం.. కరాటే విద్యలో పట్టు.. యోగా సాధన.. పుస్తక పఠనం.. అమితంగా స్టాంపుల సేకరణ(ఫిలాటలిస్టు) ఇలా బహుకళలతో ఆయన విజ్ఞానఖని. . నిజంగానే అభిరుచుల మణి... కార్మికుడిగా సింగరేణి గని.. ఆయనను కదిలిస్తే కళల పాలపుంత.. కళ్లముందు దర్శనమిచ్చి మనల్ని అబ్బురపరుస్తుంది. సాదాసీదాగా సంవత్సరాల తరబడి నిరాటంకంగా తన కళాతృష్ణను తీర్చుకుంటూ భావితరానికి జ్ఞానస్ఫూర్తిని అందిస్తున్న నరేంద్రుల రాజేంద్రప్రసాద్ (65) వివరాల్లో కెళితే...

అమ్మో ఎన్ని ముగ్గులో..

మహిళలకు ఎంతో ఇష్టమైన ముగ్గులు ఈ రాజేంద్రుడి చేతిలో కొత్తపుంతలు తొక్కాయి. సొంత సృజనతో ఆకట్టుకునే ఎన్నో ముగ్గులకు ఈయనే రూపకర్త. ఈయనకు ఈ ముగ్గుల మీద ఎందుకు ఆసక్తి కలిగిందో తెలియదుగానీ 30ఏళ్లుగా కొన్ని వందల సంఖ్యలో ముగ్గులు గీసారు. వాటికి రంగులు అద్దారు. అంతేగాకుండా వేల సంఖ్యలో ముగ్గులను సేకరించి పుస్తకాల్లో పొందుపరిచారు. కొత్తదనం కావాలంటే ఈయన గీసిన ముగ్గులు చూడాల్సిందే. ఇన్నేళ్లుగా గీసిన ముగ్గుల్ని ఆయన శ్రీమతి రత్న కట్టలుకట్టి భద్రంగా దాచింది. ఆయన గీసిన ముగ్గుల్నే వాకిట్లో అందంగా తీర్చిదిద్దేదాన్నని అవిచూసి ఇరుగుపొరుగు బాగుంది ముగ్గు అంటూ అభినందించేవారనీ తెలిపింది. నటరాజు ముగ్గు.. బ్రహ్మముడి ముగ్గు, హంసలు.. కలువలు.. చుక్కల ముగ్గులు ఇలా చెప్పుకుంటూపోతే ఈ పుస్తకాల్లో కళ్లు తిప్పుకోలేని ముగ్గులున్నాయి.

దేశవిదేశాల స్టాంపులు

దేశ, విదేశాల్లోని స్టాంపులు సేకరించి ఆల్బమ్స్‌లో నిక్షిప్తం చేశారు. బుద్ధుడు, చంద్రగుప్తమౌర్య, నిజాం ప్రభుత్వ పాలన వంటి దేశీయ స్టాంపులు, న్యూజిలాండ్, అమెరికా, పాకిస్తాన్, బహ్రెయిన్, మక్కా మసీదు ఇలా పలు దేశాల స్టాంపులు అభిరుచిగా సేకరించారు. పక్షులు, జంతువులు, మహనీయులు, చారిత్రక కట్టడాలు, సంస్కృతికి సంబంధించిన వందలాడి స్టాంపులు ఆయన దగ్గర కొలువుదీరాయి. ఎంతో ఆసక్తిగా వివిధ ప్రాంతాలకు వెళ్లినపుడు డబ్బులు వెచ్చించి ఈ స్టాంపులను సేకరించినట్లు తెలిపారు. ఆసక్తిని గొలిపే ఈ స్టాంపులు విజ్ఞానాన్ని పంచుతున్నాయి.

50ఏళ్ల ప్రస్థానంలో..

స్థానిక 19వ వార్డులో నివాసముంటున్న నరేంద్రుల రాజేంద్రప్రసాద్ సింగరేణిలో గని కార్మికుడిగా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. చిన్నప్పటి నుంచి కళల పట్ల ఆసక్తి ఉన్న రాజేంద్రప్రసాద్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే అభిరుచులు కొనసాగించారు. ఆయనకు పుస్తకాలంటే ఎంతో ప్రాణం. ఆయుర్వేదం.. ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలతో పాటు వార, మాస, పత్రికలు చదవడం, క్రమం తప్పకుండా దినపత్రికలను చదవడంపై అమితాసక్తి. ఉత్తర, దక్షిణ భారతం లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి అక్కడి రుచికరమైన వంటలను ఔపాసన పట్టారు. యోగా, కరాటేలో సాధన చేసి చాలామందికి శిక్షణ ఇచ్చారు.





చంద్రగుప్త మౌర్య

వివిధ రకాల స్టాంపులు

కష్టాల బాట.. అయినా కన్నాంబ పాట

స్ఫూర్తి

బాల్యంలో తండ్రి చనిపోవడంతో నాలుగో తరగతిలో చదువు ఆగిపోయింది. తల్లితో కలిసి కడుపు నింపుకోవడం కోసం వీధి విధి తిరుగుతూ ఇడ్లీలు అమ్ముతూ కాలం గడిచిపోయింది. దినపత్రికలు అమ్ముతూ అందులోని అక్షరాలను, బొమ్మలను చూస్తూ మురిసిపోయేది. కాలక్రమంలో కొంతజీవితం కష్టాలతోనే సాగింది. అయినా ఆమెకు అక్షరాలపై మమకారం తగ్గలేదు. ఆమెపడ్డ కష్టాలు కవితలయ్యాయి. జీవిత పాఠాలు పాటలయ్యాయి. పదేళ్లుగా సామాజిక సమస్యలపై కలం సంధిస్తున్న మోడేపల్లి కన్నాంబ కష్టాల బాట... పాట ఇది.

ఇల్లెందు సాంస్కృతికం, న్యూస్‌టుడే

ఈమెది కృష్ణా జిల్లా నెమలి గ్రామం. ఈమెకు అయిదేళ్ల వయస్సు ఉన్నప్పుడు తల్లిదండ్రులు తాటికొండ అనంతాచారి, సీత జీవనాధారం కోసం చంద్రుగొండ వచ్చారు. అప్పట్లో ఈమె తండ్రి నాటకాలు వేసేవారు. మద్యం మత్తులో తల్లిని కొట్టేవాడు. తండ్రి కోపాన్ని, తల్లి కన్నీళ్లను చూసి ఈమెకు మగాళ్లంటేనే ఒక లాంటి భయమేసేది. ఈమె నాలుగో తరగతి చదువుతున్నప్పుడు తండ్రి చనిపోయాడు. ఈమె, తల్లి, సోదరుడు బతకడం కోసం చాలా కష్టాలుపడ్డారు. తల్లి పొయ్యి దగ్గర ఇడ్లీలు చేస్తే పొద్దునపూట వీధివీధి తిరుగుతూ విక్రయించేవారు. మధ్యాహ్నం వేళ నువ్వుజీడీలు, బొంగుండలు పల్లీ ఉండలు అమ్మేవారు. తర్వాత కొంత కాలానికి బడ్డీకొట్టు పెట్టారు. దినపత్రికలు కూడా విక్రయించారు. చిన్నప్పుడు చదువుకోవాలని కోరిక ఉన్నా తీరలేదు. అయినా, గీతలు గీస్తూ బొమ్మలు వేసేవారు. బడికి వెళ్లకపోయినా అక్షరాలను పలకపై రాస్తుండేవారు. ఇప్పటికీ ఈమె రాసిన అక్షరాలు ముత్యాల్లాగా ఉంటాయంటే అతిశయోక్తి కాదు. కానీ, ఒత్తులు, పొల్లులు దగ్గర అక్షర దోషాలుంటాయి.

గాయాలే గేయాలయ్యాయి

ఈమెకు మేనమామ కొడుకుతో(మోడేపల్లి రామాచారి)తో వివాహం జరిగింది. పెళ్లైన కొంతకాలం వరకు ఆర్థిక బాధలు తప్పలేదు. భర్త దర్జీ పని చేసేవారు. ఈమె బడ్డీకొట్టు చూసుకునే వారు. సింగరేణి ఉద్యోగం రావడంతో ఇల్లెందుకు వచ్చారు. ముగ్గురు పిల్లలు, కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే బాల్యంలో పడిన కష్టాలను జ్ఞాపకం చేసుకుంటూ చాలా పాటలు రాసేవారు. బొమ్మలు వేయడానికి చాలా ఆలోచించేవారు. ఇరుగుపొరుగు చూసి పాటలు బాగున్నాయని ప్రోత్సహించారు. ఒకసారి సింగరేణి దినోత్సవం జరిగినప్పుడు ఈమె రాసిన నాటికను పిల్లలు అభినయించారు. సింగరేణి సంస్థ మీద ఈమె రాసిన పాటలను ఆలపించారు. నలుపు నలుపు బంగారు వన్నెదాన.. నీలినీలి నీలాల చమ్మదాన.. ఎంత తొలచిన తరగని ఖనిజ మేనా.. తెలంగాణలో పుట్టిన బొగ్గట్ట నువ్వేనా అనే పాటకు ప్రశంసలొచ్చాయి. సామాజిక సమస్యలపై చాలా కవితలు, పాటలు రాశారు. భర్త సహకారంతో 'అమ్మ జోలపాట' ఆడియో సీడీని రూపొందించారు. ఈమె పాటలు, కవితలు చూసిన కొంతమంది సాహితీ మిత్రులు ప్రోత్సహించారు. ప్రస్తుతం 'సస్యశ్రీ' కలం పేరుతో దినపత్రికల్లో కవితలు ప్రచురితమవుతున్నాయి.



సామాజిక సమస్యలపై ప్రజా చైతన్యం తీసుకొస్తా: కన్నాంబ

కొత్తలో నలుగురిలోకి వెళ్లడమంటే భయమేసేది. కవితలు చదవడానికి వేదికలు ఎక్కినప్పుడు కాళ్లు వణికేవి. గొంతు తడబడేది. నాకు నేనే ధైర్యం తెచ్చుకుని సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నా. 'గాయాలే గేయాలైతే, ఊపిరి, స్వేచ్ఛ కోసం, మహిళ కాహళి' కవితా సంకలనాల్లో నా కవితలు ప్రచురితమయ్యాయి. కాళోజీ జయంతి రోజున హైదరాబాద్‌లో కవిత చదవడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. ఎంపీ కల్వకుంట్ల కవితతో అందుకున్న సత్కారం సంతృప్తినిచ్చింది. సామాజిక సమస్యలపై చైతన్యం కలిగించే కవితలు, పాటలు రాసేందుకు కృషి చేస్తున్నా.



ఎంపీ కవిత నుంచి సత్కారం అందుకుంటున్న కన్నాంబ

ఆటలో ఘనాపాటి

హాట్సాఫ్

- రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడలో మౌనిక మెరుపులు
- 'పది'లోనే సీనియర్ నేషనల్స్ అర్హత సాధించిన ఘనత

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఇతర జిల్లాజట్లకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారుల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వారు, జాతీయస్థాయిలో పండిపోయిన ఉద్ధండ క్రీడాకారులు పాల్గొన్నారు. మహిళల జట్లలోనూ ఇదే వరుస కొనసాగింది. ఇంతటి హోరాహోరీ పోటీలో ఖమ్మం జట్టుకు పదోతరగతి చదువుతున్న బాలిక ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టును ఒంటిచేత్తో క్వార్టర్ ఫైనల్లో చేర్చింది. కరీంనగర్ జట్టుతో జరిగిన పోటీలో ఒక్క పాయింట్‌తో ఖమ్మం మహిళా జట్టు గెలుపొందడంలో ప్రధాన భూమిక వహించింది. ఆ బాలిక పేరు మౌనిక. ఖమ్మం సెయింట్ జోసెస్ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. జిల్లా జట్టు క్వార్టర్స్ వరకు రాణించినప్పటికీ మౌనిక ఆటతీరును గమనించిన సెలక్టర్లు ఈ బాలికను రాష్ట్రజట్టులో స్థానం కల్పించి జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు.

మౌనికది పేద కుటుంబం. తల్లి, తండ్రి రోజు వారి వేతనాలపై జీవనం సాగిస్తున్నారు. పదో తరగతి లోపే ఇప్పటికే రెండు జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన అనుభవం సొంతం చేసుకొని ఇప్పుడు ఏకంగా సీనియర్ నేషనల్స్ ఆడే అవకాశం పొందింది. పిన్న వయస్సులో సీనియర్ నేషనల్స్ ఆడుతున్న బాలికగా మౌనిక ప్రత్యేక గుర్తింపు అందుకొంది. ఆరో తరగతిలో ఉండగా బాస్కెట్‌బాల్ శిక్షకుడు పి.వి.రమణ చిన్నారి ప్రతిభాపాటవాలు గుర్తించి ఆమెకు శిక్షణ ఇచ్చారు. సెయింట్ జోసెఫ్ స్కూల్లో బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇక్కడ శిక్షణ సదుపాయాలు, శిక్షణకు తగిన సమయం ఇస్తారు. ఈ అవకాశాలను వినియోగించుకుంటూ మౌనిక ఎనిమిదో తరగతిలో ఉండగానే ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అండర్ 14 జాతీయ పోటీల్లో పాల్గొంది. ఈఏడాది దిల్లీలో జరిగిన అండర్ 17 జాతీయ పోటీల్లో పాల్గొన్న అనుభవంతోపాటు యూత్ నేషనల్స్‌లోనూ పాల్గొంది. బాస్కెట్‌బాల్ కోర్టులో అత్యంత వేగంగా స్పందించడం, బంతిని గురి తప్పకుండా బాస్కెట్‌లోకి సంధించడంలో మౌనిక నేర్పరి. ఆటలో పట్టుదల చురుకుదనం గమనించి శిక్షకుడు, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఈబాలికకు ఖమ్మం పెవిలియన్ మైదానంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వయస్సులో చాలా చిన్నదైనా ఆట, ఆటలో వేగం చూసి ఏకంగా సీనియర్ జట్టులో స్థానం కల్పించి ప్రయోగం చేశారు. వారు ఇచ్చిన అవకాశం వృథా కాలేదు. ప్రతీ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంది.

బాస్కెట్‌బాల్ సంఘం చేయూత

మౌనిక ఆర్థిక స్థితిగతులు గమనించిన జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఆమెకు అండగా నిలిచింది. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు హైదరాబాదులో శిక్షణా శిబిరం ఏర్పాటు చేయగా మౌనిక ఇప్పుడు అక్కడ ఉన్నత శిక్షణలో ఉంది. తనకు కావాల్సిన సదుపాయాలు, దుస్తులు జిల్లా బాస్కెట్‌బాల్ సంఘమే సమకూర్చి పంపింది. అతిపిన్న వయస్సులో సీనియర్ నేషనల్స్‌కు ఎంపికైన తొలి బాలిక అయినప్పటికీ ఆమెపై అపార నమ్మకంతో పంపుతున్నామని బాస్కెట్‌బాల్ సంఘం సభ్యులు చెప్పారు. అసాధారణ ప్రతిభాపాటవాలు మౌనికలో ఉన్నాయని, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు అడ్డంకులుగా ఉన్నాయని శిక్షకుడు పి.వి.రమణ చెప్పారు.



హైదరాబాదు శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న మౌనిక

ఆర్‌సెటీ.. సేవల్లో మేటి

ఆదర్శం

- 5,955 మందికి ఉపాధి కోర్సులలో శిక్షణ
- గ్రామీణ నిరుద్యోగులకు స్వయం ఉపాధి

గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం లేక నిరుద్యోగులుగా ఉన్న యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ధ్యేయంతో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం గ్రామీణ మండలం వరంగల్ క్రాస్‌రోడ్డు సమీపంలోని తరుణిహట్‌లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(ఆర్‌సెటీ)ని ఏర్పాటు చేశారు. సంస్థను ఏర్పాటు చేసిన నాటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోర్సులలో ఉచితంగా భోజనం, వసతులతో కూడిన శిక్షణ అందిస్తున్నారు. ఈ సంస్థలలో శిక్షణ తీసుకున్న అభ్యర్థులు స్వయం ఉపాధిని పొందుతున్నారు. గ్రామీణ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిస్తున్న ఆర్‌సెటీపై 'న్యూస్‌టుడే' కథనం.

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే

సంస్థ ఏర్పాటు

2006 నవంబరు 22న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్‌సెటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆర్‌సెటీ సంస్థ ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నడుస్తుంది. ప్రస్తుతం ఎస్‌బీఐ నిర్వహిస్తోంది.

★ ఎస్‌బీఐ బ్యాంకు శాఖ మేనేజర్ స్థాయి అధికారిని ఆర్‌సెటీ డైరెక్టర్‌గా నియమిస్తారు.

అందిస్తున్న కోర్సులు

టైలరింగ్, రెడీమేడ్ డ్రెస్స్ డిజైనింగ్, బ్యూటీ పార్లల్, మల్టీఫోన్ సర్వీసింగ్, కంప్యూటర్ ట్యాలీ, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్. ఇవన్నీ 30 రోజుల కోర్సులు. కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, డీటీపీ కోర్సులు ఇవి 45రోజుల కోర్సులు. అగర్‌బత్తిల మేకింగ్, డెయిరీ ఫామింగ్, వర్మీకంపోస్టు తయారీ, నర్సరీ మేనేజ్‌మెంట్, కల్టీవేషన్, గొర్రెలు, మేకలపెంపకం కోర్సులు 10రోజుల కాలవ్యవధితో శిక్షణ ఇస్తున్నారు.

★ ఈ సంస్థలో శిక్షణ తీసుకునే వారికి ఉచితంగా మేటీరియల్‌తోపాటుగా శిక్షణ పూర్తయిన తరువాత ధ్రువపత్రాలు అందజేస్తారు.

★ శిక్షణ కాలంలో ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు.

★ 12ఏళ్ల కాలంలో మొత్తం వివిధ కోర్సులలో నిరుద్యోగ యువతీ, యువకులు 5,955 మంది స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ తీసుకున్నారు. వారిలో 4,175 మంది తాము స్వయం ఉపాధి కోర్సులలో తీసుకున్న శిక్షణతో స్థిరపడ్డారు. మిగతా వారు వివిధ వృత్తులలో స్థిరపడ్డారు.

★ ఈ సంస్థలలో శిక్షణ తీసుకున్న తరువాత అవసరమైన వారికి బ్యాంకు రుణ సదుపాయం కూడా కల్పిస్తుంది.



స్వయం ఉపాధి కోర్సులల్లో శిక్షణతో ఉపాధి దొరికింది

సుజాత

మాది భద్రాచలం. 2015-16లో ఆర్‌సెటీలో బ్యూటీపార్లల్ కోర్సులో శిక్షణ తీసుకున్న తరువాత సొంతంగా ఖమ్మంలో ఓ దుకాణం ఏర్పాటు చేసుకున్నా. నెలకు సుమారు రూ. 7వేల వరకు ఆదాయం వస్తుంది. మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల వల్ల ఎంతో మేలు జరుగుతుంది.

శిక్షణ తీసుకున్న వారి వివరాలు...

ఏడాది	శిక్షణ తీసుకున్నది	స్థిరపడ్డవారు	పురుషులు	స్త్రీలు
2006-07	137	97	06	91
2007-08	279	220	32	188
2008-09	267	212	49	163
2009-10	304	237	149	88
2010-11	318	146	83	63
2011-12	334	239	66	173
2012-13	848	622	263	359
2013-14	768	584	135	449
2014-15	612	402	124	278
2015-16	785	606	255	351
2016-17	858	592	279	313
2017-18	445	218	104	114
మొత్తం	5,955	4,175	1,545	2,630



మరో నలుగురికి శిక్షణ ఇస్తున్న..

శైలజ, వరంగల్‌క్రాస్‌రోడ్డు

నేను 2013-14లో ఆర్‌సెటీలో టైలరింగ్ కోర్సులో శిక్షణ తీసుకున్నా. సొంతంగా టైలరింగ్ చేసుకోవడమే కాకుండా మరో నలుగురికి శిక్షణ ఇస్తున్నా. నెలకు సుమారు రూ. 8వేల వరకు సంపాదిస్తున్నా.

సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుంది. చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉండదు. స్వయం ఉపాధి కోర్సులకు ప్రస్తుతం ఆదరణ పెరుగుతోంది.



పద్మనాభరావు, ఆర్‌సెటీ డైరెక్టర్

విపణి.. ఉత్పత్తికి అర్థం

తరుణి

- స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం
- తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సరికొత్త ఆలోచన

ప్రభుత్వం ఇచ్చిన రుణం, అధికారుల ప్రోత్సాహంతో మహిళలు సమష్టిగా ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. అయినా మార్కెట్ సౌకర్యం లేక ఉత్పత్తుల విక్రయాలు ఆశించిన మేరకు జరుగక బాలారిష్టాల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ఉత్పత్తులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మార్కెటింగ్ సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టడంతో వారిలో నూతనోత్సాహం కన్పిస్తోంది. వినియోగదారులకు తక్కువ ధరకు వాటిని అందించేందుకు ముందుకు వస్తున్నారు.

ఖమ్మం మయూరిసెంటర్, న్యూస్‌టుడే

గ్రామాల్లోని స్వయంసహాయక సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చక్కటి అవకాశాన్ని కల్పిస్తుంది. సంఘం సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించి వారి అభిరుచి మేరకు వారిని వివిధ ఉత్పత్తి రంగాల వైపు నడిపిస్తూ స్వయం సహాయక సంఘాలను ఉత్పత్తి సంఘాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గతంలో గ్రామశ్రీ, డ్వాక్రా బజార్ వంటివి ఏర్పాటు చేసినప్పటికీ అవి అనుకున్నంత ఫలితాలను ఇవ్వలేదు. దీంతో కొత్తగా ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గ్రామాల్లో సంఘాల సభ్యులు వారు తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణం నుంచి కొంత వెచ్చించి సేకరించిన వస్తువులు, ఉత్పత్తులను నేరుగా విపణిలో వినియోగదారులకు అందించి లాభాలను గడించే విధంగా చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఇటీవల ఖమ్మం నగరంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో మహిళా స్వయం సహాయ సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారు.



రూ.2 లక్షల పెట్టుబడితో తయారీ



గుండా అనసూర్య, అభ్యుదయ సంఘం, పాండురంగాపురం

మా అభ్యుదయ స్వయం సహాయ సంఘం తరుపున రూ.5లక్షల బ్యాంకు లింకేజీ రుణం తీసుకున్నాం. వాటిలో రూ.2లక్షలను సభ్యులందరం కలిసి పాండురంగాపురంలో బెడ్‌షీట్లు, దిండుకవర్లు, కండువాల తయారి కోసం వెచ్చించాం. వీటి తయారికి అవసరమైన ముడి సరకును వరంగల్ నుంచి కొనుగోలు చేసి తీసుకువస్తాం. డీఆర్‌డీఏ నుంచి మాకు అందిస్తున్న ప్రోత్సాహంతో మా సభ్యులందరూ ఉత్సాహంగా పనిచేస్తున్నారు. రోజులో సాయంత్రం ఒక గంట మాత్రమే వీటి తయారీ కోసం సభ్యులం పనిచేస్తాం. మిగిలిన సమయం మొత్తం ఎవరి వృత్తులు వాళ్లు చేసుకుంటున్నాం.

షీల్డుల తయారీకి మంచి ఆదరణ ఉంది



మా సంఘంలో 11 మంది సభ్యులం ఉన్నాం. మేము రూ.5లక్షల రుణం తీసుకుని వాటితో షీల్డులు, జ్ఞాపికలను తయారు చేసి విక్రయాలు జరుపుతున్నాం. వీటికి వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. డీఆర్‌డీఏ వారు మా గ్రూపు సభ్యులను ప్రోత్సహిస్తూ వీటి మార్కెటింగ్ కోసం దిల్లీ, భద్రాచలం, హైదరాబాదు, తిరుపతి వంటి ప్రదేశాలకు పంపించారు. నాకు స్త్రీశక్తి అవార్డును ప్రభుత్వం అందించింది.

-ఉపేంద్రమ్మ, వీరబ్రహ్మేంద్ర సంఘం, ఎం.వెంకటాయపాలెం (ఖమ్మం గ్రామీణ)

తీసుకున్న రుణం కూడా తీర్చాం..



సాధన, స్వయంకృషి సంఘాల సభ్యులు, కొరట్లగూడెం(నేలకొండపల్లి)

మా రెండు సంఘాల్లోని 20 మంది సభ్యులం బ్యాంకు నుంచి రూ.5లక్షల రుణాన్ని తీసుకుని మయూరి పేరుతో బనియన్ల తయారీ కంపెనీని ప్రారంభించాం. నేడు ఆ రుణాన్ని తీర్చి విజయవంతంగా కంపెనీని నడుపుతున్నాం. ఇందుకు అవసరమైన ముడి సరకును తమిళనాడు నుంచి తీసుకవచ్చి బనియన్లు తయారు చేస్తున్నాం. నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తిరుగుతూ విక్రయాలు జరుపుతున్నాం. డీఆర్‌డీఏ వారు మమ్ములను ప్రోత్సహిస్తున్నారు. కరీంనగర్, హైదరాబాదు, ఔరంగాబాద్, దిల్లీ వంటి పెద్దపెద్ద నగరాల్లో కూడా విక్రయాలు జరిపాం. ఇప్పుడు నగరంలో శాశ్వతంగా విక్రయశాలలను ఏర్పాటు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉంది.

మార్కెట్ ధరకన్నా తక్కువకే పప్పులు అందిస్తున్నాం

శ్రీకృష్ణ స్వయం సహాయ సంఘం సభ్యులు, యడవల్లి (ముదిగొండ)



నేడు మార్కెట్‌లో పప్పుల ధరలు మండిపోతున్నాయి. సామాన్య ప్రజలకు అవి అందుబాటులో లేకుండా పోతున్నాయి. మా గ్రూపు సభ్యులం తీసుకున్న రుణంలో రూ. 2.50 లక్షలను వెచ్చించి మా గ్రామంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల్లో రైతుల నుంచి పప్పులను సేకరించాం. వాటిని మిల్లు పట్టించి కొంత మొత్తంలో లాభం చూసుకొని వినియోగదారులకు అందిస్తున్నాం. మార్కెట్ రేటుకు మాకు మధ్య రూ. 10 తేడా ఉంటుంది. మేము సేకరించిన వాటిలో బొబ్బరపప్పు, పెసరపప్పు, మినపప్పు, కందిపప్పు ఉన్నాయి.

మా పచ్చళ్ల రుచి దిల్లీ వరకు చేరింది




మద్దినేని పద్మ, శ్రీతులసి స్వయం సహాయక సంఘం, గోపవరం(కొణిజర్ల)

మా సంఘంలో 11 మంది సభ్యులు ఉన్నాం. మేము రూ. 4 లక్షలతో రుణం తీసుకుని పచ్చళ్ల తయారీని మొదలు పెట్టాం. డీఆర్‌డీఏ వారి సహకారం, ప్రోత్సాహంతో దేశంలోని 15 రాష్ట్రాల్లో మా పచ్చళ్లను విక్రయించాం. దిల్లీలో కూడా పచ్చళ్లు అమ్మకాలు జరిపాం.

నగరంలో మరో 20 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

మురళీధర్‌రావు, డీఆర్‌డీవో

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల నుంచి నేరుగా సేకరించిన ఉత్పత్తులను వినియోగదారులకు కొంత లాభం తీసుకొని తక్కువ ధరకు అందించేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేశాం. త్వరలోనే నగరంలో ఒక ప్రదేశాన్ని గుర్తించి మరో 20 వరకు కేంద్రాలను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు చేపడుతున్నాం.



ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డ, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!





కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

యూరియా.. ఏదయా..!

● అదనపు ఉత్పత్తులు అంటగట్టే యత్నం ● అధికారులు అప్రమత్తం అయితేనే రైతుకు అండ

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే



ఖమ్మం జిల్లాలో యూరియా కొరత పొంచి ఉంది. గత ఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలతో పత్తి నష్టపోయిన రైతులు రబీకి సిద్ధమవుతున్నారు. నాగార్జున సాగర్, మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల జలాశయాల్లో జలకళ ఉండడంతో అన్నదాతలు వాటిపై గంపెడాశలతో రబీ సేద్యానికి సమాయత్తమవుతున్నారు. డిసెంబరులో సాగర్ జలాలు విడుదల చేయడంతో కాత, పూత లేక ఏపుగా పెరిగిన పత్తి చేలను తొలగించి రైతులు ఆరుతడి పంటలైన మొక్కజొన్నను పెద్ద మొత్తంలో సాగు చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో వరి, వేరుసెనగ, కూరగాయల పంటలను సేద్యం చేస్తున్నారు. మొక్కజొన్న పంటకైతే ఎకరాకు 4 బస్తాలు, వరికి 3 బస్తాల చొప్పున యూరియా వాడుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో రైతులు పెద్దఎత్తున మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. ఈపంట ఏపుగా పెరగడానికి రైతులు ఎక్కువగా యూరియాను ఉపయోగిస్తారు.

కృత్రిమ కొరత సృష్టించేందుకు..

ప్రస్తుతం సీజన్ ప్రారంభంలోనే పేరొందిన యూరియా కంపెనీలు ప్రభుత్వం విధించిన లక్ష్యం మేరకు యూరియాను జిల్లాకు తీసుకురాకుండా కృత్రిమ కొరత సృష్టించేందుకు వ్యూహం రచిస్తున్నారని సమాచారం. నెల రోజులుగా ఆయా కంపెనీలకు చెందిన యూరియా వ్యాగన్లేవీ జిల్లాకు పెద్దగా రాకపోవడంతో కంపెనీల పరిధిలో ఖమ్మంలో ఉన్న బఫర్ యూరియా నిల్వలన్నీ నిండుకున్నాయి. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో యూరియా నిల్వలున్నప్పటికీ దాని పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు చాలా వరకు రైతులకు అందించటం లేవు. ప్రభుత్వం ఇటీవల డీబీటీ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని ఆదేశించడంతో కొన్ని సంఘాల్లో రైతులకు అందుబాటులోకి రాలేదు. కంపెనీలు భవిష్యత్తులో యూరియా కొరత సృష్టించే అవకాశాలున్నట్లు పలువురు డీలర్లు అభిప్రాయపడుతున్నారు.

కొరతకు కారణాలివీ..

వాస్తవానికి జిల్లాలో సాగయ్యే పంటలకు అవసరమయ్యే ఎరువుల వివరాలను, వాటికి ఎంత సరిపోతాయో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వానికి సీజన్‌కి ముందుగానే నివేదిస్తుంది. అందుకు సరిపడే మొత్తాన్ని జిల్లాకు కేటాయిస్తారు. యూరియాను మాత్రం ఎసెన్షియల్ కమోడిటీస్ అల్లోకేషన్(ఈసీ అల్లోకేషన్) నిత్యావసర వస్తువు కింద ఆయా కంపెనీలకు ఏజిల్లాకు ఎంత సరఫరా చేయాలో నిర్ణయించి, దిశా నిర్దేశం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ అధికారుల ఆదేశానుక్రమంగా ఆయా జిల్లాలకు తమకు నిర్దేశించిన యూరియాని సదరు కంపెనీలు తప్పని సరిగా అదే నెలలో సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే వ్యవసాయం సీజన్ బాగున్నప్పుడు కొన్ని కంపెనీలు తమ యూరియాతోపాటు ఇతర ఉత్పత్తులైన సూక్ష్మపోషక పదార్థాలు, ప్రత్యేక మిశ్రమ ఎరువులు, రైతులకు అంటగట్టేందుకు జిల్లాకు సకాలంలో యూరియా తేకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

యూరియా బస్తాను రాయితీపై రైతుకు రూ.295 ఇస్తున్నారు. దీనిపై ప్రభుత్వం రూ.800 వరకు రాయితీ భారం భరిస్తుంది. అయితే రైతులు యూరియాని పంటలకు మోతాదుకు మించి వినియోగించటం వల్ల తెగుళ్లు ఆశించటమే కాకుండా, భూసారం కూడా క్షీణిస్తోందని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దాంతో ప్రభుత్వమే రైతులకు అధికంగా యూరియా వాడకుండా వారిని చైతన్య వంతం చేసే బాధ్యతను ఆయా యూరియా కంపెనీలకు అప్పగించింది. ఇదే అవకాశంగా అందిపుచ్చుకున్న కొన్ని యూరియా కంపెనీలు ఆయా ప్రాంతాల్లో రైతు చైతన్య సదస్సులు ఏర్పాటు చేసి తాము ఉత్పత్తి చేసే సూక్ష్మపోషకాలు, మిశ్రమ ఎరువులు వాడితే లాభదాయకమని, నమ్మకం, నాణ్యత పేరుతో ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో స్వేచ్ఛావిపణిలో ప్రవేశపెట్టి అధిక ధరలతో రైతులపై భారం మోపుతున్నారు. యూరియా బస్తా రూ.295 ఉంటే దాంతో అంటగట్టే ప్యాకెట్ ధర రూ.600 వరకు ఉండడం గమనార్హం. కొన్ని సందర్భాల్లో నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై కేసులు నమోదు చేస్తే, జరిమానాలు చెల్లించి, యథావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

డిసెంబరు నుంచి ఇప్పటి వరకు యూరియా సరఫరా ఇలా...

డిసెంబరులో సరఫరా చేయాల్సిన యూరియా: **11,050 మెట్రిక్ టన్నులు**

ఇప్పటి వరకు సరఫరా చేసిన యూరియా: **9,240 మెట్రిక్ టన్నులు**

సరఫరా చేయాల్సింది: **1810 మెట్రిక్ టన్నులు**



జిల్లాలో రబీలో సాగు చేస్తున్న సాధారణ పంటల సాగు విస్తీర్ణం(హెక్టార్లలో)..

◆ వరి:	23,516
◆ మొక్కజొన్న:	9,134
◆ వేరుసెనగ:	2187
◆ పెసర:	1400
◆ మినుము:	543
◆ చెరకు:	3629
మొత్తం:	43,994

అక్రమాలకు తావుండదు: శ్రీనివాసరెడ్డి, ఏడీఏ, ఖమ్మం

జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు. కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. క్రిభ్‌కో, ఐపీఎల్, ఎన్‌ఎఫ్‌సీఎల్ కంపెనీల నుంచి యూరియా రావాల్సి ఉంది. ఈవారంలో 6వేల మెట్రిక్ టన్నులు వస్తుంది. డీఎం మార్క్‌ఫెడ్ దగ్గర 6 వేల మెట్రిక్ టన్నుల నీమ్ యూరియా బఫర్ నిల్వలు ఉన్నాయి. సాధారణ యూరియా 4,200 మెట్రిక్ టన్నులు ఉంది. డీబీటీ యంత్రాలు వచ్చిన తర్వాత ఎరువుల సరఫరాలో అక్రమాలకు ఎలాంటి తావుండదు. యూరియాతోపాటు అన్ని రకాల ఇతర ఎరువులు కూడా అవసరమైనన్ని ఉన్నాయి.

ప్రతిభ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

భద్రాచలం, న్యూస్‌టుడే: తెలంగాణలోని నాలుగు ప్రతిభా కళాశాలల్లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ షేక్ బురాన్ శనివారం ఒక ప్రటకనలో కోరారు. ఈ ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలు రాసే గిరిజన బాలబాలికలు ఇందుకు అర్హులన్నారు. 2018-19 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు వరంగల్, ఖమ్మం, హైదరాబాద్, మొయినాబాద్ ప్రతిభా జూనియర్ కళాశాలల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. ఈనెల 12లోగా అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 4న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఎంపికైన వారికి కార్పొరేట్‌కు ధీటైన విద్యాబోధన అందించి వసతి కల్పించి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఐఐటీ, నీట్, ఎంసెట్ పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రత్యేక శిక్షణలు ఉంటాయన్నారు.

అలలా పొంగిన సంగీతం

అలరించిన ఏ.ఆర్.రెహమాన్ పాటల విభావరి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'నా చెలి రోజావే.. నాలో ఉన్నావే.. నిన్నే తలిచేనే నేను..' అంటూ ఏ.ఆర్.రెహమాన్ జన్మదినం సందర్భంగా 'అమృత వర్షిణి ఈవెంట్స్ అండ్ మ్యూజిక్ ఇనిస్టిట్యూట్' ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి శ్రోతలను ఉర్రూతలూగించింది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం సమకూర్చిన పాటలతో గాయకులు, సంగీత ఉపాధ్యాయులు అలిపిరెడ్డి ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి బాలికోన్నత పాఠశాలలో చల్లని గాలుల మధ్య 'అలై పొంగే సంగీతం' పేరుతో విభావరిని నిర్వహించారు. శనివారం సాయంత్రం 7 గంటల నుంచి ప్రారంభమైన విభావరి కళాభిమానులను అలరించింది. హైదరాబాద్‌కి చెందిన సినీ ఆర్కెస్ట్రా బృందం సభ్యుడు సుమన్, అతని మిత్రులు, కొత్తగూడెంలోని పలువురు గాయకులు ఏ.ఆర్.రెహమాన్ సంగీతం సమకూర్చిన పాటలను పాడి వినిపించారు. కొత్తగూడెంలోని పుర ప్రముఖులతో పాటు, పట్టణవాసులు సంగీత విభావరికి హాజరై గాయకులు పాడుతున్న పాటలకు చేతులు, కాళ్లు ఆడిస్తూ, చిటికలు వేస్తూ సంగీతం పట్ల వారికున్న మక్కువను చాటుకున్నారు. కళాకారులను మరింత ఉత్సాహ పరిచేందుకు చప్పట్లతో అభినందించారు.



సంగీత విభావరిలో పాటలు పాడుతున్న గాయకులు

పేద గిరిజనులకు భూములు పంపిణీ చేయాలి

మానవ హక్కుల వేదిక ఉభయ జిల్లాల అధ్యక్షుడు ఆదినారాయణ



శిబిరంలో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక ఉభయ జిల్లాల అధ్యక్షుడు ఆదినారాయణ

చర్ల, న్యూస్‌టుడే: పేద గిరిజనులకు లంక భూములను పంపిణీ చేయాలని మానవ హక్కుల వేదిక ఉభయ జిల్లాల అధ్యక్షుడు దాగం ఆదినారాయణ డిమాండ్ చేశారు. మొగళ్లపల్లి లంక భూములను పంపిణీ చేయాలని కోరుతూ 95 రోజులుగా చర్లలోని అంబేడ్కర్‌సెంటర్లో గిరిజనులు చేపడుతున్న దీక్ష శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హక్కులున్నా గిరిజనులకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు లంక భూముల వ్యవహారం నిజాలు నిగ్గు తేల్చి నిజమైన పేద గిరిజనులకు భూములు పంపిణీ చేయాలని కోరారు. మత్రాని సభ్యుడు మచ్చా నర్సింహారావు, ఇర్పా శ్రీనివాసరావు, మడపా కోటేశ్వరరావు, తాటి స్వరూప, తాటి లక్ష్మీ, కోరం ప్రభాకర్, చింతా సమ్మయ్య పాల్గొన్నారు.

వీలైనంతగా ముంపును తగ్గించండి

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ముంపునకు గురయ్యే ప్రాంతాన్ని వీలైనంతగా తగ్గించాలని, సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ కోసం అనేక పోరాటాలు చేశామని ఇప్పుడు నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ పెంచి వీలైంత ముంపును తగ్గించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిర్మాణ వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకుంటున్న పువ్వాడ నాగేశ్వరరావు

క్రియాశీలక ఉద్యమాలకు మహిళలు పునాదులు వేయాలి

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: క్రియాశీలక ఉద్యమాలకు మహిళలు పునాదులు వేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా అధ్యక్షురాలు వీసం రమాదేవి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో శనివారం నిర్వహించిన సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. మహిళా చట్టాల అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మహిళలపై లైంగిక, వరకట్న వేధింపులు, భ్రూణహత్యలు, గృహహింస కేసులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అణగదొక్కబడి వెట్టిచాకిరీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కలిగేలా మహిళలు ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగమణి, పద్మజ, లావణ్య, లక్ష్మి, సుందరమ్మ, శారద, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీకుమారి

అవివాహితులకు సువర్ణావకాశం

ఆదివారాలలో అన్ని కులాల వారికి వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల వారి అవివాహితులైన యువతీ,యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం 7వ తేది ఆదివారం ఉదయం 9 గం॥ల నుంచి 5గం॥ ల వరకు ఈదిగువ చిరునామాలో సంప్రదించగలరు. డోర్ నెం:9-3-71, 3వఅంతస్తు, ఇ.ఆర్.ఆర్.కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, ఖమ్మం. ఫోన్: 8008550131. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునప్పుడు వధువు /వరుడు Bio data, ID proof (aadhar/ pan / passport /driving licence / voter id) & photo వెంట తీసుకురాగలరు లేదా మా వాట్సప్ నెం: 8008550132 పంపగలరు. నిరంతర ప్రత్యక్ష సేవలు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఉద్యమం



పోస్టు కార్డులను రాసి చూపిస్తున్న ఆదివాసీలు

భద్రాచలం, న్యూస్‌టుడే: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న ఏకైక డిమాండ్‌తో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నట్లు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు తెలిపారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లక్ష ఉత్తరాలను పంపించే ఉద్యమం చురుగ్గా సాగుతోందన్నారు. శనివారం ఆదివాసీలు పోస్టుకార్డులను రాసి తపాలలో వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను పొందుతున్న వారిని శిక్షించాలన్నారు. మన్యం చట్టాల ప్రకారం నిజమైన గిరిజనులం తామేనని వలస వచ్చిన వారికి ఎస్టీ రిజర్వేషన్లు కల్పించొద్దన్నారు. హైకోర్టు ద్వారా తుది ఉత్తర్వులు ఇప్పించి తమకు న్యాయం చేయాలని ప్రధాన న్యాయమూర్తిని కోరుతు ఉత్తరాలను రాశారు. కుంజా శ్రీను, సోయం కృష్ణ, నాగలక్ష్మి, పుష్ప, రాజశ్రీ, కంగాల భాస్కర్ పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'సువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీఫ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ **మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

maa — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

GEMINI — **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 త్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజెల్, 11-08 ప్రెడేటర్.

PIX — **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

రైతేరాజు

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

10 మెగావాట్ల సోలార్ ప్లాంటు ఏర్పాటుకు పచ్చజెండా

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణిలో 10 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటును ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు సంస్థ ఛైర్మన్ ఎన్.శ్రీధర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన సింగరేణి భవన్‌లో డైరెక్టర్లు, సింగరేణి థర్మల్ విద్యుత్తు ప్లాంటు అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ 10 మెగావాట్ల విద్యుత్తు ప్లాంటును జైపూర్‌లో ప్రస్తుతం ఏర్పాటైన థర్మల్ విద్యుత్తు కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. దీనికి సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాల్సిందిగా సూచించారు. సింగరేణి థర్మల్ విద్యుత్తు ప్లాంటు దేశంలోని అత్యుత్తమ 25 ప్లాంట్ల జాబితాలో నాలుగో స్థానంలో నిలుస్తున్నట్లు తెలిపారు. దీనికి కారణమైన అధికారులను, కార్మికులను ఆయన అభినందించారు. మరింత అత్యుత్తమ పీఎల్‌ఎఫ్‌తో దేశంలోనే ప్రథమ స్థానానికి ఎదగాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్(ఈ,ఎం) శంకర్, చీఫ్ కోఆర్డినేటర్ ఎల్.లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్, చీఫ్ ఓ,ఎం జేఎన్‌సింగ్, ఎస్‌టీపీపీ జీఎం బి.రాజేశ్, జీఎం(ఎఫ్, ఏ) నర్సింహామూర్తి, జీఎం సివిల్ వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సోలార్‌ప్లాంటు ఏర్పాటును ప్రకటిస్తున్న ఛైర్మన్ శ్రీధర్

విపత్తు నివారణపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: విపత్తు నివారణ యాజమాన్యం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, స్కౌట్స్ విద్యార్థులకు ఈ అంశంపై శిక్షణనివ్వడం వారికి స్కౌట్స్‌లో మాత్రమే కాకుండా నిత్య జీవితంలో కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సింగరేణి పీఆర్వో మహేశ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కౌట్స్ విద్యార్థులకు హైదరాబాద్‌లోని దోమలగూడలో 'విపత్తు నివారణ యాజమాన్యం' అనే అంశంపై బుధవారం నుంచి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సింగరేణి రెస్క్యూ సిబ్బంది విద్యార్థులకు శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని మహేశ్ ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి రెస్క్యూ విభాగం ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిందన్నారు. సింగరేణికే పరిమితం కాకుండా ఎక్కడ ప్రమాదం జరిగినా వెళ్లి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న రెస్క్యూ సిబ్బంది ఇచ్చే శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కమిషనర్లు జి.పరమేశ్వర్, జాన్‌శామ్యూల్, సుగుణారాజేంద్రం, అనంతలక్ష్మి, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ కేవీ రమణ పాల్గొన్నారు.



రక్షణ పరికరాలను విద్యార్థులకు పరిచయం చేస్తున్న రెస్క్యూ సిబ్బంది



ఆస్తుల రక్షణతోపాటు సమాజ సేవ చేయడం అభినందనీయం

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి సెక్యూరిటీ గార్డులు సంస్థ ఆస్తులను పరిరక్షించడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండటం అభినందనీయం అని జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) మసూద్ ముజాహిద్ అన్నారు. 34 మంది సెక్యూరిటీ గార్డులకు వారం రోజుల ట్రాఫిక్ నియంత్రణ శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా గార్డులు విరాళాలను సేకరించి బూడిదగడ్డలోని స్నేహ అనాథ వృద్ధుల శరణాలయ బాధ్యులకు నిత్యావసర వస్తువులను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ.. సెక్యూరిటీ గార్డులు సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అప్రమత్తంగా మెలగడంతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి వేణుమాధవ్, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ పి.స్వామి, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు రాజేశ్వరాచారి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన గార్డులతో అధికారులు

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

టేకులపల్లి(ఇల్లెందుపట్టణం), న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ నిర్వహించనున్న బదిలీ కార్మికుల నియామక పరీక్షలకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను కేవోసీ పరిసర ప్రాంత నిరుద్యోగులు, కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కేవోసీ పీవో వేణుగోపాల్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీ కార్మికుల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న పరిసర ప్రాంత ప్రజలకు లచ్చగూడెం పాఠశాలలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. తరగతులకు హాజరుకావాలనుకుంటున్న అభ్యర్థులు తమ పేరు, వివరాలను నమోదు చేసుకోవాలని పూర్తి వివరాలకు కేవోసీ సంక్షేమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

బొగ్గురవాణాకు లారీలు అందుబాటులో ఉండాలి

టేకులపల్లి(ఇల్లెందుపట్టణం), న్యూస్‌టుడే: కేవోసీలో ప్రతి రోజూ 14వేల టన్నుల బొగ్గురవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని కేవోసీ పీవో వేణుగోపాల్ పేర్కొన్నారు. కేవోసీ కార్యాలయంలో సింగరేణి యాజమాన్యం, రవాణా గుమాస్తాలతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న జీ-13, జీ-17 రెండురకాల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. గని పరిసరాలలో చరవాణి వినియోగం నిషేధించాలని, రక్షణ నియమాలు పాటించాలన్నారు. అనంతరం రవాణా గుమాస్తాలు జీఎస్టీ బిల్లులు చేయడంలో జాప్యమవుతుందని, దీంతో లారీలు నిలిపి వేచిచూడాల్సి వస్తుందని చెప్పారు. ఎటువంటి సమస్యలు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని పీవో గుమాస్తాలకు హామీ ఇచ్చారు. సమావేశంలో రక్షణ అధికారి ఆత్మారాం సహాని, మేనేజర్ వీ.కృష్ణయ్య, సీనియర్ అంతర్గతగని మేనేజర్ మధుసూదన్, రత్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఏరియాలోని జేకే-5 ఉపరితల గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెబొగకాసం ఆధ్వర్యంలో నాయకులు శనివారం ప్రాజెక్టు కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి గని అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటైన ద్వార సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు లింగాల జగన్నాథం, కార్యదర్శి ఎస్. రంగనాథ్ మాట్లాడుతూ... ఉత్పత్తి, ఉత్పాదకతో చరిత్ర సృష్టించిన ఉపరితల గని కార్మికులకు మౌలిక వసతులు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. క్యాంటీన్‌లో రుచికరమైన అల్పాహారంతోపాటు క్యాంటీన్ కమిటీ సూచనల మేరకు మెనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సురక్షిత త్రాగునీరు అందించి, 3 షిఫ్టుల్లో టీ అందించాలన్నారు. కార్యక్రమంలో పీ.వీ కృష్ణారావు, కుమార్‌సింగ్, పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అక్షర తోరణం అభినందనీయం: దిండిగాల

గుండాల, న్యూస్‌టుడే: ఉన్నతస్థాయికి చేరుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు విద్యార్థులు మంచి పేరు తేవాలని వక్తలు ఆకాంక్షించారు. శనివారం గుండాల గిరిజన గురుకులంలో మండలంలోని పలు పాఠశాల విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 'అడవి తల్లికి అక్షర తోరణం' సేవా సంస్థ నిర్వాహకుడు, దాత షేక్ సాధిక్ తన సొంత ఖర్చులతో అందజేసిన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు డీఎస్పీ ప్రకాశ్‌రావు చేతుల మీదుగా గురుకులానికి అందజేశారు. ఈ సందర్భంగా దిండిగాల మాట్లాడుతూ.. పేద విద్యార్థుల్లో అక్షర జ్ఞానాన్ని నింపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే తపనతో.. పాఠ్యాంశ గ్రంథాలను పాఠశాలలకు దాత సాధిక్ సమకూర్చడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇప్పటికే ఇల్లెందు, కాచనపల్లి, ముత్తాపురం, తూరుబాక, గుండాల ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలకు ఆయన పుస్తక వితరణ చేసినట్లు కొనియాడారు. దాత సాధిక్ మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో పుస్తకాలు కొనుక్కునే ఆర్థిక స్తోమత కూడా లేకపోయిందన్నారు. ఆ బాధలు నేటి పేద పిల్లలకు రావద్దనే ఉద్దేశంతో ఖర్చుకు వెనుకాడకుండా 'అక్షర తోరణం' నిర్వహిస్తున్నానన్నారు. పది ఫలితాల్లో వంద శాతం మార్కులు సాధించిన ఒక్కో విద్యార్థికి రూ.25 వేలు ప్రోత్సాహకంగా అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డీఎస్పీ ప్రకాశ్‌రావు మాట్లాడుతూ సాధిక్ వంటి సేవాశీలి కొన్ని లక్షల పుస్తకాలతో సమానమన్నారు. ఇతరుల కోసం రూపాయి ఖర్చు చేయాలంటే వెనుకాడే ఈ రోజుల్లో.. రూ.లక్షలు వెచ్చించి పుస్తకాలు వితరణగా అందజేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో గుండాల సీఐ తుమ్మ గోపి, ఎస్సై శ్రావణ్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీను, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్

అర్చకుల వేతనాల చెల్లింపుల్లో వ్యత్యాసాలు నివారించాలి

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గత ఏడాది నవంబరు నుంచి ప్రతి నెలా అర్చకులకు చెల్లిస్తున్న వేతనాల్లోని వ్యత్యాసాలను పునఃసమీక్షించి అందరికి ఒకేవిధంగా వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు గంగు భానుమూర్తి డిమాండ్‌చేశారు. శనివారం నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 654 దేవాలయాల్లో పనిచేస్తున్న 5625 మంది అర్చక సిబ్బందికి 2015 పేస్కేలు అమలు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఉత్తర్వులు జారీచేయగా, దానిని అమలు చేసే విషయంలో కొంత మంది దేవాదాయశాఖ సిబ్బంది అడ్డుపడుతున్నారన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియజేసే అవకాశం కల్పించడంలేదని ఆయన అన్నారు. గత ఏడాది డిసెంబర్ 1న కేవలం 784మందికి మాత్రమే పెంచిన పాక్షిక వేతనాలు చెల్లించారని ఆయన వెల్లడించారు. గతంలో చెల్లించిన విధంగానే దేవస్థానం నుంచే పాతవేతనాన్ని తీసుకోవాలని అధికారులు సూచించడం ద్వారా ఒకే ఉద్యోగికి రెండు పద్దుల ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారని చెప్పారు. అర్చక సిబ్బంది దీనిని వ్యతిరేకించినప్పటికి ఫలితంలేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ధార్మిక పరిషత్ ద్వారా 5625మందికి వేతనాలు ఇవ్వాలని, అవసరమైతే జీవో నెంబరు 577ను సవరించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో దేవాదాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు బేతి రంగారెడ్డి, తోట వెంకటేశ్వర్లు, డి.వీరభద్రశర్మ, నరహరి నరసింహాచార్యులు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమాలు

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఉద్యమాలను నిర్వహించాలని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ సమావేశం తీర్మానించింది. శనివారం డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.అలీ అధ్యక్షతన నిర్వహించిన సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించింది. గతంలో పలుమార్లు ధర్నాలు నిర్వహించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆందోళనలను తీవ్రతరం చేయాలని నాయకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా త్వరలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టనున్నారు. అయినప్పటికీ యాజమాన్యం ముందుకు రానిపక్షంలో ఆమరణ దీక్షకైనా వెనుకాడబోమని నాయకులు హెచ్చరించారు. ఒకే పింఛను, ఒకే ర్యాంకు, కనీస పింఛను రూ.15 వేలు చెల్లింపు. పింఛనుదారులకు కార్పొరేట్ ఉచిత వైద్యం, వీఆర్ఎస్, డిస్మిస్ కార్మికులకు కంపెనీలో ఉచిత వైద్యం తదితర డిమాండ్ల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ కార్మికులు మృతి చెందినప్పుడు దహన సంస్కారాల కింద రూ.20 వేలు చెల్లించాలని, పింఛనుపై డీఏను పెంచాలని, 1998 ప్రకారంగా మూడేళ్లకోసారి బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశం నిర్వహించి కనీసంగా 5 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు అంజన ఆనందం, సలహాదారు పాండురంగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింహారావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజమౌళి, ఉపాధ్యక్షులు చింతా దుర్గారావు, జానకిరావు, నవాబ్, వీరన్న, భీముడు, ప్రభాకర్, ఆనందరావు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవంపై సమీక్ష

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: కొత్తగూడెం ప్రకాశం మైదానంలో కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.శ్రీధర్ పాల్గొననున్నట్లు డీజీఎం పర్సనల్ బి.ఆర్.దీక్షితులు తెలిపారు. శనివారం పాఠశాలల ఉపాధ్యాయులతో స్థానిక కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించాలరు. విద్యార్థులకు ముందుగానే తర్ఫీదునిచ్చి సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.రమేశ్, బేతిరాజు, లక్ష్మీనారాయణ, వరప్రసాద్‌రావు, పోస్‌నెట్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిరావాలి

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు చెల్లించాల్సిన పెన్షన్ చెల్లించాలని, సీఎంపీఎఫ్ చీటీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు రేపు సోమవారం ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి ఎం. సారయ్య పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .ప్రతి సంవత్సరం సీఎంపీఎఫ్‌కు కార్మికుల వేతనాల నుంచి చెల్లించే వివరాలు, ఏ నెల ఎంత రికవరీ చేశారో తెలిపే పత్రాలను అందించకపోవడం కార్మికవర్గం గందరగోళం చెందుతున్నారన్నారు. సింగరేణిలోని అన్నిరకాల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జాతీయ నృత్యపోటీల్లో హాసినికి ప్రథమస్థానం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన గుళ్లపల్లి హాసిని గత మూడు రోజులుగా ఉత్తరప్రదేశ్‌లోని మధురలో నిర్వహిస్తున్న భరతనాట్య పోటీల్లో ప్రథమ బహుమతి సాధించింది. క్రిష్ణరంగ్ మహోత్సవ్-2018 పేరిట మోహన్స్ అభినయ సంస్కృతిక్ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. హాసిని నగరశివారు కేంద్రీయ విద్యాలయంలో 4వ తరగతి చదువుతోందని తల్లిదండ్రులు ప్రగతి, అరవింద్‌లు తెలిపారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ ఢిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివరావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

ఐదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, ఐదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

135 టన్నుల బరువు.. 65 మీటర్ల ఎత్తులో.. 67 రోజుల్లో..

రికార్డు స్థాయిలో బీటీపీఎస్‌లో బ్రాయిలర్ ఏర్పాటు



ఏర్పాటుకు సిద్ధంగా ఉన్న యూనిట్‌I డ్రమ్, (అంతరచిత్రంలో) బాయిలర్‌లో బిగింపు

పీవీకాలనీ, మణుగూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో శనివారం బాయిలర్ డ్రమ్మును జెన్‌కో, బీహెచ్‌ఈఎల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది 270 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంతో శరవేగంగా పనులు కొనసాగుతున్న విద్యుత్తు కేంద్రం మొదటి దశ నిర్మాణంలో కీలకమైన 65 మీటర్ల ఎత్తులో 135 టన్నుల బరువైన బాయిలర్ డ్రమ్మును ఏర్పాటు చేయడం విశేషం. తొలుత జెన్‌కో కార్య నిర్వాహక డైరెక్టర్ రాధాకృష్ణ, సీఈ బాల రాజు పూజలు చేశారు. ఈ పని వేగంలో బీటీపీఎస్ రికార్డును నెలకొల్పడం మరో విశేషం. భారీ ప్లాంట్లలో ఈ తరహా డ్రమ్మును ఏర్పాటు చేయాలంటే కనీసం 90 రోజులు పడుతుంది. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని ఓ విద్యుత్తు కేంద్రంలో 84 రోజుల వ్యవధిలో ఈ పనిని పూర్తిచేశారు. తాజాగా మణుగూరు బీటీపీఎస్‌లో కేవలం 64 రోజుల్లోనే బాయిలర్ డ్రమ్మును ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ అధికారులు తమ నైపుణ్యాన్ని, సత్తాను చాటుకున్నారు. అధికార సిబ్బందిని జెన్‌కో, బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారులు అభినందించారు. అధికారులు రక్షణ చర్యలు చేపడుతూ నిర్దేశించుకున్న సమయానికి ప్లాంట్ నిర్మాణం పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఈడీ రాధాకృష్ణ సూచించారు. కార్మికుల రక్షణకు గుత్తేదారులు, అధికారులు పాటుపడాలన్నారు. నాణ్యతలోపం జరుగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. స్థానిక అధికారుల కృషి వల్లనే బాయిలర్ నిర్మాణం ముందుగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భెల్ మేనేజర్ అగర్వాల్, ఎస్‌ఈలు నాగేశ్వరరావు, వీరేశం, మహేందర్, ఏడీఈ రవీందర్‌రెడ్డి, ఈఈ రవీందర్, డీఈలు శ్రావణ్, కిషన్, మంగిలాల్, విజయ్‌కుమార్, నరేశ్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



బాయిలర్ డ్రమ్ వద్ద పూజలు నిర్వహిస్తున్న బెల్, జెన్కో అధికారులు

నేడు భద్రాచలానికి అహోబిల జీయర్ స్వామి రాక

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: నేడు భద్రాచలానికి అహోబిల రామానుజ జీయర్‌స్వామి రానున్నట్లు జీయర్ మఠం నిర్వాహకులు వెంకటాచార్య తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ 8 గంటలకు జీయర్ మఠంలో ఆయన చేతులమీదుగా తీర్థ గోష్ఠి ఉంటుందని, సాయంత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలోని చిత్రకూట మండపంలో జరిగే రాపత్తు సేవలో పాల్గొంటారని తెలిపారు. రాత్రి 8 గంటలకు మంగళాశాసనాలు, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

రేపు భద్రాచలంలో ప్రజావాణి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 8న భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై వినతిపత్రాలను అందించేవారు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో అందజేయాలని సూచించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కనకయ్య

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజనులు, దళితులు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రానున్న కాలంలో ప్రజలను సమీకరించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు సీపీఎం నూతన జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. శనివారం కొత్తగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. . జిల్లా సమగ్ర, సామాజిక అభివృద్ధిలో పాలక పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. తెరాస ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక ఎస్టీ జనాభా ఉన్న జిల్లాను అభివృద్ధి చేయడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టాల్సిన ఉద్యమాలపై ఈ నెల 3, 4 తేదీల్లో భద్రాచలంలో పార్టీ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సభలో చేసిన తీర్మానాలను వివరించారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు, సాగుదారులపై అటవీ శాఖాధికారులు, పోలీసుల నిర్బంధాలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధి, దళితులకు మూడెకకరాల భూమి, శ్మశానవాటికల నిర్మాణాలు, ఎంబీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని తీర్మానించినట్లు వెల్లడించారు. వీటితో పాటు జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చేసేందుకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని, గ్రామీణ ఉపాధి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మేట్లకు రూ.3 నుంచి రూ.6 ఇవ్వాలనే అంశాలతో పాటు ముఖ్యమైన 20 డిమాండ్ల సాధనకు తీర్మానం చేసినట్లు వివరించారు. సమావేశంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు రవికుమార్, గుగులోతు ధర్మా, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా సదరం శిబిరం

వేల సంఖ్యలో వచ్చిన దివ్యాంగులకు కనీస ఏర్పాట్లు కరవు



వివరాలు నమోదు చేసుకునేందుకు కిక్కిరిసిన దివ్యాంగులు

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: కొత్తగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన సదరం క్యాంపు దివ్యాంగులకు కన్నీళ్లు తెప్పించింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు, బధిరులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వేల సంఖ్యలో దివ్యాంగులు క్యాంపునకు తరలి రావడంతో వారిని నిలువరించడం ఎవరితరం కాలేదు. అధికారుల ప్రణాళిక లోపం కొట్టొచ్చినట్లు కనిపించింది. వచ్చిన వారికి మంచినీరు కూడా ఏర్పాటు చేయలేదు. బధిరులను, అవయవాలు చచ్చుబడిపోయిన వారిని, వికలాంగులను ఎత్తుకొని వచ్చిన వారు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కూర్చోపెట్టడానికి కనీసం కుర్చీలు కూడా లేక గంటల తరబడి వారిని ఎత్తుకొని క్యూలో నిలబడాల్సి వచ్చింది. ఖాళీ దరఖాస్తు తీసుకోవడం కోసం గంటలకొద్దీ నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించే గదుల చిన్నవి కావడంతో రోగులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. తోపులాట చోటు చేసుకొని దివ్యాంగులు వారిలో వారే గొడవలు పడ్డారు. మరోపక్క కొత్తగూడెం ఏరియా ఆస్పత్రి మార్గం వాహనాలతో నిండిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకుండా అనాలోచితంగా వ్యవహరించడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సదరం క్యాంపు వద్ద దివ్యాంగులు పడిగాపులు కాయాల్సి వచ్చిందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జనం రద్దీ ఎక్కువ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. మొత్తం 2 వేల మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు.

అధికంగా రావడానికి కారణాలివి..

మూడు నెలల తర్వాత సదరం క్యాంపు నిర్వహించడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి దివ్యాంగులతో పాటు సహాయకులు సుమారు 5 వేల మంది ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలివచ్చారు. దీంతో అధికారులు చేసిన ఏర్పాట్లు హాజరైన దివ్యాంగుల సంఖ్యకు పొంతన లేకుండా పోయింది. ఈ సమస్య రావడానికి ప్రధాన కారణం మండలాల్లోని ఐకేపీ అధికారులదే అని తెలుస్తోంది. రెండు సార్లు సదరం క్యాంపునకు హాజరై అనర్హుడిగా ఉన్న వ్యక్తికి తిరిగి ఐకేపీ కార్యాలయంలో టోకెన్ ఇవ్వవద్దని జిల్లా అధికారుల నుంచి ఇప్పటికే ఆదేశాలున్నాయి. అయినా ఇష్టానుసారంగా టోకెన్లు అందజేయడం సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తీసుకున్న ధ్రువీకరణ పత్రం చెల్లదు నూతనంగా తీసుకోవాలనే నిబంధనతో దివ్యాంగులు హాజరైనట్లు తెలుస్తోంది. ఒరిజనల్ ధ్రువీకరణ పత్రం రాకపోవడంతో మరోసారి వచ్చినవారు, ధ్రువీకరణ పత్రంలో తప్పులు ఉన్నాయని హాజరైనవారు అధికంగా ఉన్నారు. ఎట్టకేలకు రాత్రి 8 గంటల వరకు దివ్యాంగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ కె.ఎం. రూబీ జాక్సన్, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ మాలతీక్రిస్టీనా, డాక్టర్ కె. రామ్మూర్తి, ఫిజియోథెరపిస్టులు రవి కుమార్, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, జ్యోతి, స్వాతి, డీఆర్‌డీవో నుంచి దుర్గయ్య, జహరీ, శేఖర్, ఓంప్రసాద్, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.



సదరం శిబిరం వద్ద దివ్యాంగులు, వారి సహాయకుల పడిగాపులు

ఇల్లెందు

కూరగాయల ధరలు(కి. రూ)

ఇల్లెందు పట్టణం: టమాటా - 10, దోసకాయ - 20, వంకాయ - 30, క్యారెట్ - 60, గోబి పువ్వు(1) - 20, బెండకాయ - 40, చిక్కుడుకాయ - 40, దొండకాయ - 30, సొరకాయలు(1) - 20, బీరకాయ - 50, గోరుచిక్కుడు - 40, కాకరకాయ - 40, క్యాబేజీ - 40, ఆలుగడ్డ - 20, బీట్‌రూట్ - 60, పచ్చిమిరప - 40, కొత్తిమీర - 20, పుదీనా - 50. (నిన్నటివి)

కస్తూర్బా విద్యాలయంలో రాష్ట్ర బృందం తనిఖీ

కామేపల్లి, న్యూస్‌టుడే: కామేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు శనివారం తనిఖీ చేశారు. విద్యాలయంలో విద్యార్థుల విద్య సామర్థ్యంకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థినీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యలో రాణించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రాష్ట్ర పరిశీలకులు వెంకటప్పయ్య, ఎంఈవో ప్రసాదరావు, పరిశీలకుడు అప్పారావు, ప్రత్యేకాధికారిణి సీహెచ్. స్వాతి పాల్గొన్నారు.

వేధిస్తున్న వైద్యుల కొరత

☛ పల్లెల్లో అందని పశువైద్యం

పశు వైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్ల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పశువులకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు వైద్యశాలల్లోనూ ఒక్క వెటర్నరీ అసిస్టెంట్ లేకపోవడం విచారకరం. ఇదీ మండలంలోని పశు వైద్యశాలల తీరు.

– ఇల్లెందు, న్యూస్‌టుడే



మండలంలో సత్యనారాయణపురం ప్రాథమిక పశు వైద్య కేంద్రంతోపాటు కొమరారం, చల్లసముద్రం వైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్లు (కాంపోండర్) పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నారు. ఈ వైద్యశాలకు నిత్యం 50కి పైగా పశువులు వైద్యం కోసం తీసుకొస్తున్నారు. ఈ వైద్యశాలల్లో రోజూ 50 నుంచి 100 లోపు పశువులు నమోదవుతున్నాయి. మండలంలో సుమారు 10వేల గేదెలు, 12,300ఆవులు, మేకలు, గొర్రెలు 30వేల వరకు ఉన్నాయి. వీటితోపాటు కుక్కలు, కోళ్ల వంటి పశువులకు వైద్య సేవలు అవసరం ఉంది. ఈ పశువులకు వైద్యం అందించేందుకుగాను మండలంలోని సత్యనారాయణపురం, కొమరారం, చల్లసముద్రం, హనుమంతులపాడు ప్రాంతాల్లో పశు వైద్యశాలలున్నాయి. సత్యనారాయణపురం వైద్యశాలలో ఏడీ స్థాయి వైద్యుడు పని చేస్తున్నారు. కానీ, వెటర్నరీ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. మరో కార్యాలయ ఉద్యోగి మాత్రమే ఉన్నారు. కొమరారం, చల్లసముద్రం పశు వైద్యశాలల్లోనూ వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.


సత్యనారాయణపురం పశు వైద్యశాల

పెరుగుతున్న ఒత్తిడి

పశువులకు వైద్య సేవలందించడంలో వైద్యులపై పని ఒత్తిడి పెరుగుతుంది. ప్రస్తుతం మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుంది. ఈ టీకాలు వేసే కార్యక్రమానికి కూడా వెటర్నరీ అసిస్టెంట్లు లేకపోవడంతో వైద్యులే అన్ని పనులు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరముంది.

ఉన్నతాధికారులకు నివేదించాం: నరేందర్‌జైన్, సహాయ సంచాలకులు

పశు వైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ ఖాళీ కావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పశువులకు వైద్య సేవలందించేందుకు అవస్థలు పడుతున్నాం. ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరగా ఈ పోస్టులు భర్తీ చేయాలి.

సమసమాజ స్థాపనకు ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పీవైఎల్ జిల్లా కార్యదర్శి సక్రు

బయ్యారం, న్యూస్‌టుడే: సమసమాజ స్థాపనకు అంతరాలులేని సమాజ నిర్మాణం కోసం యువత ఉద్యమించాలని పీవైఎల్ జిల్లాకార్యదర్శి జి.సక్రు పేర్కొన్నారు. మండలంలోని సత్యనారాయణపురంలో పీవైఎల్ మహబూబాబాద్ డివిజన్ మహాసభలు శనివారం ఏర్పాటయ్యాయి. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాశ్చాత్య విషసంస్కృతిని పెంచిపోషిస్తున్నాయని విమర్శించారు. యువతను పక్కదారి పట్టించే విదేశాల సంస్కృతిని దిగుమతి చేసుకుంటూ యువతను మత్తులో తూలేలా చేస్తున్నాయని ఆరోపించారు. విప్లవ కిరణాలు భగత్‌సింగ్, రాజగురు, సుకదేవ్‌ల త్యాగాలను పునికిపుచ్చుకొని సమసమాజం కోసం ఉద్యమించాలని పేర్కొన్నారు. అనంతరం పీవైఎల్ డివిజన్ నూతనకమిటీని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎల్లా వాసు, ఉపాధ్యక్షులు బి.ప్రభాకర్, శ్రీను, ప్రధానకార్యదర్శి గణేశ్, సహాయ కార్యదర్శి భద్రయ్య, యాకూబ్‌పాషా, కోశాధికారిగా రంగయ్య ఎన్నికయ్యారు.

సీపీఎం మండల కార్యదర్శిగా ఎం.గిరిప్రసాద్

గార్ల, న్యూస్‌టుడే: సీపీఎం మండల కార్యదర్శిగా మేదరమెట్ల గిరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని బుద్దారానికి చెందిన గిరిప్రసాద్ విద్యార్థిదశ నుంచే ఎస్ఎఫ్ఐలో క్రియాశీలక పాత్ర పోషించారు. బుద్దారం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారు. సీఐటీయూ మండల కార్యదర్శిగా, ప్రస్తుతం మండల కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అభివృద్ధి కోసం అవిరామ కృషి చేస్తానని తెలిపారు. తనను మండల కార్యదర్శిగా ఎంపిక చేసిన పార్టీ నాయకత్వానికి తన కృతజ్ఞతలను తెలిపారు. పూర్వం మండల కార్యదర్శిగా విధులు నిర్వహించిన కందునూరి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

పోరాటాలు దశలవారీగా కొనసాగిస్తాం

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేంత వరకు ఆదివాసీ సంఘాల ఐక్యకార్యచరణ సమితి ఆధ్వర్యంలో పోరాటాలు దశలవారీగా కొనసాగిస్తామని జిల్లా కన్వీనర్ పెండకట్ల యాకయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సుభాశ్‌నగర్‌లో శనివారం ఏర్పాటైన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లంబాడీ తెగలకు మన్యం ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు జారీచేయడంతో ఆదివాసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎస్టీ రిజర్వేషన్‌లో ఆదివాసీ సమాజం అన్యాయానికి గురికావడంతోపాటు మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బంజారాలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు నిలిపివేయాలని కోరుతూ అధికారులపై న్యాయపోరాటం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కిరణ్‌కుమార్, ప్రదీప్, నారాయణ, రామచంద్రు, ఉపేందర్ బోస్ పాల్గొన్నారు.

నేడు చెక్కులు అందజేత

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఆదివారం అందిస్తామని తహసీల్దార్ టి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మండలం, పట్టణ పరిధిలో మొత్తం 71చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇతర ప్రజాప్రతినిధులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలి

శేరిపురం(గార్ల), న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని శేరిపురం సర్పంచి గుగులోత్ కిషన్ కోరారు. తల్లిదండ్రులు వ్యయ, ప్రయాసల భారిన పడకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శేరిపురం, మర్రిగూడెం జీపీఎస్ పాఠశాలలో శనివారం సర్పంచి విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాళోత్ రాములు, ఉపాధ్యాయులు నారాయణ, రాంబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ భూక్యా లలిత పాల్గొన్నారు.

నూతనకమిటీ ఎన్నిక

బయ్యారం, న్యూస్‌టుడే: టీఎస్‌టీటీఎఫ్ మండల నూతనకమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో కుటుంబరావు, రాంబాబు అధ్యక్షతన సంఘం సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా నూతనకమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షులుగా బి.బిచ్చా, ప్రధానకార్యదర్శి బి.భాస్కర్, ఉపాధ్యక్షులు భద్రు, రాజు, శంకర్, వినోద, రవీందర్, రవి, అసోషియేషన్ అధ్యక్షులుగా కె.మంగీలాల్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎల్.మోహన్, సహాయకార్యదర్శిగా బి.బాలాజీ, కోశాధికారిగా బి.వెంకన్న, కార్యదర్శులుగా బాలాజీ, బాలు, మురళి, రాజు, రాందాస్, జిల్లాకార్యదర్శిగా బాబు, మంగీలాల్, భావ్‌సింగ్, ప్రచారకార్యదర్శిగా శ్రీను, రమేశ్ ఎంపికయ్యారు.

మిషన్ భగీరథతో ఇంటింటా తాగునీరు

కామేపల్లి, న్యూస్‌టుడే: మిషన్ భగీరథతో ఇంటింటా తాగునీరు సరఫరా కానుందని ఎంపీపీ సరిరాం నాయక్, జడ్పీటీసీ సభ్యుడు మల్లిబాబు యాదవ్ అన్నారు. శనివారం మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ.24 లక్షల వ్యయంతో కొమ్మినేపల్లి పంచాయతీ రావిగూడెం, బండిపాడు, రుక్కితండాలో నిర్మించనున్న మూడు ట్యాంకుల నిర్మాణం పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో దశాబ్దాల కాలంగా ఉన్న తాగునీటి ఇబ్బందులు తీరనున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి బాణోత్ కస్తూరిబాయి, ఎంపీటీసీ సభ్యుడు ధని యాకుల హనుమంతరావు, ఏఈఈ ఎస్. వెంకటేశ్వర్లు, తెరాస నాయకులు బి. నరసింహానాయక్, బి. ఉపేందర్, ఎస్. పుల్లయ్య పాల్గొన్నారు.


రావిగూడెంలో ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

టీ-మాస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గార్ల, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం లక్ష్యంగా టీ-మాస్‌ను మహోద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. స్థానిక మంగపతిరావు భవనంలో శనివారం గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వేలను నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు. టీ-మాస్‌ను ప్రజలు ఆదరించి ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

మత్స్య సొసైటీ సభ్యులను తొలగించాలి

మర్రిగూడెం(గార్ల), న్యూస్‌టుడే: మత్స్య సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సభ్యులను తొలగించాలని మర్రిగూడెం తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ శనివారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. మర్రిగూడెం పరిధిలోని బోడాయకుంట, శేషాయకుంట, రాయనకుంట పరిధిలో కనీసం ఈతరాని వ్యక్తులు సభ్యులుగా ఉన్నారని ఆరోపించారు. అధికారులు సైతం నిబంధనలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి విచారణ జరిపించి వారిని సొసైటీ సభ్యులుగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఇల్లెందు

సినిమాలు
లలిత్ కళామందిర్: 10
కళాంజలి:
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి
సీతారామ: ఒక్క క్షణం

'సంస్కృతీ, సంప్రదాయాలకు పోలీసులు అడ్డుకాదు'

ఇల్లెందుపట్టణం, న్యూస్‌టుడే: సాంస్కృతీ, సంప్రదాయాలకు పోలీసులు అడ్డంకి కాదని ఇల్లెందు సీఐ సారంగపాణి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా గంగిరెద్దుల ఆట ఆడించడం హిందూ సంస్కృతిలో భాగమని ఈమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల నుంచి ఎటువంటి ఆటంకం ఉండదని, వారికి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. పోలీసులు రహదారిపైన చౌరస్తాల మధ్య భిక్షాటన చేస్తూ శాంతిభద్రతలకు ఆటంకం కల్గించే వారిపై మాత్రమే చర్యలు తీసుకుంటామని అన్నారు.

కర్షకులపై కనికరం ఏదీ?

ఇల్లెందు మున్సిపాలిటీకి రైతు బజార్లు కరవు ❑ ఇబ్బందులు పడుతున్న రైతులు

ఇల్లెందు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా పంట పండించే రైతన్నల బతుకు మారడంలేదు. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటలు అమ్మబోతే గిట్టుబాటు ధర దక్కట్లేదు. కూరగాయలు పండించి దుకాణాల వద్దకు వచ్చి అమ్మబోతే రూ. 2 వచ్చే ఆకుకూరలకు 50పైసలు, కిలో రూ.40కు వచ్చే కూరగాయలు రూ.20కు ధరకడుతున్నారు. కష్టానికి తగ్గ ఫలితం దక్కట్లేదని తానే అమ్ముకుందామని వస్తే నిబంధనలు మార్కెట్లోకి రానివ్వవు. పోనీలే అని మార్కెట్‌కు కొంచెం దూరంలో అమ్ముకుంటుంబే రోడ్డు మీద అమ్మకాలేంటి ట్రాఫిక్ అంతరాయం అంటూ బెదిరింపులు. కాయగూరల కర్షకుల శ్రమకు దక్కే గౌరవం ఇదేనా..? కామేపల్లి మండలంలోని జోగ్గూడెం, కారేపల్లి మండలంలోని భాగ్యనగర్‌తండా, సూర్యతండా, ఇల్లెందు మండలంలోని అమర్‌సింగ్ తండా, రేపల్లెవాడ సత్యనారాయణపురం, టేకులపల్లి మండలాల్లో పండించిన కూరగాయలను రైతులు గత పదేళ్ల నుంచి ఇల్లెందులో రోడ్డుపక్కనే అమ్ముకుంటున్నారు.

★ ఇల్లెందు మున్సిపాలిటీలో రైతుబజార్లు ఎప్పుడు?

కాయగూరల కర్షకుల కష్టాలపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడల్లా రైతుబజార్లు ఏర్పాటు చేస్తామంటూ అధికారులు ప్రకటనలు చేస్తారు. 2017 ఏప్రిల్‌లో ఇల్లెందులో రైతుబజారు ఏర్పాటు చేస్తామని ఉద్యానశాఖ అధికారులు వివరాలను వెల్లడించారు. ఇంతవరకూ రైతుబజార్ల ఏర్పాటుకు కార్యాచరణ ఆ ఊసేలేదు. ఇల్లెందు పట్టణం, మండలం జనాభా సుమారుగా 90వేల జనాభా కలిగివుంది. ఇల్లెందు డివిజన్‌లోని మండలాల్లో వందల ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఇల్లెందులో రైతుబజార్లు లేకపోవటంతో కొంతమంది రైతులు దూరమైనా ఖమ్మం, కొత్తగూడెం రైతుబజార్లకు తరలుతున్నారు. ఇల్లెందు మున్సిపాలిటీలో రైతుబజార్లు ఏర్పాటుకు పాలకులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి.



రొడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న మహిళా రైతులు

కలెక్టర్, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకువెళ్లినా.. సెర్పుల రాంబాబు



రైతుబజార్లు ఏర్పాటు చేయాలని ఎంఎల్‌ఏ, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రాలు ఇచ్చాం. కలెక్టర్‌కు, ఐటీడీఏ పీవోకు వినతులు అందించినా. .ఎవ్వరూ పట్టించుకన్నవారే లేరు. మాది కామేపల్లి మండలం జోగ్గూడెం. 6ఏళ్ల నుంచి మేము పండించిన కూరగాయలు రోడ్డుపక్కనే అమ్ముకుంటున్నాం.

మా రైతులు ఖమ్మం వెళ్తున్నారు.. తేజావత్ సక్రాం



కొమరారం, పోలారం ప్రాంతాల్లోని వందల ఎకరాల్లో మా రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఇల్లెందులో రైతుబజార్లు లేకపోవటంతో ఖమ్మం వెళ్తున్నారు. మాది పోలారం దగ్గర చిన్నతండాలో 15కుటుంబాలు కూరగాయల సాగుమీదే బతుకుతున్నాం.

బిక్కు బిక్కుమంటూ అమ్ముకోవాల్సి వస్తుంది.. బాణోత్ లక్ష్మీ



సీజన్ బట్టి కూరగాయలు సాగు చేస్తాం. బుడంకాయలు, బెండ, వంకాయ, గోరుచిక్కుడు సాగు చేస్తాం. రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బందని కాంటాను పోలీసులు తీసుకెళ్లారు. మార్కెట్ పక్కన అమ్ముతుంటే అక్కడివారు ఊరుకోవడంలేదు.

పాఠశాలలను మూసివేసే ఆలోచనను విరమించుకోవాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎన్. ఆజాద్ అన్నారు. శనివారం ముచ్చర్ల-జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో పీడీఎస్‌యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ పాఠశాలలో సరైన సదుపాయాలు కల్పించకుండానే విద్యార్థులు రావడం లేదనే కారణం చూపిస్తూ మూసివేత దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఆరోపించాడు. పాఠశాలల మూసివేతను పీడీఎస్‌యూ తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మహి, మండల అధ్యక్షుడు బత్తుల అశోక్, నాయకులు రిషి, గౌతమ్, హరీశ్, రాజ్ కుమార్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా మహేశ్

ఇల్లెందుపట్టణం: యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా సాంబ మహేశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం పట్టణ అధ్యక్షుడు ఎస్కే జానీ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ నియామకపత్రాలు అందించినట్లు తెలిపారు. అనంతరం సాంబ మహేశ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ, యువకాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తున్న తనను పట్టణ అధ్యక్షుడిగా నియమించినందకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలి

బయ్యారం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళాదినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, సహాయకార్యదర్శి రమాదేవి పేర్కొన్నారు. బయ్యారం జిల్లాపరిషత్ బాలికోన్నతపాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా మహిళలు సమాజం మార్పుకోసం కృషిచేయాలని కోరారు. ఉపాధ్యాయిరాలుగా పనిచేసిన సావిత్రిబాయి ఎంతోమందికి విద్యనందించారన్నారు. కార్యక్రమంలో లింగానాయక్, రవీందర్, కిషన్‌నాయక్, సుధారాణి, మంగయ్య, గీత, సాధ్వీమణి పాల్గొన్నారు.

పెంకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బయ్యారం, న్యూస్‌టుడే: పెంకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇఫ్టూ అనుబంధ పెంకు కార్మికసంఘం ఆధ్వర్యంలో శనివారం బయ్యారంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జాతీయనాయకులు ముక్తార్‌పాష, ఏసు మాట్లాడుతూ మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని పెంకుకార్మికులకు సంబంధించిన ఒప్పందాలను పెంకుపరిశ్రమ యజమాన్యాలు అమలుచేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిఉన్న ఉగాది, మేడే మస్టర్లను యజమానులు చెల్లించడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో రాసుద్దీన్, రమేష్, రాంసింగ్, మదార్, నాగేశ్వరావు, రాంబాబు, ముత్తమ్మ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల బైండోవర్

టేకులపల్లి(ఇల్లెందుపట్టణం), న్యూస్‌టుడే: టేకులపల్లిలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్న ఇద్దరిని అబ్కారీశాఖ శనివారం తహసీల్దార్ అంజంకుమార్ ఎదుట బైండోవర్ చేశారు. అబ్కారీ ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ మండలంలో రాజూతండకు చెందిన బాణోత్ రవి, బొమ్మనపల్లికి చెందిన గుగులోత్ లక్ష్మిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ప్రతిభా విద్యార్థికి అభినందన

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జనవరి 8, 9 తేదీల్లో హైదరాబాద్ జీఎంసీ అథ్లెటిక్స్ మైదానంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయిన విద్యార్థి శ్రీరాముల ఛత్రపతినాథ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో 200 మీటర్ల పరుగులో ప్రతిభను చాటాలని వారు ఆకాంక్షించారు. సీనియర్ శిక్షకుడు ఆనంద్, స్వర్ణభారతి పాఠశాల కరస్పాండెంట్ శైలజ, శిక్షకులు అమిత్, వేణు విద్యార్థిని అభినందించారు.

సత్వర న్యాయం కోసమే అదనపు న్యాయస్థానం

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు సత్వర న్యాయం చేకుర్చేందుకే ఇల్లెందులో అదనపు న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయమూర్తి ఎం. లక్ష్మణ్ అన్నారు. మండలంలోని 24 ఏరియాలో సింగరేణి డిస్పెన్సరీ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి కోర్టును ఆయన శనివారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం న్యాయస్థాన పరిసరాలను ఆయన పరిశీలించి ఇల్లెందు న్యాయమూర్తి శ్రీనివాస్‌రావు నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆవరణలో ఏర్పాటైన సభలో న్యాయమూర్తి మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న సంబధిత కేసుల్లో త్వరగా పురోగతి, కేసులు పెండింగ్‌లో లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కోర్టును ప్రారంభించినట్లు తెలియజేశారు. త్వరలో ఇల్లెందు న్యాయస్థానానికి నూతన భవనం నిర్మించి రెండు న్యాయస్థానాలను ఒకే దగ్గర ఉండే విధంగా చూస్తామన్నారు. న్యాయ వ్యవస్థను పటిష్టపర్చేందుకు అన్నిరకాల చర్యలు చేపడతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, జీఎం కె. లక్ష్మీనారాయణ, డీఎస్పీ ప్రకాశ్‌రావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్

కేసునమోదు

బయ్యారం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీలో అందించిన గొర్రెలను అక్రమంగా తరలిస్తున్న ఘనటపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసునమోదైంది. ప్రభుత్వం యాదవులకు సబ్సీడీలో అందించిన గొర్రెలను అమ్మకానికి తరలిస్తుండగా బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. ఉప్పలపాడుకి చెందిన కె.ఉప్పలయ్య, సీహెచ్ లింగయ్యలు 64గొర్రెలను అమ్మకానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గొర్రెల అక్రమ రవాణాకు పాల్పడిన సంఘటనపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

నేడు సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, టి.వి.చౌదరి, పోలోజు అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

సమస్యలపై అధికారుల నిలదీత

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం మందిరంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా కొనసాగింది. ఎంపీపీ మూడ్ సరస్వతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సంబంధితాధికారులకు ఏకరువు పెట్టారు. ఒక్కొక్కరు శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అబ్కారీ ఎస్సై అధికారి నివేదికలను చదువుతున్న క్రమంలో జడ్పీటీసీ చంద్ర అరుణ, సర్పంచులు, ఎంపీటీసీ అభ్యులు జోక్యం చేసుకొని గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎస్ఐ మాట్లాడుతూ..తమ పరిధిలో లేదని ప్రభుత్వం నుంచే చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆదేశాలు వస్తే అమలు చేస్తామన్నారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో అబ్కారీ సీఐ సమావేశానికి రావాలని తమకు పరిధిలోకి రాదని అధికారులు చెప్పడంతో శాంతించారు. అటవీశాఖ అధికారులు ఇష్టానుసారంగా గ్రామాల్లో పోడుదారులపై వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశం ఎప్పుడు నిర్వహించిన కిందిస్థాయి ఉద్యోగులు సమావేశానికి రావడంపై మండిపడ్డారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మహ్మద్ జాఫర్‌ఖాన్, ఈవోఆర్డీ కనకదుర్గ వైస్ ఎంపీపీ కీర్తిస్వప్న, సర్పంచులు చీమల నాగరత్నమ్మ, కాంతారావు, పార్వతి, సరోజిని, కృష్ణ, భీంజీ, కోఆప్షన్ సభ్యుడు జానీబాబా, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో చేసిన తీర్మాణాలు:

★ గొలుసుకట్టు దుకాణాలను గ్రామాల్లో తొలగించి, మద్యం సరఫరాను నిలిపివేయాలి
★ ఇల్లెందుకు బస్‌డిపో ఏర్పాటు చేయాలి
★ సమావేశానికి హాజరుకాని ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్.



మద్యం విక్రయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు

కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టీల్ ప్లాంటు మూసివేతతో నిరుద్యోగులుగా మారిన కార్మికుల కుటుంబాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆదాం కోరారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని నవభారత్, సోనియానగర్, బంగారురామస్వామిగుంపు, శేఖరంబంజర, జగ్గుతండాలలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. బిక్కులాల్, సత్రు, బిక్షం, సుందర్‌రావు, రామకృష్ణ, రాధ పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి


కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని ముస్లిం మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే.జానీపాషా అన్నారు. శనివారం రామవరంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంలోని 33 వార్డుల్లో ముస్లిం మైనార్టీ కమిటీలను త్వరలో నియమిస్తామన్నారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన మల్లు భట్టివిక్రమార్క, అయితం సత్యం, వనమా వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలతో సతమతం

అటకెక్కిన కరకవాగు ఫిల్టర్‌బెడ్ నిర్వహణ

కలుషిత నీటి సరఫరాతో పురవాసులకు కష్టాలు

పరిశీలన



ఈ రెండు మోటార్లపైనే భారం

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే

పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రాంతాలకు తాగునీటిని అందించే ఫిల్టర్‌బెడ్ సమస్యల నడుమ కునారిల్లుతోంది. గత కొన్నేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. సమస్యలను పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించకపోవడం వలన అనేక ఇబ్బందుల నడుమే తాగునీటి సరఫరా విభాగం పని చేస్తుంది. ఒక్కసారి క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తే 'పురవాసులు తాగుతున్న నీరు ఇంత గరళంగా ఉంటుందా..?' అని ముక్కున వేలు వేసుకోవాల్సిన పరిస్థితి. రావాటర్ బెడ్‌లోకి నీరు వచ్చే ప్రాథమిక దశ నుంచి భాండాగారాల ద్వారా నీటిని సరఫరా చేసే ఆఖరు దశ వరకు శుద్ధత లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. విషయాన్ని అధికారులకు చేరవేయొచ్చు కదా అని 'న్యూస్‌టుడే' స్థానిక ఆపరేటర్లను ప్రశ్నిస్తే వారి దగ్గర నుంచి సమాధానం లేదు. నీటిని శుభ్రపరచడానికి అవసరమైన ఆలం మోటార్లు, ఆలం మిక్సరు పాడయ్యాయి. నీటిని శుద్ధి చేశాక భాండాగారాలకు ఎక్కించే మోటారు పాడై నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు.

అసలు నిర్వహణే లేదు..!

కరకవాగు ఫిల్టర్‌బెడ్‌ను 2005లో ప్రారంభించి 2009లో పూర్తి చేశారు. మొత్తం బెడ్‌లోని భాండాగారాలు, యంత్ర సామగ్రి, మోటార్లు, విద్యుత్తు, ఆపరేటర్లు స్థానికంగా నివసించేందుకు నిర్మించిన గదులను కలుపుకొని మొత్తం రూ.26 కోట్లతో నిర్మాణం చేపట్టారు. గడిచిన పదేళ్లుగా నిర్వహణ చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. బెడ్ పరిసరాలు, ట్యాంకులు బయటకు కాస్తంతా ఫర్వాలేదనిపించినా అంతర్గతంగా మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఈ విషయంలో అధికారులను ప్రశ్నిస్తే సమాధానం మౌనమే. ప్రతి ఏడాది బడ్జెట్‌లో బెడ్ నిర్వహణకు నిధుల కేటాయిస్తున్నా వాటికి ఖర్చు చేసే మనస్సు, చేతులు మాత్రం రావడం లేదు. కాలం మారుతుంది.. అధికారులూ మారుతున్నారు కానీ ఫిల్టర్ బెడ్‌లోని సమస్యలు మాత్రం మారడం లేదు.

ఆ విభాగమంతా మూలకు..

నీటిని శుభ్రపరిచే విభాగంలో మురికినీటి నుంచి మడ్డి, మురికిని వదిలించే ప్రక్రియ అతి కీలకమైంది. అయితే ఇక్కడే ఈ విభాగం పూర్తిగా మూలకు చేరి రెండు నెలలు అవుతుంది. ప్రస్తుతం ఆలం యూనిట్ పడకేయడంతో మురికి నీటిలోని మడ్డంతా వేరు చేసే ప్రక్రియ నిలిచిపోయింది. ఆలం బిల్లలను నేరుగా నీటిలో వేసి ఇనుప కడ్డీతో పగులగొడుతున్నారు. వాస్తవంగా ఆలంను చిన్న చిన్న ముక్కలుగా చేయడానికి ప్రత్యేకమైన మోటారు ఉండాలి. మోటారు అయితే ఉంది కానీ అది మూడేళ్లుగా పని చేయని దుస్థితి. ఇలా నేరుగా ఆలం బిల్లలు క్లారిఫ్లోక్యూలేటర్ రిజర్వాయర్‌లోకి వెళ్లి వాల్వ్‌కు అడ్డుపడుతున్నాయి. దీంతో రిజర్వాయర్‌ను శుభ్రం చేసే క్రమంలో ఆలం ముద్దలుగా మారి వాల్వ్‌లు తిరగకుండా అడ్డుకుంటున్నాయి. గతంలో ఇలా ఆలం అడ్డుపడటం వలనే ఒక్క రోజులో శుభ్రపరచాల్సిన రిజర్వాయర్ నాలుగు రోజులకు పూర్తయింది. దీంతో పట్టణవాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారు.



నిరుపయోగంగా ఆలం మిక్సింగ్ యూనిట్

అందుబాటులో లేని బ్లీచింగ్

ప్రస్తుతం తాగునీటిలోని మలినాలు, సూక్ష్మ క్రిములను నాశనం చేయడానికి, ఒకవేళ నీరు నీచువాసన రావడం, మురికివాసన రావడం జరిగితే తగినంతా బ్లీచింగ్ వాడాలి. ప్రస్తుతం బెడ్‌లో బ్లీచింగ్ అయిపోయి నెలన్నర అవుతుంది. బ్లీచింగ్ కలపకుండానే నీటి పంపిణీ జరుగుతుంది. దీంతో క్లారిఫ్లోక్యూలేటర్ రిజర్వాయర్‌లోని నీరంతా నలుపు రంగులో ఉంది.

మోటార్లపై భారం

నీటి శుద్ధి ప్రక్రియ పూర్తయిన తర్వాత నీటిని 40హెచ్‌పీ మోటార్ల సాయంతో బెడ్‌లోని ఉపరితల భాండాగారంలోకి ఎక్కిస్తారు. దాదాపు 500 అడుగుల ఎత్తులో ఉండే ఈ భాండాగారంలోకి నీటిని ఎక్కించడానికి మూడు మోటార్లను బెడ్ ప్రారంభంలో అధికారులు ఏర్పాటు చేశారు. ఇలా శుద్ధి చేసిన నీటిని పైకి ఎక్కించే క్రమంలో రెండు మోటార్లపైనే భారం పడుతుంది. ప్రస్తుతం పాడైన మోటారుకు పలుమార్లు మరమ్మతులు చేపట్టినా ఉపయోగం లేకుండా పోయింది. మోటార్లకు సంబంధించి ఏ చిన్న వస్తువు పాడైనా పక్క రాష్ట్రంలోని విజయవాడ నుంచి తెప్పించాలని చెబుతూ అధికారులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ప్రస్తుతం వాటిలో ఒకటి పూర్తిగా పాడై ఏడాది గడుస్తున్నా దాని స్థానంలో కొత్త దాన్ని అందుబాటులోకి తీసుకురాలేదు.

పాడైపోయిన వాల్వ్‌లు..

కరకవాగు ఫిల్టర్‌బెడ్ నిర్మించిన నాటి నుంచి నేటికీ వాల్వ్‌లకు నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. బెడ్‌లో నిల్వ ఉంటున్న ఆలం ప్రభావంతో బెడ్‌లోని ఇనుముతో కూడిన సామగ్రంతా తుప్పుబట్టి పాడవుతున్నాయి. మొత్తం 16 వరకు ఎయిర్‌వాల్వ్‌లు అందుబాటులో ఉండగా, వాటికి సంబంధించిన రక్షణ కవచాలన్నీ పాడయ్యాయి. విధి నిర్వహణలో ఆపరేటర్లు ఎటువంటి ప్రమాదాల భారిన పడకుండా ఉండేందుకు క్లారిఫ్లోక్యూలేటర్, నాలుగు బెడ్లు, క్లియరింగ్ బెడ్ల చుట్టూ రెయిలింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెయిలింగ్ పిల్లర్లు పగిలిపోయి చువ్వలు తేలి ప్రమాదకరంగా మారాయి. బెడ్‌లను శుభ్రపరిచే క్రమంలో పై నుంచి కిందపడే అవకాశాలున్నాయి. దీంతో పాటు ఆపరేటర్లు ఆలం బిల్లలను వేసే క్రమంలో క్లారిఫ్లోక్యూలేటర్ యంత్రం తిరుగుతున్నా దానిపై నడుస్తుంటారు. ఈ నేపథ్యంలో 30 అడుగుల లోతుతో ఉండే క్లారిఫ్లోక్యూలేటర్ రిజర్వాయర్‌లో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం వారి రక్షణ విషయాన్ని గాలికొదిలేశారు.

చర్యలు తీసుకుంటాం..

రాజేశ్, పురపాలక ఏఈ

వాస్తవంగా నీటిని శుద్ధి చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. బ్లీచింగ్ అయిపోయిన విషయం తెలీదు. ఆలం యూనిట్ పాడైపోంది. మరమ్మతులు చేపించి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం.

లంబాడీలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలివ్వొద్దు

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: లంబాడీలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాల మంజూరును నిలిపివేయాలని తుడుందెబ్బ నాయకులు తహసీల్దార్ గనియాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు సోయం రామయ్య మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితాలో కలపనప్పటికీ ఆదివాసీలు పొందాల్సిన విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను 98 శాతం దోపిడీ చేస్తున్నారరి ఆరోపించారు. ఆదివాసీ భూములను ఆక్రమించుకొని ఆదిమ తెగల దేవతలపై పాలక మండలి సభ్యులుగా చేర్చి సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తున్నారన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, రాజస్థాన్ ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడి ఆదివాసీల హక్కులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్సా వీరస్వామి, తుర్సా గంగరాజు, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ గనియాకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బీసీలకు సంక్షేమ పథకాలను అందించాలి

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలోని బీసీలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని రకాల సంక్షేమ పథకాల ఫలాలను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల కిశోర్ కోరారు. పాల్వంచలోని కుమురం భీం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండు పడక గదుల ఇళ్ల పథకాన్ని నిజమైన పేదలకు అందించాలని కోరారు. పేద బీసీలకు నేటికీ ఇళ్లు లేక అద్దె గృహాల్లో నివాసం ఉంటున్నారన్నారు. ప్రభుత్వ భూములను బీసీలకు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. బీసీ మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో వెంకట్, ఉమర్, కమల్, శివ, శ్రీరాం, రామమూర్తి, వెంకటాచారి, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిశోర్

వృద్ధులకు చేయూతనివ్వాలి: డీఎస్పీ

చాతకొండ(లక్ష్మీదేవిపల్లి), న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులను భారంగా భావించకుండా వారికి అండగా నిలవాలని కొత్తగూడెం డీఎస్పీ ఎస్‌ఎం.అలీ కోరారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై ముత్యం రమేశ్ ఆధ్వర్యంలో శనివారం చాతకొండ వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యం, 8 దుప్పట్లను డీఎస్పీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం అందరు బాధ్యతగా భావించాలన్నారు. అనాథాశ్రమానికి సహాయ సహకారాలను అందిస్తున్న ఎస్సై రమేశ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ ఎస్‌ఎం.అలీ

వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలి



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచి లక్ష్మి

రుద్రంపూర్(చుంచుపల్లి), న్యూస్‌టుడే: పంచాయతీలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని రుద్రంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచి గొగ్గెల లక్ష్మి కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద మంజూరయిన మరుగుదొడ్ల నిర్మాణంపై శనివారం పంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీని 15 రోజుల్లో ఓడీఎఫ్‌గా ప్రకటించనున్నారని ఇందుకోసం అందరూ సత్వరం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణ సామగ్రి నిమిత్తం రూ.6,500 అధికారులు అందిస్తున్నారని వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో రఘుపతి, కార్యదర్శి ఖాన్, ఎంపీటీసీ సభ్యులు అజీజ్‌ఖాన్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం

ప్రతిభా విద్యార్థికి అభినందన

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జనవరి 8, 9 తేదీల్లో హైదరాబాద్ జీఎంసీ అథ్లెటిక్స్ మైదానంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయిన విద్యార్థి శ్రీరాముల ఛత్రపతినాథ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో 200 మీటర్ల పరుగులో ప్రతిభను చాటాలని వారు ఆకాంక్షించారు. సీనియర్ శిక్షకుడు ఆనంద్, స్వర్ణభారతి పాఠశాల కరస్పాండెంట్ శైలజ, శిక్షకులు అమిత్, వేణు విద్యార్థిని అభినందించారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి



కొత్తగూడెం పట్టణం: 8వ వార్డులో ప్రచారం చేస్తున్న మెప్మా సిబ్బంది



కొత్తగూడెం (సింగరేణి): రామవరం 11వ వార్డులో...



పాల్వంచ పట్టణం: మార్కెట్ కూడలిలో ర్యాలీ...

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలకంలోని 8, 33 వార్డులో కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పెద్ద ఎత్తున స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రధానంగా తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పురపాలక కార్యాలయం ఆధ్వర్యంలో పంపిణీ చేసిన తడి, పొడి చెత్త వేరు చేసే డబ్బాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పురపాలక సిబ్బందికి తమ వంతు బాధ్యతగా సహకరించాలని కౌన్సిలర్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన 'స్వచ్ఛ సర్వేక్షణ్-2018' కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వట్టికొండ సబిత, బాలిశెట్టి సత్యభామ, మెప్మా సిబ్బంది, స్వచ్ఛ పర్యవేక్షణ్ బృందాలు పాల్గొన్నాయి.

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: 'స్వచ్ఛ సర్వేక్షణ్-2018' పరీక్షలో పాల్వంచ పురపాలకాన్ని విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాల్వంచ టీపీవో వీఎస్. వరప్రసాద్, జిల్లా మెప్మా ఐబీ సుజాత పిలుపునిచ్చారు. పురపాలక సమావేశ మందిరంలో మెప్మా ఆర్పీలతో శనివారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. . క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరిచేలా ఆర్పీలే కీలకంగా వ్యవహరించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేయకుండా, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంలో ఎదురవుతున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గృహాల్లో చెత్తను బయట పారేయకుండా సంచుల్లో రెండు మూడు రోజులు ఉంచిన చెత్త సేకరణ రావడం లేదని ఆర్పీలు వివరించారు. దీంతో తిరిగి చెత్తను బయట పడవేయాల్సి వస్తుందన్నారు. దీంతో స్పందించిన టీపీవో వరప్రసాద్ మీరొక్కరే కాకుండా చుట్టూ ఉన్న కుటుంబాల వారిని చెత్త సేకరణ చేపట్టేలా చేస్తే తప్పకుండా వాహనాన్ని పంపుతామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత బహిరంగ మలవిసర్జన చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. అనంతరం పురపాలక కార్యాలయం నుంచి రాజీవ్ గాంధీ మార్కెట్, శాస్త్రీరోడ్డు, తపాల కార్యాలయం మీదుగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పురపాలక టీపీఎస్ శ్రీనివాస్, ఏఈఈలు జయదేవ్, నరేశ్, మెప్మా సీవోలు ఉపేందర్, బుజ్జీ, సుగుణలక్ష్మీ, రవి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: స్వచ్ఛత, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని 11వ వార్డు కౌన్సిలర్ మోరె భాస్కర్ సూచించారు. రామవరం 11వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బందితో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత ముందు ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ఇల్లు శుభ్రంగా ఉంచుకొంటే వీధులు శుభ్రపడతాయని, వీధులు శుభ్రపడితే ఊర్లు శుభ్రంగా తయారవుతున్నాయని అన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయాన్ని బాధ్యతగా గుర్తించినప్పుడే పరిశుభ్రమైన దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు అనిత, రాజేశ్వరీ, మున్ని, లక్ష్మి, పార్వతి, మెప్మా అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి వైద్య చికిత్స నిమిత్తం జమాతే ఇస్లామీ హింద్ రూ.11 వేల ఆర్థిక సాయాన్ని అందించింది. కొత్తగూడెం కూలీలైన్‌లో నివాసం ఉంటున్న మోహన్ గత సంవత్సరం నుంచి మూత్రపిండాల వ్యాధితో ఇబ్బందులు పడుతున్నాడు. ఇప్పటి వరకు అతని వైద్య చిక్సితలకు రూ.5 లక్షల వరకు వ్యయం కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అతడికి ఆర్థిక సాయాన్ని అందించినట్లు సంఘ అధ్యక్షుడు అబ్దుల్‌బాసీత్ తెలిపారు. మానవతా దృక్పథంతో మరింత మంది ముందుకు వచ్చి సాయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రహీం, అబీద్, హుస్సేన్, షారూఖ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే టీమాస్ లక్ష్యం

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఏర్పడిన టీమాస్ ఫోరం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మెరుగు ముత్తయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17, 18 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 19న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాల పేర్లతో నిధుల దోపిడికి పాల్పడుతుందని ఆరోపించారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి దొడ్డా రవికుమార్, సత్య, సత్యానందం, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

రేగళ్ల(లక్ష్మీదేవిపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని రేగళ్ల ఆశ్రమ పాఠశాలలో లీడ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా శిక్షణ మేనేజర్ లకావత్ సురేశ్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవతా విలువలు, జీవిత లక్ష్యం, తల్లిదండ్రులను ఏవిధంగా గౌరవించాలనే దానిపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల దశ నుంచే మంచి మార్గంలో నడిచి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. లీడ్ ఇండియా సభ్యులు మల్లేశ్, సురేంద్ర, అరుణ, అశ్విని, నాగమణి పాల్గొన్నారు.

నేడు సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, టి.వి.చౌదరి, పోలోజు అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకర్లతో మహిళల వాగ్వాదం



ఏపీజీవీబీ అధికారులతో వాగ్వాదపడుతున్న మహిళలు

త్రీఇంక్లైన్(చుంచుపల్లి), న్యూస్‌టుడే: రుణాలు మాఫీ అయ్యాయని ప్రకటనలు చేసి తీరా ఇప్పుడు చక్రవడ్డీతో సహా రుణాలు చెల్లించాలంటే మేము ఎక్కడి నుంచి తేవాలని త్రీఇంక్లైన్ పంచాయతీ స్వయం సహాయక సంఘాల మహిళలు రామవరం ఏపీజీవీబీ అధికారులతో వాగ్వాదపడ్డారు. శనివారం బ్యాంకు అధికారులు త్రీఇంక్లైన్ పంచాయతీ కార్యాలయంలో రుణాలు తీసుకొని చెల్లించని మహిళలను పిలిపించి మాట్లాడారు. గత కొన్నేళ్లుగా రుణాలు తీసుకొని బాకీలు చెల్లించడం లేదని బ్యాంకు నుంచి నోటీసులు కూడా పంపించామని చెల్లించకుంటే మీ ఆస్తులు జప్తు చేస్తామని అధికారులు హెచ్చరించారు. దీంతో సభ్యులంతా అధికారులను నిలదీశారు. మా రుణాలు గతంలో మాఫీ అయ్యాయని కొందరు తెలిపారని ఇప్పుడు కట్టమంటే ఎలాని ఇంతకాలం ఎందుకు ఆగారని వడ్డీతో కట్టాలంటే మా వల్ల కాదని తేల్చి చెప్పారు. కొందరు సభ్యులు వడ్డీ లేకుండా అసలైన కడతామని అధికారులకు తెలియజేశారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, వసతి గృహ సంక్షేమ అధికారుల సమావేశం జరిగింది. డీటీడీవో సీహెచ్.రామ్మూర్తి మాట్లాడుతూ... విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్ణయించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

సుజాతనగర్, న్యూస్‌టుడే: మహిళా సామాజిక చైతన్యంలో ముఖ్యపాత్ర వహించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని ఎన్ఎఫ్‌డబ్ల్యూటీ కన్వీనర్ జానకి అన్నారు. యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను శనివారం సుజాతనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జానకి మాట్లాడుతూ.. బాలిక విద్య కోసం మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన సామాజిక ఉద్యమకారిణి పూలే అని కొనియాడారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.కృష్ణ, వీరభద్రరావు, రాందాస్, బిక్కు, బిచ్చు, రవి, మాధవి, లత, జ్యోతి పాల్గొన్నారు.



పూలేకు నివాళులర్పిస్తున్న ఎన్ఎఫ్‌డబ్ల్యూటీ కన్వీనర్ జానకి

లక్ష్మీదేవిపల్లి, న్యూస్‌టుడే: మహిళా అభివృద్ధే దేశాభివృద్ధి అని జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం సభ్యురాలు వి.వరలక్ష్మి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను రేగళ్ల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. మహిళల అభ్యున్నతికి, సాధికారతకు పూలే కృషి చేశారని కొనియాడారు. సావిత్రీబాయి జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.దాస్, రాజయ్య, జరీనాబేగం, సుజాత, వెంకటమ్మ, శ్రీలత, మంగమ్మ, ఉషారాణి, రమాదేవి పాల్గొన్నారు.

కాలమానిని, దైనందినిలను ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నూతన దైనందిని, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు సహకరించాలని, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఎన్.కృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు, జానకమ్మ, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ దైనందినిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

కొత్తగూడెం వ్యవసాయం, న్యూస్‌టుడే: తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ కాలమానిని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు, అసోసియేషన్ ఛైర్మన్ అఫ్జల్ బేగం, టీఏడీఏ జిల్లా అధ్యక్షుడు దీపక్‌అనంద్, కోశాధికారి అరుణ్‌బాబు, ఏడీఏ శ్రీనివాస్, ఏవో గోపాల్ పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ, డీఏవో అభిమన్యుడు